
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 257, పేజీలు : 10+4 వెల : 6.50

కర్ణాటకలో ఘోర ప్రమాదం.. 9 మంది మృతి 3లో

విజిలెన్స్ కేసులో పంజాబ్ మాజీ మంత్రి అరెస్టు 5లో

# జోరు పెరిగిన హోరు





## మునుగోడులో ప్రతి పల్లెనూ చుట్టేస్తున్న నేతలు

## పోటీ నుంచి విరమించుకున్న 10 మంది అభ్యర్థులు

## గ్రామ బహిష్కరణకు వ్యతిరేకంగా బరిలో ముదాం స్వప్న

## కెసిఆర్‌కు తెలంగాణ మీద ప్రేమ పోయింది: కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్16:** రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా మారిన మునుగోడు ఉప ఎన్నిక పోరు రణరంగాన్ని తలపిస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. టిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ కీలక నేతలు మాటల తూటాలు పేల్చుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదంటూ పరస్పరం వాగ్బాణాలు సంధించుకుంటున్నారు. ప్రతీ పల్లెను చుట్టేస్తున్న అధికార,ప్రతిపక్ష నేతలు ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్న అభ్యర్థులు.. రోడ్‌షోలు,ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. మునుగోడు ఎన్నికలకు ప్రచార గడువు సమీపిస్తుండటంతో రాజకీయ పక్షాలన్నీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. అభ్యర్థులు కూడా తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్య నేతల పర్యటనలు,రోడ్‌షో,బహిరంగ సభల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. అధికార టిఆర్ఎస్ అభివృద్ధిని ప్రస్తావిస్తుండగా... మంత్రులు, ఎమ్మెల్యేలు ఊరూరా విస్తృతంగా పర్యటిస్తున్నారు. బిజెపి,కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. మునుగోడులో టిఆర్ఎస్ జోరుగా ప్రచారం చేస్తోంది. రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టుల కోసమేమునుగోడులో ఉప ఎన్నిక వచ్చిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. చండూరు మున్సిపాలిటీ మూడో వార్డులో ఆయన ఇంటింటికి ప్రచారం చేశారు. నాంపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మునుగోడు అభివృద్ధి టిఆర్ఎస్‌తో సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. చండూరు, మర్రిగూడలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. వ్యక్తులు పార్టీని వీడితే నష్టం లేదని, టిఆర్ఎస్ బలమైన పార్టీ అని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ కూడా ప్రచారంలో దూకుడు పెంచింది. గడపగడపకు ప్రచారం చేస్తూ నేతలు ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మునుగోడు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ≫2



ఆదివారం హైదరాబాద్‌లో గ్రూప్-1 పరీక్ష రాసేందుకు క్యూలో నిల్చున్న అభ్యర్థులు

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

## 75 శాతం మంది అభ్యర్థులు హాజరు

## పరీక్ష రాసిన రిమాండ్ ఖైదీ.. 1019 కేంద్రాల్లో నిర్వహణ

## 8 రోజుల తరువాత ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 75శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు సాగదీతగా ఉన్నట్టు పరీక్షకు హాజరైన విద్యార్థులు తెలిపారు. ప్రశ్నలు సాగదీతగా ఉండటంతో కొంత మంది అన్ని ప్రశ్నలను చేయలేకపోయి ఉంటారని చెప్పారు. ప్రశ్నలు సివిల్స్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి సంబంధించిన ప్రశ్నలు సుమారు 16 వరకు ఉన్నాయి. తెలంగాణ బౌగోలిక స్వరూపానికి సంబంధించి 5 ప్రశ్నలు వచ్చాయి. ప్రత్యేకంగా తెలంగాణ పాలసీలకు సంబంధించి 5 ప్రశ్నలను అడిగారు. మొత్తంగా 150 మల్టీపుల్ ప్రశ్నలతో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను టీఎస్‌పీఎస్సీ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో 1019 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్‌లో 503 పోస్టుల కోసం జారీచేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 3,42,954 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న వారిలో 2,86,051 ≫2

# కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక నేడే



## బరిలో మల్లికార్జున ఖర్గే, శశిథరూర్

## దేశవ్యాప్తంగా 65 పోలింగ్ కేంద్రాలు

## 24 యేళ్ల తర్వాత గాంధీయేతర నేతకు పార్టీ పగ్గాలు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** శతాధిక వర్ష కాంగ్రెస్ పార్టీకి సుమారు 20 ఏళ్ల తర్వాత సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. అందులోనూ గాంధీ కుటుంబేతర నాయకులు ఇపుడు పోటీలో ఉన్నారు. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు రాజ్యసభలో విపక్షనేత గాంధీ కుటుంబ విధేయుడుగా ముద్రపడిన మల్లిఖార్జున్‌ఖర్గే ఒకవైపు మరోవైపు కేరళకు చెందిన ఉన్నత విద్యావంతుడు శక్తివంతమైన నాయర్ కుటుంబానికి చెందిన శశిథరూర్ పోటీపడుతున్నారు. సుమారు తొమ్మిదివేలమందికిపైగాప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు రహస్య బ్యాలెట్‌లో పార్టీచీఫ్‌ను ఎన్నుకోడానికి ఎలక్టోరల్ కళాశాలను ఏర్పాటుచేసారు. 24 ఏళ్ల తర్వాత పార్టీకి గాంధీయేతర నేత అధ్యక్షుడుగా వస్తుండటంతో దేశవ్యాప్తంగా ఈ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. 137 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఆరోసారి సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా 65 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఎఐసిసి ప్రధాన కార్యాలయంలోనూ కేంద్రం ఏర్పాటుచేసారు. సోనియా, ప్రియాంకగాంధీ వాద్రాలు ఎఐసిసి కార్యాలయంలో ఓటువేయనుండగా రాహుల్‌గాంధీ కర్ణాటకలోని సంగనకల్లులోని భారత్‌జోడో యాత్ర క్యాంప్‌సైట్‌లో పిసిసి ప్రతినిధులైన సుమారు 40 మంది యాత్రీకులతోకలిసి ఓటువేస్తారు. కాంగ్రెస్ అధ్య ఎన్నికప్రచారసమయంలో థరూర్ అసమాన వ్యూహం అమలుచేసారు. అభ్యర్థులు, పార్టీ ఇద్దరు గాంధీలు కూడా తటస్థంగా ఉన్నారని అధికారిక అభ్యర్థి అంటూ ఎవ్వరూ లేరని చెపుతూ వచ్చారు. నెహ్రూకాలం తర్వాత ఈ విధానాన్ని అమలుచేసిన నేత తమిళనాడు కామరాజ్ ఒక్కరేని కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్ ఈసందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకంగా చేపట్టిన భారత్‌జోడోయాత్రకంటే సంస్థాగత ఎన్నికలకు తక్కువ ప్రాముఖ్యత ఉందని రమేష్ అన్నారు. ప్రచారంలో ఖర్గేకు అనేకమంది పిసిసి చీఫ్‌లు, సీనియర్‌నాయకులు , అగ్రనాయకులు అందరూ వెంటరాగా థరూర్‌కు మాత్రం యువ పిసిసి ప్రతినిధులు మాత్రమే వచ్చారు. ఆయన పర్యటనలో పిసిసి చీఫ్‌లు కూడా గైర్హాజరయ్యారు. థరూర్ తన ప్రచారంలో మార్పుకోసం నినాదంతో పర్యటనలు పూర్తిచేసారు. థరూర్ తన ప్రచారంలో పార్టీలోని యువకులు, దిగువస్థాయి కేడర్ తనకు మద్దతిస్తున్నారని, సీనియర్లు మొత్తం తన ప్రత్యర్థికి మద్దతుగా నిలిచారని పేర్కొనడం కూడా పార్టీలో చర్చనీయాంశం అయింది. ఎన్నికలు రహస్యబ్యాలెట్‌పద్ధతిలో జరుగుతాయని, ఎవరు ఎవరికి ఓటువేసారో కూడా తెలియదని ఎన్నికల అధికారి మధుసూధన్‌మిస్త్రీ అన్నారు. సీల్‌చేసిన బాక్సులను ఢిల్లీకి తరలించి ఎఐసిసి ప్రధాన కార్లాయంలోని స్ట్రాంగ్‌రూమ్‌లో ఉంచి ఢిల్లీలో తెరుస్తామన్నారు. లెక్కింపుప్రారంభానికిముందు బ్యాలెట్‌పేపర్లు మిశ్రమంగా ఉంటాయి. 80యేళ్ల ఖర్గే అట్టడుగు వర్గంనుంచి ≫2



## గాంధీభవన్‌లో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ బూత్

**హైదరాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధ్యక్షఎన్నికలకు సంబంధించి ≫2

## బిజెపి వాగ్దానం అంటే జుమ్లా మాటలు

### -మంత్రి హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్16:** మునుగోడు ఉపఎన్నికల సమయం దగ్గర పడుతున్న క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరింది. బిజెపి వాగ్దానం అంటేనే జుమ్లా మాటలని ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హారీశ్‌రావు ఆరోపించారు. ≫2






## ఎంబిబిఎస్ ఇక హిందీలో!

**భోపాల్, అక్టోబరు 16:** వైద్య విద్యను హిందీ మాధ్యమంలో కొనసాగించేందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నంలో ముందడుగు పడింది. ఇందులో భాగంగా హిందీ మాధ్యమ పుస్తకాలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భోపాల్‌లో ఆవిష్కరించారు. దీంతో హిందీలో ఎంబిబిఎస్ కోర్సు ప్రారంభించిన తొలి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ నిలిచింది. మధ్యప్రదేశ్‌లో 2022, 23 విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని మొదటి ఏడాది విద్యార్థులకు హిందీలో మెడిసిన్‌ను బోధించనున్నారు. ఇందులో భాగంగా అనాటమీ, ఫిజియోలజీ, బయోకెమిస్ట్రీ సబ్జెక్టుల పుస్తకాలు హిందీలో అందుబాటులోకి తెచ్చారు. ఈ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మెడికల్, ఇంజినీరింగ్ కోర్సులను హిందీలో నేర్చుకోలేమనే భావనను తొలగించేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. హిందీ మాధ్యమంలో చదివి కూడా జీవితంలో ముందుకు సాగగలమనే ఆలోచనను ఆచరణలో పెట్టేందుకు ఇదో ముందడుగని అన్నారు. మాతృభాషలోనే విద్యా ≫2

# 'గుర్తు'లపై హైకోర్టుకు..

## నేడు పిటిషన్ దాఖలు చేయనున్న టిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్16:** మునుగోడు ఉప ఎన్నికల్లో కారును పోలిన ఎనిమిది గుర్తులను తొలగించాలంటూ టిఆర్ఎస్ న్యాయ పోరాటానికి దిగింది. హౌజ్ మోషన్ విచారణ చేపట్టాలని శనివారంనాడు కోరగా, న్యాయమూర్తి ఇంట్లో అత్యవసర విచారణ చేపట్టేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో సోమవారంనాడు లంచ్ మోషన్ పిటిషన్ వేయాలని టిఆర్ఎస్ అధిష్ఠానం నిర్ణయించింది. గుర్తుల జాబితా నుంచి కెమెరా, చపాతీ రోలర్,డోలీ,రోడ్ రోలర్,సబ్బు డబ్బా,టీవీ,కుట్టు మిషన్,ఓడను తొలగించాలని కోరుతూ ఈనెల 10న ఎన్నికల కమిషన్‌ను టిఆర్ఎస్ కోరింది. అయితే ఈసీ నుంచి స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించే ప్రయత్నాలు చేస్తోంది. గతంలో 2018 ఎన్నికల్లో కారును పోలిన గుర్తుల వల్ల తమ అభ్యర్థులకు నష్టం జరిగిందని టిఆర్ఎస్ చెబుతోంది. పలు నియోజకవర్గాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల కన్నా... ఈ గుర్తులతో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు వచ్చాయన్నారు. కారును పోలి ఉన్నందునే వాటికి ఓట్లు పడ్డట్లు స్పష్టమవుతోందని ఈసీకి టిఆర్ఎస్ వివరించింది. మునుగోడు,జహీరాబాద్,సిర్పూర్,డోర్నకల్‌లో 2018 ఎన్నికల్లో రోడ్ రోలర్ గుర్తుకు సిపిఎం,బిఎస్పీ కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు తెలిపారు. నర్సంపేట,చెన్నూరు,దుబ్బాక,సిద్దిపేట,ఆసిఫాబాద్,బాన్సువాడ,నాగార్జునసాగర్‌లో కెమెరా గుర్తుకు కూడా బిఎస్పీ,సిపిఎం కన్నా ఎక్కువ ఓట్లు పడ్డాయన్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఎనిమిది గుర్తులను తొలగించాలని కోరారు. సోమవారం లంచ్ మోషన్‌కు అనుమతి కోరి పిటిషన్ వేసేందుకు టిఆర్ఎస్ సిద్ధమైంది.



శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో ఆదివారం గేట్లు ఎత్తివేసిన దృశ్యం

## శ్రీశైలానికి పోటెత్తిన వరద 2లో



ఆదివారం భోపాల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## ఇక హిందీలో..

>> బోధన ఉండాలనేది ప్రధాని మోడీ సంకల్పమని సిం శివరాజ్‌సింగ్ అంతకుముందు వ్యాఖ్యానించారు. ఆంగ్లంతోపాటు హిందీ పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, సాంకేతిక పదాలు మాత్రం ఇంగ్లీష్‌లోనే ఉంటాయని ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ స్పష్టం చేశారు. దేశంలో ఎంబిబిఎస్ కోర్సును హిందీలో తీసుకువచ్చిన తొలి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ నిలిచిందన్నారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 69

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 69 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39. 097 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 7926 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,10,285 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,413 మంది కోలుకోగా (99.44 శాతం) ఆదివారం 65 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 573కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 46 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

>> మంది పరీక్షకు హాజరైనట్టు కమిషన్ కార్యదర్శి తెలిపారు. మొత్తంగా పరీక్షకు 75 శాతం మంది హాజరైనట్టు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షను నేడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించారు. జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో కలిపి 150 ప్రశ్నలకు పరీక్షను నిర్వహించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8.30 గంటల నుంచే అనుమతించారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సంబంధించిన బయోమెట్రిక్‌లో థంబ్ ఇంప్రెషన్ తీసుకున్నారు. ప్రతి జిల్లాలో పరీక్ష నిర్వహణ కోసం జిల్లా కోఆర్డినేటర్లను నియమించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. 61 మంది లైజనింగ్ అధికారులను సైతం టీఎస్‌పీఎస్‌సీ నియమించినట్టు కార్యదర్శి తెలిపారు. కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణను హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయం నుంచి కమిషన్ ఛైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్, కమిషన్ సభ్యులు పర్యవేక్షించారు. అభ్యర్థులకు సంబంధించి ఓఎంఆర్ షీట్లను 8రోజుల్లో స్కానింగ్ చేయించడం పూర్తవుతుందని తెలిపారు. స్కానింగ్ పూర్తయిన తరువాత ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రశ్నాపత్రంలో న ప్రశ్నలు సాగదీతగా ఉన్నాయని.. యూపీఎస్‌సీ నిర్వహించే స్థాయిలో ఉన్నాయని హైదరాబాద్‌లోని ఒక సివిల్స్ అకాడమీకి చెందిన డైరెక్టర్ ప్రశ్నాపత్రంపై విశ్లేషణగా చెప్పారు. సమయాభావం కారణంగా ప్రతి విద్యార్థి సగటున 15 ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా వదిలిపెట్టి ఉండవచ్చని చెప్పారు. అత్యధికంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ ఎఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అండ్ లాజికల్ రీజనింగ్ నుంచి వచ్చినట్టు తెలిపారు.

**పరీక్షకు హాజరైన రిమాండ్ ఖైదీ..**

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు పరీక్ష సమయం కంటే 15నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు. 15 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రాలను మూసివేస్తామని కమిషన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించిన నేపథ్యంలో ఎక్కడా అభ్యర్థులు ఆలస్యంగా రాలేదు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో రిమాండ్ ఖైదీ జాదవ్‌రమేష్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యారు.

# దూసుకొస్తున్న 'సిత్రాంగ్'

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫాన్‌గా మారిందని దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 18న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని, ఇది క్రమేపీ బలపడి 20 నాటికి అల్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ దిశగా పయనించి తుఫానుగా, పెనుతుఫానుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. దీనికి 'సిత్రాంగ్' అనే పేరును థాయ్‌లాండ్ సూచించింది. థాయ్ భాషలో 'సిత్రాంగ్' అంటే 'వదలనిధి' అని అర్థం. సిత్రాంగ్ సూపర్ సైక్లోన్‌గా మారితే దీని ప్రభావం ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణా రాష్ట్రాలపై కూడా అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:16/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 276986
2nd Prize Rs.7000/- 09150
3rd Prize Rs.3500/-
11374 19044 35159 38609 55186
63435 74886 78086 80537 99208
4th Prize Rs.200/-
1161 1589 1685 2023 2241 3187 3299
3342 3811 5316
5th Prize Rs.100/-
1222 1842 2742 4818 6677 6889 7196
7855 9030 9354
6th Prize Rs.50/-
0023 1269 2649 4261 5687 7395 9023
0067 1279 2740 4279 5698 7730 9063
0098 1353 2815 4289 5747 7788 9234
0222 1364 2854 4334 5796 7810 9359
0297 1394 2954 4754 6050 7962 9565
0437 1426 2998 4918 6086 8048 9702
0464 1456 3018 4955 6198 8310 9935
0494 1491 3213 4995 6294 8381 9942
0560 1500 3228 5002 6416 8435 9951
0751 1576 3400 5032 6584 8475 9972
0802 1715 3683 5124 6611 8495
0873 1716 3854 5313 6735 8502
0887 1945 3866 5380 6885 8859
1176 2103 3949 5478 7053 8923
1184 2411 3955 5682 7164 8935

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 138773
2nd Prize Rs.7000/- 47897
3rd Prize Rs.3500/-
04172 07776 10228 16608 22971
47564 71523 73842 87672 89035
4th Prize Rs.200/-
0979 1281 2827 4387 4809 5125 6316
7238 7977 8404
5th Prize Rs.100/-
0225 1041 2436 2982 3755 4593 6293
6435 6571 7235
6th Prize Rs.50/-
0034 1709 3885 5036 6350 7496 9193
0180 1775 3942 5061 6402 7573 9286
0218 1865 3986 5103 6736 7577 9347
0234 2096 4016 5180 6825 8023 9616
0237 2406 4087 5298 6837 8041 9766
0302 2707 4181 5319 6909 8108 9816
0306 2712 4213 5490 6912 8223 9824
0319 2766 4255 5577 6942 8292 9833
0616 2796 4444 5614 6954 8319 9937
0899 3191 4552 5653 6974 8383 9954
1308 3194 4607 5765 7088 8419
1357 3630 4621 5813 7169 8481
1487 3706 4657 5922 7384 8589
1490 3718 4682 6025 7411 8616
1524 3743 4979 6236 7470 8791

**ROSA DEER SILVER SUNDAY**
DrawDate on:16/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 784497
2nd Prize Rs.7000/- 70017
3rd Prize Rs.3500/-
09298 25157 29320 31791 45569
50254 71128 80643 83630 87540
4th Prize Rs.200/-
0283 0886 2153 2474 2968 3267 7263
7597 8918 9107
5th Prize Rs.100/-
1070 1658 3301 3563 3825 5119 6267
6791 8194 9100
6th Prize Rs.50/-
0194 2352 3617 5218 6817 8057 9110
0594 2389 3672 5237 6877 8073 9113
0836 2542 3766 5369 6905 8159 9213
1115 2626 3862 5480 7132 8161 9294
1271 2768 4053 5575 7278 8189 9504
1511 2894 4109 5649 7298 8250 9561
1619 2926 4196 5654 7347 8266 9654
1661 2987 4479 5820 7349 8273 9729
1812 3007 4498 6044 7486 8415 9796
1873 3098 4759 6120 7488 8626 9989
1978 3245 4909 6278 7532 8656
2066 3292 4911 6429 7670 8680
2125 3327 4947 6508 7740 8763
2211 3366 5121 6620 7863 8874
2216 3612 5169 6797 8047 8977

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 827829
2nd Prize Rs.7000/- 90271
3rd Prize Rs.3500/-
01446 07534 08957 24869 32989
51236 59931 71957 96440 98504
4th Prize Rs.200/-
1846 1862 3132 6518 6765 6836 7802
8034 8313 9992
5th Prize Rs.100/-
0974 2231 2475 3752 4860 5769 6760
7630 8785 9895
6th Prize Rs.50/-
0045 1926 3197 5017 6171 7934 9375
0070 1987 3325 5021 6238 7986 9400
0089 2098 3337 5248 6294 7991 9687
0325 2132 3350 5306 6437 8163 9714
0573 2152 3430 5328 6646 8280 9779
0895 2157 3491 5445 6692 8281 9794
0964 2505 3497 5724 6750 8323 9806
0987 2635 3720 5734 6777 8395 9824
1017 2693 3817 5749 7219 8557 9833
1164 2862 4422 5815 7288 8810 9975
1469 2868 4464 5855 7316 8911
1525 2896 4493 5908 7426 8955
1610 3014 4573 5944 7487 8976
1705 3045 4675 6098 7497 8978
1852 3051 4740 6133 7841 9171

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:16/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 358351
2nd Prize Rs.7000/- 72264
3rd Prize Rs.3500/-
02486 14871 35678 47974 49864
59738 64546 94939 97522 98106
4th Prize Rs.200/-
2864 3664 4474 5540 5713 5782 6964
7991 9393 9867
5th Prize Rs.100/-
2107 4051 4275 5620 5963 6356 6541
7147 7408 7802
6th Prize Rs.50/-
0081 1049 2366 4459 5177 6799 9246
0200 1166 2397 4471 5186 6975 9271
0327 1272 2488 4486 5664 7125 9505
0328 1274 2514 4627 5686 7432 9531
0494 1400 2720 4656 5758 7636 9598
0498 1513 2911 4666 5853 7728 9658
0521 1514 2912 4681 5923 7932 9718
0684 1628 3338 4692 5980 8360 9784
0806 1717 3524 4801 6088 8424 9835
0810 1845 3800 4841 6226 8440 9956
0818 1854 3921 4877 6313 8551
0885 2105 3928 4892 6522 8810
0961 2138 4048 4987 6524 8926
0973 2259 4099 5048 6615 9081
1035 2335 4289 5162 6663 9129

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 472965
2nd Prize Rs.7000/- 20309
3rd Prize Rs.3500/-
10798 57049 57056 58948 61912
66063 68027 77823 78137 93782
4th Prize Rs.200/-
0855 2381 3581 4163 4647 7729 8038
8418 8655 9365
5th Prize Rs.100/-
0599 3215 4788 5896 6767 7372 8281
8524 8736 9235
6th Prize Rs.50/-
0213 1740 2829 3807 5668 7209 9053
0443 1756 2851 4040 5701 7328 9086
0604 1808 2872 4208 5711 7490 9131
0629 1826 2976 4761 5755 7578 9133
0753 1855 3003 4818 5772 7651 9449
0859 1877 3073 4842 5786 7709 9831
1025 2029 3203 4863 6113 7959 9897
1054 2157 3210 4911 6237 8032 9923
1062 2159 3305 5058 6264 8058 9926
1107 2176 3317 5065 6475 8277 9980
1340 2307 3396 5225 6571 8299
1399 2519 3477 5339 6692 8672
1401 2567 3609 5394 7133 8826
1407 2608 3740 5419 7159 8916
1686 2758 3753 5570 7192 8920

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:16/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 465723
2nd Prize Rs.7000/- 15299
3rd Prize Rs.3500/-
07463 26133 39811 42094 44906
56360 57591 75197 81823 84131
4th Prize Rs.200/-
1097 1965 5769 6061 6117 6334 7359
7963 8215 9931
5th Prize Rs.100/-
0347 1937 2148 2298 3233 3865 3967
5875 5877 9345
6th Prize Rs.50/-
0068 1069 2095 3953 5573 7847 9268
0093 1283 2142 4008 5680 7940 9302
0112 1452 2352 4119 5744 8070 9457
0238 1510 2431 4274 5755 8186 9489
0385 1630 2440 4288 6142 8365 9546
0560 1678 2456 4308 6243 8484 9736
0640 1694 2676 4679 6312 8487 9862
0720 1754 2717 4830 6831 8532 9922
0733 1759 3128 4874 7028 8564 9933
0744 1784 3194 4899 7042 8972 9998
0770 1813 3344 4901 7045 9039
0943 1870 3471 4938 7088 9079
0970 1917 3516 5040 7162 9147
1038 2033 3614 5200 7475 9191
1062 2073 3779 5374 7605 9207

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 381548
2nd Prize Rs.7000/- 44021
3rd Prize Rs.3500/-
02715 05539 29569 32099 35159
39154 56596 61438 65767 79021
4th Prize Rs.200/-
0742 2548 2852 4980 5597 6065 6973
9080 9844 9891
5th Prize Rs.100/-
2102 4409 4949 5930 7085 8395 8408
9435 9634 9673
6th Prize Rs.50/-
0180 2204 3486 4460 6532 8234 9343
0346 2376 3488 4873 6561 8325 9348
0412 2429 3592 5105 6630 8372 9455
0583 2544 3599 5134 6697 8375 9479
0728 2753 3648 5172 6748 8520 9481
0758 2805 3744 5531 6815 8711 9520
1148 2891 3780 5695 7294 8728 9689
1373 3031 3885 5741 7305 8863 9705
1392 3095 3933 5760 7326 8980 9765
1482 3118 3942 5853 7686 9022 9956
1676 3140 4043 5960 7799 9066
1780 3376 4100 6068 8042 9091
1830 3410 4131 6180 8078 9228
2117 3425 4279 6256 8109 9241
2153 3438 4423 6487 8202 9310

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:16/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 125149
2nd Prize Rs.7000/- 39760
3rd Prize Rs.3500/-
01483 38648 41944 44582 62688
69278 79451 93506 97974 98855
4th Prize Rs.200/-
0853 1472 1480 3819 5513 6571 8263
9678 9699 9989
5th Prize Rs.100/-
0294 1916 2145 4104 4198 5596 6153
7761 8323 9191
6th Prize Rs.50/-
0001 2024 3662 5632 6774 7452 8671
0152 2169 3818 5901 6783 7625 8964
0415 2379 3869 5916 6787 7627 8968
0416 2394 3897 5920 6795 7808 9162
0442 2483 4191 5930 6802 7907 9207
0649 2534 4233 5956 6840 7910 9326
0668 2536 4308 5983 6874 7950 9647
0669 2881 4319 6014 6925 7980 9747
0712 3193 4617 6142 6957 8043 9955
0820 3239 4647 6296 7081 8052 9971
0926 3242 4795 6318 7196 8208
1775 3376 4796 6408 7303 8317
1802 3380 4838 6580 7320 8320
1839 3454 5284 6642 7372 8371
1883 3585 5428 6773 7409 8528

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 638370
2nd Prize Rs.7000/- 73915
3rd Prize Rs.3500/-
04734 34275 41955 53019 56086
58309 59223 59487 65770 72435
4th Prize Rs.200/-
1269 2485 3022 4180 5037 6060 8103
8621 8928 8995
5th Prize Rs.100/-
0126 0835 3150 3444 3654 3803 5051
6270 7539 8984
6th Prize Rs.50/-
0081 1863 3657 4831 6307 7593 9354
0103 2060 3696 4963 6367 7608 9397
0407 2168 3707 5067 6481 7852 9445
0438 2319 3839 5222 6513 8124 9482
0598 2450 3853 5317 6570 8179 9573
0772 2580 4047 5453 6586 8486 9682
0919 2874 4167 5471 6590 8663 9774
1021 3089 4205 5502 6593 8698 9804
1159 3099 4218 5547 6689 8773 9864
1222 3171 4250 5566 6707 8992 9888
1224 3181 4254 5674 6742 8996
1287 3248 4322 5682 7107 9021
1350 3461 4362 5851 7108 9075
1426 3495 4556 5909 7480 9112
1856 3612 4694 5969 7564 9181

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:16/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 971808
2nd Prize Rs.7000/- 69309
3rd Prize Rs.3500/-
14431 25113 25548 36669 47204
58842 71316 82928 93585 93833
4th Prize Rs.200/-
0125 0433 1895 1972 3380 3439 4506
5199 8682 9327
5th Prize Rs.100/-
1237 2460 3679 3765 3967 5674 7994
8401 8419 9117
6th Prize Rs.50/-
0111 1574 3462 5071 6548 8095 8921
0273 1744 3819 5157 6562 8131 8940
0320 1819 3829 5186 6621 8167 8987
0334 1970 3999 5405 6672 8238 9217
0387 2189 4013 5485 7106 8270 9376
0582 2232 4020 5508 7171 8272 9552
0650 2499 4139 5529 7188 8273 9780
0667 2598 4217 5565 7229 8308 9812
0767 2713 4243 5572 7326 8347 9856
0948 2775 4245 5658 7406 8477 9880
0984 2792 4528 5951 7459 8598
1118 2835 4562 6062 7477 8669
1154 3001 4844 6199 7486 8676
1300 3063 4907 6350 7768 8732
1358 3281 5026 6422 7875 8920

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 824770
2nd Prize Rs.7000/- 57687
3rd Prize Rs.3500/-
13974 24552 35707 46439 46773
57247 68243 79542 81628 92552
4th Prize Rs.200/-
1002 2521 2716 2734 3450 6038 6147
7193 8597 9378
5th Prize Rs.100/-
0006 0329 0431 2074 2283 2893 2940
6137 6517 9497
6th Prize Rs.50/-
0030 1134 2545 4405 5760 7520 9184
0285 1249 2869 4442 5928 7657 9492
0309 1251 2902 4731 6442 7927 9599
0342 1274 2989 4742 6445 8057 9605
0381 1478 3118 4815 6450 8114 9639
0394 1511 3124 4935 6709 8201 9644
0399 1523 3127 4988 6744 8402 9660
0410 1541 3148 5022 6804 8434 9686
0416 1718 3481 5053 6829 8475 9712
0524 1958 3582 5146 6898 8520 9913
0606 2125 3713 5249 6904 8534
0646 2260 4068 5263 6921 8555
0749 2380 4182 5380 7084 8677
0859 2505 4195 5396 7358 8841
0919 2531 4234 5753 7424 9038

# జోరు పెరిగిన హోరు

>> గడపగడకూ వెళ్లి ఆశీర్వదించాలని కోరుతున్నారు. తన తండ్రి చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పాల్వాయి స్రవంతి తరపున నాంపల్లి మండలం నర్సింహులగూడంలో ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఇంటింటికి తిరుగుతూ పార్టీ గతంలో చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. మీ నియోజకవర్గ ఆడబిడ్డను ఆశీర్వదించండని విజ్ఞప్తి చేశారు. చేనేత వర్గాన్ని ఆదుకోని పాలకులకు మునుగోడులో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీసీ రాజ్యాధికార సమితి విమర్శించింది.

**పోటీ నుంచి విరమించుకున్న 10 మంది అభ్యర్థులు**

మునుగోడు ఉప ఎన్నికల బరి నుంచి పది మంది అభ్యర్థులు పోటీ నుంచి విరమించుకున్నారు. చండూరు 2,3 వార్డుల ఇన్‌చార్జీగా పనిచేస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవ తీసుకుని అభ్యర్థులతో మాట్లాడారు. వాళ్ల సమస్యలు విన్నారు. వారికి అండగా ఉంటామని పార్టీ పరంగా సిఎం కెసిఆర్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడి తగిన గుర్తింపు గౌరవం దక్కేలా చూస్తామని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. దీంతో వారు ఎన్నికల బరి నుంచి తప్పుకుంటామని ప్రకటించారు. అంతేగాక మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థిగా నిలిచిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం కోసం పనిచేస్తామని ప్రకటించారు. పోటీ నుంచి తప్పుకున్న వారిలో వినోద్‌కుమార్, భూక్య సారయ్య, మాలోత్ వెంకన్న, తేజావత్ రవీందర్,మాలోత్ నరేందర్, భూక్య బాలాజీ, బానోతు ప్రేమ్‌లాల్, జన్ను భరత్, జన్ను తిరుపతి, చందర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల బరిలో నుంచి విరమించుకున్న అభ్యర్థులను అభినందించారు.

**గ్రామ బహిష్కరణకు వ్యతిరేకంగా బరిలో ముదాం స్వప్న**

మునుగోడు ఉప ఎన్నికల బరిలో తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లి టిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు ముదాం స్వప్న నిలిచారు. భూవివాదం కారణంగా వీడీసీ సభ్యులతో పాటు కుల పెద్దలు తమ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసి ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ పోటీ చేస్తున్నారు. నామినేషన్ల చివరి రోజు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. తమకు జరిగిన అన్యాయం అందరికీ తెలియజేయడంతో పాటు ఎక్కడా గ్రామబహిష్కరణ అనేది లేకుండా చేయాలనే ఉద్దేశంతో పోటీ చేస్తున్నట్లు ప్రకటిం చారు. కట్టుబాట్ల పేరుతోకుటుంబాలను ఇబ్బందులకు గరిచేయడాన్ని ఇకనుంచైనా విరమించాలన్నారు. తమకు జరిగిన అన్యాయానికి గ్రామస్తుల సమక్షంలో క్షమాపణ కోరాలని డిమాండ్ చేస్తున్నారు.

**కృష్ణపురంలో ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి...**

తాజాగా మునుగోడు మండలం కృష్ణపురంలో ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కెసిఆర్‌కు తెలంగాణ మీద ప్రేమ పోయిందని విమర్శించారు. అందుకే టిఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చి... బిఆర్ఎస్ పేరు పెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం కాపాలా కుక్కలా ఉంటానని చెప్పిన కెసిఆర్... వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. కెసిఆర్‌కు తెలంగాణ అంటే ఇష్టం పోయిందని, అందుకే పార్టీ పేరులో తెలంగాణ తీసేసి భారత్ రాష్ట్ర సమితిగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం 1200 మంది ప్రాణత్యాగాలు చేసుకున్నారని,విద్యార్థులు మంటల్లో కాలిపోతూ జై తెలంగాణ నినాదాలు ఇచ్చింది కెసిఆర్ కుటుంబం కోసమేనా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ.లక్ష అప్పు ఉందన్న కిషన్‌రెడ్డి... కెసిఆర్ రూ.5లక్షల కోట్ల అప్పు చేసి దోచుకున్న సొమ్ముతో విమానాలు కొంటున్నారని ఆరోపించారు. ఖాళీ భూములు కనిపిస్తే టిఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తున్నారని, లిక్కర్ మాఫియా,ఇసుక మాఫియాకు టిఆర్ఎస్ తెరలేపిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. నవాబులా కెసిఆర్ తరతరాలు పాలించాలని అనుకుంటున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.



ఆదివారం న్యూఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో భేటీ అయిన బూర నర్సయ్యగౌడ్

# శ్రీశైలానికి పోటెత్తిన వరద

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్16:** కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్ర,కర్ణాటక ప్రాంతాలతో పాటురాయలసీమ, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం భారీగా పెరుగుతూ వస్తోంది. కృష్ణాకు ప్రధాన ఉపనదులూ ఉన్న తుంగభద్ర,హగరి,వేదవతి,భీమా తదితర ఉపనదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కృష్ణా నదిపై ఉన్న ఆలమట్టి,నారాయణపూర్,జూరాల,శ్రీశైలం,నాగార్జునసాగర్ పులిచింతల తదితర ప్రధాన ప్రాజెక్టులన్నీ ఇప్పటికే గరిష్టస్థాయి నీటిమట్టాలతో నిండుకుండలను తలపిస్తున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణానది వరద నీటితో పరవళ్లు తొక్కుతోంది. ఆదివారం శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తింది. ఎగువ నుంచి జూరాల ఇందిరా ప్రియదర్శిని ప్రాజెక్టులోకి 2.67 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా,ప్రాజెక్టు గేట్లు తెరిచి స్పిల్‌వేద్వారా 2.42 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పవర్ హౌస్ ద్వారా జలవిద్యుత్ ఉత్పత్తి అనంతరం మరో 26,429 క్యూసెక్కుల నీరు నదిలో కలుస్తోంది. అటు తుంగభద్ర కూడా వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇటు కృష్ణా,అటు తుంగభద్ర నీటితో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉధృతి మరింతపెరిగింది. ఎగువ నుంచి జలాశయంలోకి 4,31,640 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు గేట్లు తెరిచి స్పిల్‌వే మీదుగా 3,77,324 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**విద్యుత్ ఉత్పత్తి అనంతరం 66,982 క్యూసెక్కుల నీరు నదిలోకి**

కుడి,ఎడమ గట్ల జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి అనంతరం 66,982 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలిపెడుతున్నారు. ప్రధాన కాలువలకు 4,000 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. దిగువన నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి 3.96లక్షల క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు గేట్లు తెరిచి 3,72,324 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 32,525 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రధాన కాలువలకు 15,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పులిచింతల ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 4.28 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు గేట్లు తెరిచి స్పిల్ వే మీదుగా 4.21 లక్షల క్యూసెక్కులు,పవర్ హౌస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 6వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు చేరుతోంది. ఎగువ నుంచి 4.55 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా అన్ని గేట్లు ఎత్తివేసి మొదటి ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పి.రంజిత్ భాషా హెచ్చరించారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ,పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. మచిలీపట్నం,ఉయ్యూరు కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**గోదావరిలో పెరిగిన వరద...**

గోదావరి నదిలో కూడా వరద ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 1,17,828 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు గేట్లు తెరిచి స్పిల్‌వే మీదుగా 1,02,918 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌస్ ద్వారా మరో 4వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రధాన కాలువలకు 10,425 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 1,04,473 క్యూసెక్కులు నీరు చేరుతుండగా, స్పిల్‌వే ద్వారా 99,276 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మంజీరా నదిలో కూడా వరద ప్రవాహం పెరిగింది. సింగూరు ప్రాజెక్టులోకి 23,407 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ప్రాజెక్టు గేట్లు తెరిచి 26,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు 33,598 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ప్రాజెక్టు గేట్లు తెరిచి 34,033 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# బిజెపి వాగ్దానం అంటే జుమ్లా మాటలు

>> ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచాక మోసం చేయడం బిజెపికి అలవాటేనని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో ఆదివారంనాడు ఆయన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలోని వాటాను తేల్చకుండా రాష్ట్రానికి,నల్లగొండ ప్రజలకు అన్యాయం చేసిందని బిజెపి నేతలు ఇచ్చిన హామీలు కూడా అమలు జరగేట్లదని ఆరోపించారు. రైతులను కేంద్ర ప్రభుత్వం అణచివేస్తోందని,నూతన సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ ఉద్యమం జరిగిన సమయంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని హామీలకే దిక్కు లేకుండా పోయిందని, బిజెపి నేతలు ఇచ్చే హామీలు అమలవుతాయంటే ప్రశ్నార్ధకమే, ప్రధాని సొంత రాష్ట్రంలోనే పింఛను రూ.750 ఇస్తున్నారని, అలాంటిది మునుగోడులో రూ.3వేలు ఇస్తారా? ఇంతకంటే మోసం,అబద్దపు మాటలు ఎక్కడైనా చూస్తామా? అని ప్రశ్నించారు. బీడీ కార్మికులకు ఆసరా పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ బిజెపి వాగ్దానం అంటేనే జుమ్లా, ఆ పార్టీ అబద్దాలు దేశ ప్రజలందరికీ అర్థమయ్యాయన్నారు. నల్లగొండ జిల్లాలో బిజెపి ఆటలు సాగవని హెచ్చరించారు. ఎనిమిదేండ్లుగా అన్యాయం చేస్తున్న బిజెపికి ఓట్లు అడిగే హక్కు లేదని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. డబ్బు పంచి ఎన్నికల్లో గెలుస్తామనే అహంకారంతో బిజెపి ఉందని తప్పుపట్టారు.

ఆ పార్టీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి స్వార్థం వల్లే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని, కాంట్రాక్టుల కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని ఆయన దుయ్యబట్టారు. అలాంటి వ్యక్తికి నియోజకవర్గ ప్రజలు తగురీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగ ఉన్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కూడా టిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రాజగోపాల్ బిజెపిలో చేరి చాతా తొందరగానే ఆ పార్టీ రాజకీయాలు,జుటా మాటలు వంట పట్టించుకున్నారని విమర్శించారు. మునుగోడులో బిజెపిని గెలిపిస్తే యావత్ తెలంగాణలో రూ.3వేలు ఇస్తమని ప్రధాన మంత్రి, కేంద్ర హోమ్ మంత్రితో చెప్పించాలని, లేదంటే బేషరతుగా క్షమాపణ చెప్పి చెంపలు వేసుకోవాలని బిజెపి నేతలకు సూచించారు.

## వారం - వర్జ్యం

**17-10-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
సప్తమి ఉ.07-03; పునర్వసు తె.3-52
వర్జ్యం మ.02-33 ల 04-19
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా వుండండి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. గృహ ప్రాప్తి.

**మిథునం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. వ్యాపారులకు పోటీ ఎక్కువగా ఉంటుంది.

**సింహం:** బాల్య మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తారు. వాహన యోగం.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**తుల:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం. తీర్థ యాత్రలు చేస్తారు.

**మకరం:** శత్రువులు మిత్రులవుతారు. దుర్వ్యసనాలు విడిచిపెడతారు. చర్చలు వాయిదా.

**కుంభం:** విలువైన వస్తువులు లభిస్తాయి. చిరు వ్యాపారులకు ఆశాజనకం.

**మీనం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. స్థిరాస్తులు కొనుగోలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక నేడే

>> అంచలంచెలుగా ఎదిగిన రాజకీయ నాయకుడు. గాంధీకుటుంబానికి విదేయుడుగా కొనసాఇతే 66 ఏళ్ల థరూర్ ఉచ్ఛారణ, పాండిత్యం, ఉన్నత విద్యలను సొంతంచేసుకున్న వ్యక్తి. తన మనసులోనిమాటను బయటపెట్టి ఐక్యరాజ్యసమితిలో సుదీర్ఘకాలం పనిచేసిన తర్వాత 2009లో కాంగ్రెస్‌లో చేరారు. ఖర్గే బీధర్ జిల్లాలోని వరవట్టిలో ఒకపేదకుటుంబంలో పుట్టారు. పాటశాల విద్య, బిఎ, న్యాయవాద డిగ్రీని కూడా గుల్బార్గాలోచేసారు. థరూర్‌పరంగా లండన్‌లో జన్మించారు. అసాధారణ విద్యానేపథ్యం ఉంది. కేరళలోని నాయర్ కమ్యూనిటీకి చెందిన థరూర్ ఢిల్లీలోని సెయింట్ స్టీపెన్స్ కళాశాల, మసాచుసెట్స్‌లోని ఫ్లెచర్‌స్కూల్ ఆఫ్ లాండ్ అండ్ డిప్లొమసీతోసహా భారత దేశం యుఎస్‌లోని ప్రధాన సంస్థల్లో చదువుకున్నారు. 1978లోనే ఫ్లెచర్‌స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీనుంచి పిహెచ్‌డిచేసారు. రాజకీయాల్లోసుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడు ఖర్గే. వరుసగా తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సొంతజిల్లా గుల్బర్గా కాగా ఇపుడు కాలాబురగిలో యూనియన్ నాయకుడు.

## గాంధీభవన్‌లో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ బూత్

>> గాంధీ భవన్‌లో అన్ని ఏర్పాట్లు చేశారు. అధ్యక్ష పదవి కోసం మల్లిఖార్జున ఖర్గే, శశిధరూర్ పోటీ పడుతున్నారు. అందులో భాగంగా గాంధీభవన్‌లో మీడియా హాల్‌లో పోలింగ్ బూత్ ఏర్పాటుచేశారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఏర్పాటు చేశారు. 119 నియోజకవర్గాల్లో 238 మంది ఓటర్లు ఉన్నారు. ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి ఎంపి అధికారి రాజ్ మోహన్ ఉన్నత్, అసిస్టెంగ్ రిటర్నింగ్ రాజ్ భగేల్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలు జరగనున్నాయి. మల్లిఖార్జున్ ఖర్గే తరుపున ఎన్నికల ఏజెంట్లుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ ఎంపి మల్లు రవిలు ఉండనున్నారు.



# జోడో యాత్రలో కరెంట్ షాక్

## బాధితులను పరామర్శించిన రాహుల్

**బళ్లారి, అక్టోబరు 16:** కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో అపశృతి దొర్లింది. రాహుల్‌యాత్రసాగుతున్న కర్ణాటక బళ్లారిలోని న్యూమోక ప్రాంతంలో చిన్న ప్రమాదంజరిగింది. యాత్రకోసం పార్టీ జెండాలను స్తంభానికి కడుతున్న నలుగురికి కరెంట్‌షాక్ కొట్టింది. ఒకరు స్తంభానికి జెండా కడుతుండగా అదికాస్తా విద్యుత్ లైన్‌కు తగిలింది. దాంతో విద్యుత్‌షాక్ తగిలి అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారంతా బళ్లారి జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో మోకా పంచాయతీ అధ్యక్షుడు రామన్నతోపాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే నాగేంద్ర వారిని ఆసుపత్రికి తరలించారు. రాహుల్ సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిసింది. వెంటనే రాహుల్ గాంధీ ఆసుపత్రికివెళ్లి వారిని పరామర్శించారు. గాయపడిన వారికి ఒకొక్క క్కరికి లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. వారికి మెరగైన వైద్య అందేలా చేయాలని స్థానిక నేతలను కోరారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్‌సింగ్ సూర్జేవాలా కూడారాహుల్‌తో కలిసివెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ఈ వివరాలను రాహుల్ తన ఫేస్‌బుక్‌పేజీలో పోస్టు చేసారు. జోడో యాత్రలో ఒక దురదృష్టకరమైన ఘటన జరిగిందని తమ స్నేహితుల్లో కొందరు విద్యుత్ షాక్‌కు గురయ్యారని తెలిపారు.

# ఇనుప స్తంభానికి విద్యుత్ సరఫరా

## ముగ్గురు బాలురకు షాక్..ఒకరి పరిస్థితి విషమం



చికిత్స పొందుతున్న బాలురు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలో విద్యుత్ స్తంభం వద్ద ఆడుకుంటున్న ముగ్గురు బాలురు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కర్మన్‌ఘాట్ శ్రీరమణ కాలనీకి చెందిన అక్షయ్ (12), డి.ఒమనిష్ రెడ్డి (8), మణి (10) స్థానిక శివ శుకృత్ అపార్ట్‌మెంట్ ముందు ఆడుకుంటున్నారు. అయితే అపార్ట్‌మెంట్ ముందు ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభాన్ని ముట్టుకున్న వారు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఇనుప విద్యుత్ స్తంభానికి కరెంట్ సరఫరా కావడంతో షాక్‌కు గురై తీవ్ర గాయాల పాలైన వారిని స్థానికులు రక్షించడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు బాలురలో అక్షయ్ పరిస్థితి సీరియస్‌గా ఉందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసును నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లిక్కర్ స్కాం.. ఢిల్లీ డిప్యూటీ సిఎం

# మనీష్ సిసోడియాకు సిబిఐ సమన్లు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కీలక మలుపు తిరిగింది. ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాతో పా టు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, తెలంగాణ మద్యం వ్యాపారులు, వారితో సన్నిహితంగా వుండే తెరాస నాయకుల చుట్టూ సాగుతున్న ఈ విచారణ తాజాగా సిసోడి యాను మరోదఫా విచారించేందుకు సిబిఐ నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం నాడు సిసోడియాకు సిబిఐ తాఖీదులు జారీచేసింది. ఢిల్లీలోని సిబిఐ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని సిబిఐ అధికారులు ఆదేశించారు. సిబిఐ తాఖీదులపై సిసోడియా కూడా ఘాటుగానే స్పందించారు. తాను తప్పకుండా విచారణకు వస్తానని ట్వీట్ చేశారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం మరోసారి ఢిల్లీ నాయకుల చుట్టూ తిరగసాగింది. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీకి చెం దిన పలువురు నాయకులను, అక్కడి అబ్కారీ అధికారులను సిబిఐ విచారించడం తెలిసిందే. ఇదే సమయంలో తెలంగాణకు చెందిన మద్యం వ్యాపారులను, వారితో సం బంధాలున్న తెరాస అనుకూల నాయకులను

## నేడు విచారణ

కూడా సిబిఐ విచారించడం విదితమే. ఈ క్రమంలోనే తెలంగాణకు చెందిన బోయిన్‌పల్లి అభిషేక్ రావు అతనితో సంబం ధాలున్న ఢిల్లీకి చెందిన విజయ్ నాయర్‌లను సిబిఐ అరెస్టు చేయడం సంచలనం రేపింది. ఇందులో అభిషేక్ రావును సిబిఐ అధికారులు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించి అనేక అంశాలపై వివరాలను తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన మహేంద్రు అనే వ్యాపారి నుంచి తీసుకున్న 3.80 కోట్ల రూపాయల తాలూకు వివరా లలో గోల్‌మాల్ వుందన్న కారణంగా వీరిని సిబిఐ అరెస్టు చేసింది. ఇదే సమయంలో తెలంగాణతో పాటు తమిళనాడు, పంజాబ్, కర్నాటక, ఢిల్లీలలో సిబిఐ పలుచోట్ల పలుమార్లు సోదాలు నిర్వహించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇంట్లో రెండుసార్లు సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించి పలు పత్రా లను జప్తు చేసింది. సిబిఐ దాడుల పరంపరలో భాగంగా తాజాగా మనీష్ సిసోడియాకు సిబిఐ తాఖీదులు జారీ చేసింది.



### సిబిఐ విచారణకు హాజరవుతా: మనీష్ సిసోడియా ట్వీట్

ఇదిలా ఉండగా సిబిఐ అధికారులు తనకు తాఖీదులు జారీ చేయడంపై మనీష్ సిసోడియా ఘాటుగా స్పందించారు. సోమవారం నాటి విచారణకు తాను తప్పకుండా వస్తానని ఆయన ఆదివారం నాడు ట్వీట్ చేశారు. ఇంతకు ముందు సిబిఐ అధికారులు నా ఇంట్లో 14 గంటల పాటు సోదాలు నిర్వహించారని, ఈ సోదాల్లో ఏమీ దొ రకలేదని ఆయన తెలిపారు. నా బ్యాంకు లాకర్‌ను తనిఖీ చేశారు, అందులో కూడా ఏమీ కనిపించలేదు. నా సొంత గ్రామంలోనూ సోదాలు నిర్వహించారు. అక్కడా ఏమీ దొరకలేదు. తాజాగా నాకు ఆదివారం ఉదయం సిబిఐ అధికారులు ఫోన్ చేసి సోమవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని కోరారు. ఈ విచారణకు తాను హాజరవుతానని, సిబిఐ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని ఆయన తన ట్వీట్‌లో వెల్లడించారు.

# ఎటిఎంలో రాని రూ.500

## అయినా ఖాతా నుండి కట్ చేసిన బ్యాంకు

## రూ.లక్ష జరిమానా విధించిన వినియోగదారుల కోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఎటిఎం నుండి డబ్బులు రాకపోయినా, ఖాతా నుండి కట్ చేసిన బ్యాంకుకు వినియోగదారుల కోర్టు షాక్ ఇచ్చింది. ఎటిఎంలో 500 రూపాయలు నష్టపోయిన ఖాతాదారునికి పరిహారంగా 1,02,700 రూపాయలు చెల్లించాలని వినియోగ దారుల కమిషన్ తీర్పు నిచ్చింది. కర్ణాటక ధార్వా డ్‌కు చెందిన న్యాయవాది సిద్దేశ్ హెబ్బీలికి ఇండి యన్ ఓవర్‌సీస్ బ్యాంక్ సప్తాపుర్ బ్రాంచ్‌లో ఖాతా ఉంది. 2020 సంవత్సరం నవంబర్ 28వ తేదీన ఏటిఎం నుండి 500 రూపాయలు విత్ డ్రా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. అయితే ఏటిఎం నుండి డబ్బులు బయటకు రాలేదు. కానీ ఆయన ఖాతా నుండి 500 రూపాయలును మాత్రం బ్యాంక్ కట్ చేసింది. అదే రోజు మరో ఏటిఎంకు వెళ్లి మరల 500 రూపాయలను డ్రా చేశారు. ముందుగా కట్ అయిన 500 రూపాయలు ఆయన ఖాతాల్లో జమ కాలేదు. దీంతో ఆ ఏడాది డిసెంబరు నెల 2వ తేదీన సిద్దేశ్ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. తన ఖాతా నుండి కట్ చేసిన 500 రూపాయలు తిరిగి జమ చేయించాలని కోరారు. కానీ బ్యాంకు సిబ్బంది దాన్ని పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో బ్యాంక్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధార్వాడ్‌లోని జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేసిన కమిషన్ సిద్దేశ్ చెప్పినదంతా నిజమని నిర్ధారించింది. నిబంధనల ప్రకారం బ్యాలెన్స్ కట్ అయినా ఏటిఎం నుండి డబ్బులు రాకపోతే సంబంధిత బ్యాంకు ఆ మొత్తాన్ని ఆరు రోజుల్లోగా జమ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ఆలస్యమైతే ఒక్కో రోజుకు 100 రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలి. కానీ సప్తాపూర్‌లోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మేనేజరు ఈ నిబంధనలు పాటించ లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహించారని వినియోగదారుల కమిషన్ తేల్చింది. ఆయనపై చర్యలు తీసుకోవాలని బ్యాంకు యాజమాన్యాన్ని ఆదేశించింది. అంతేకాకుండా ఫిర్యాదుదారునికి 500 రూపాయలు తిరిగి చెల్లించాలని, అలాగే 667 రోజులు ఆలస్యం అయినందున రోజుకు 100 రూపాయల చొప్పున 67,700 రూపాయలును 2020 నవంబరు 28వ తేదీ నుండి 8 శాతం వడ్డీతో చెల్లించాలని తీర్పు చెప్పింది. వీటితోపాటు, సేవలను సక్రమంగా అందించకుండా ఖాతా దారుని మనసికంగా ఇబ్బందికి గురి చేసినందుకుగాను మరో 25 వేల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని, కోర్టు ఖర్చుల కింద ఇంకో 10 వేల రూపాయలు వెరసి మొత్తంగా 1,02,700 రూపాయలను నెల రోజుల్లోగా చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఇందు కోసం బ్యాంకు పరిసరాల్లో ప్రాంతీయ భాషల్లో బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని తెలిపింది.

# కర్ణాటక హాసన్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం

## పుణ్యక్షేత్రాన్ని సందర్శించి తిరిగి వస్తున్న యాత్రికుల వాహనం బోల్తా

## తొమ్మిది మంది మృతి, 12 మందికి గాయాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కర్ణాటకలోని హాసన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. మరో 12 మంది గాయపడ్డారు. హాసన్ జిల్లాలోని ధర్మస్థల ఆలయాల సందర్శనకు వెళ్లిన యాత్రికులు టెంపో ట్రావెలర్ వాహనంలో సొంత ఊరుకు తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. యాత్రికులు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి హాసన్ జిల్లాలోని చలువనహళ్లి ప్రాంతంలో కర్నాటక ఆర్టీసీ బస్సును, మరో పాల వాహ నాన్ని ఢీకొని బోల్తా పడింది. బెంగళూరు, శివమొగ్గ నాలుగులేన్ల జాతీయ రహదారిపై పాల వాహనం రాంగ్ సైడ్‌లో రావడంతో యాత్రికులు ప్రయాణిస్తున్న టెంపో వా హనం నడుపుతున్న డ్రైవర్ అదుపు చేయలేక దాన్ని ఢీకొన్ని పక్కనే వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో బోల్తా పడింది. ఈ ఘటనలో తొమ్మిది మంది యాత్రికులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఏడుగురు హాసన్ జిల్లా హాళ్లికేరి ప్రాంతానికి చెందిన వారుండగా మిగతా ఇద్దరు దొడ్డిహళ్లికి గ్రామానికి చెందిన వారు. మృతుల్లో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ఒక వితంతువు, ఆమె ఇద్దరు పిల్లలు వున్నారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు పురు షులతో పాటు నలుగురు చిన్నారులున్నారు. ఇదే సమయంలో టెంపో వాహనంలోని మరో ఐదుగురితో పాటు పాల వ్యాన్‌లోని మరో ఏడు మంది గాయపడ్డారు. టెంపో బోల్తా పడిన తరువాత అక్కడే వున్న బస్సు ప్రయాణీకులు ఈ ప్రమాదంపై పోలీసులకు సమాచారం అందించడంతో పాటు క్షతగాత్రులను హాసన్ జిల్లా ఆసుపత్రికి పోలీసులతో కలిసి తరలించారు. కాగా ఈ ఘటనపై కర్నాటక సిఎం బసవరాజ్ బొమ్మై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు.

# వారాంతం.. పెరటాసి చివరి వారం సర్వదర్శనానికి 12గంటలు

**తిరుమల,అక్టోబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** పెర టాసి మాసం చివరివారం...వారాంతం ఆదివారంన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉదయం నుంచి వైకుంఠమ్ కంపార్టుమెంట్లకే భక్తులు పరిమితమయ్యారు. ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గత నెలరోజులుగా కొండ కిటకిటలాడింది. ఆదివారం ఉదయానికి కొంత భక్తులు రద్దీ ఉంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం- 1,2 క్యూకాంప్లెక్స్‌లు వరకే భక్తులు వేచిఉన్నారు. సర్వదర్శనం 12గంటలు సమయం కేటా యిస్తున్నారు. కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉ న్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 54 వేల మందికి మహాలఘు దర్శనం చేయించారు.

## ఎంసెట్ సెకండ్ ఫేజ్‌లో

# 21,136 మందికి సీట్ల కేటాయింపు

## 33 కాలేజీల్లో 100 శాతం ప్రవేశాలు

## 18లోపు విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంసెట్-2022 ఇంజనీరింగ్ విభాగంలో సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపును ఆదివారం చేశారు. సెకండ్ ఫేజ్‌లో 21,136 మందికి సీట్లు కేటాయించారు. మొదటి, రెండు విడతల్లో సీట్ల కేటాయింపు అనంతరం ఇంకా 14,202 సీట్లు ఖాళీగా ఉన్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 18 లోపు సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. రాష్ట్రంలో ఎంసెట్‌లో క్వాలిఫై అయిన వారు 1,26,356 మంది ఉన్నారు. వారిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 77,881 మంది పూర్తి చేసుకున్నారు. సెకండ్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్‌ను ఇచ్చిన వారు 53,848 మంది. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 78,336 సీట్లు ఉన్నాయి. మొదటి విడతలో 42,998 మంది కాలేజీల్లో చేరినట్టు తెలిపారు. సెకండ్ ఫేజ్‌లో 35,338 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 21,136 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు తెలిపారు. ఇంకా రాష్ట్రంలో 14,202 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు అనంతరం 177 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 78,336 సీట్లకు గానూ 64,134 మందికి సీట్ల కేటాయింపు పూర్తి చేసినట్టు తెలిపారు. మొత్తంగా 81.87 శాతం సీట్లను కేటాయించినట్టు నవీన్ మిత్తల్ తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చినప్పటికీ సీటును రాని వారు 4590 మంది ఉన్నట్టు చెప్పారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో5265 మంది సీట్లు పొందినట్టు చెప్పారు. రాష్ట్రంలోని ఒక యూనివర్సిటీ కాలేజీతోపాటు 32 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల భర్తీ అయినట్టు నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.

# టిడిపి నేత అయ్యన్నపాత్రుడి వాఖ్యలు సమంజసం కాదు

## ఎపి డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**అల్లిపురం (విశాఖపట్నం), అక్టోబర్ 16, ప్రభాతవార్త:** సీఎం జగన్ పరిపాలన దక్షిత కలిగిన నాయకుడు అటువంటి సీఎంపై అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు సరికాదు అని డిప్యూటీ సీఎం గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆదివారం సర్క్యూట్ హౌస్ విశాఖలో నిర్వహించారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు నీ సంభాషణ చూసి అసహ్యించుకుంటున్నారు. ఇకనైనా మార్చుకుంటే మంచిది అని అన్నారు. నిన్న ఆడించేది నీతో మాట్లాడించే చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు అయ్యన్నపాత్రుడు పూర్తిగా సహకరించారు. చంద్రబాబు ఏది తినమంటే అది తినే వ్యక్తి అయ్యన్నపాత్రుడు పిచ్చి ఆసుపత్రిలో చేర్చితే తప్ప అయ్యన్నకు మారడు అని జోశ్యం చెప్పారు. అయ్యన్నపాత్రుడుకి చంద్రబాబుకి గత పరిపాలన అనుభవాలు ఏం నేర్పాయో అంతుపట్టడం లేదని తెలిపారు. అయ్యన్నపాత్రుడుని త్వరలోనే ప్రజలు తరిమి తరిమి కొట్టే పరిస్థితి రానుంది. టిడిపి వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు పూర్తిగా కోల్పోయిందని అయ్యన్న ఓ సైకోలా మారడం వల్ల వారి ఇంట్లోవారి పైనే తన ప్రవర్తన విచారకరంగా ఉందని అన్నారు.

# తిరువూరు కోర్టులో నవంబర్ 12న జాతీయ మెగా లోక్‌అదాలత్

**ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు జెఎఫ్‌సిఎం కోర్టులో నవంబర్ 12న జాతీయ మెగా లోక్ అదాలత్ తిరువూరు కోర్టు మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఎ కొండూరు ఎస్సై రాజులపాటి అంకారావు ఆదివారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు.

ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు, ఇంకా ఇతర క్రిమినల్ కేసులు సత్వర పరిష్కారానికి రాజబాట అని ఈ జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మండలంలోని వివిధ గ్రామాల్లోని క్రిమినల్ కేసులు కక్షిదారులు కేసులు రాజీపడి సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఆర్ అంకారావు కోరారు.

# శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు: ఏర్పాట్లలో అధికారులు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల సంఖ్య పెరిగింది. ఆదివారం ఉదయం నుంచి భకక్తుల తాకిడి పెరిగింది.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన వారు అక్కడ దర్శనం తరువాత సమీపంలోని ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధికి చేరుకుంటున్నారు. ఉదయం నుంచి కిట కిట లాడిన ఆలయం సాయంత్రానికి మళ్ళీ భక్తుల వరద కొనసాగింది. ఆదివారం సాయంత్రం నుంచి వరదలా జనం చేరుకుంటున్నారు. అంతేకాక రాహుకేతుదోష నివారణ పూజలుకూడా పెరిగాయి. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు ఆదివారం సాయంత్రానికి 25వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించుటకు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షించారు.ఉదయం నుంచి ఆలయంలో భక్తులకుఎలాంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకున్నారు.ఆయన ఉదయం నుంచి రాహుకేతుదోష నివారణ పూజల మండపాల్లో తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ పూజారులు భక్తుల్ని ఇబ్బంది పెడుతున్నారా? కాసులు వసూలు చేస్తున్నారా? అని పరిశీలించారు. ఆలయం వద్ద కట్టడి చేయటంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శనాలకు తీసుకెళ్ళారు. ఎవ్వరిని టిక్కెట్లు లేకుండా అనుమతించవద్దని గేట్ల వద్ద ఉత్తర్వులు జారి చేసారు.దర్శనం టిక్కెట్లుకు సంబంధించి రూ.200 ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 840 రూ.50ల ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు 2421 రాహుకేతుదోష నివారణ పూజల్లో రూ.,500ల టిక్కెట్లు ద్వారా 2270 రూ.750టిక్కెట్లు ద్వారా 1083, రూ.,1500 టిక్కెట్లు ద్వారా 231, రూ.2500 టిక్కెట్లు ద్వారా 251, రూ.5వవేల టిక్కెట్లు ద్వారా 58 పూజలు జరిపించుకున్నారు.కాగా అభిషేకాలను పరిశీలిస్తే 75 అభిషేకాలను అనుమతించారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాడుతాం

## ఎస్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా భుజంగరావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాడుతామి ఎస్‌టీయూ టీఎస్ ప్రకటించింది. ఉపాధ్యాయుల సమస్యలపై బయట పోరాడటంతోపాటు చట్టసభల్లోనూ పోరాటం చేయడం కోసం హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సంఘం తరపున పోటీ చేయనున్నట్టు ఎస్‌టీయూ టీఎస్ ప్రకటించింది.



ఆదివారం జరిగిన ఎస్‌టీయూ టీఎస్ విస్తృతస్థాయి సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షులు బి భుజంగరావును అభ్యర్థిగా నిర్ణయించినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి తెలిపారు. తమ అభ్యర్థి హైదరాబాద్ జిల్లాలో 16 ఏళ్లపాటు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ మండల, జిల్లాస్థాయి అధ్యక్ష బాధ్యతల్లో ఉన్నారని తెలిపారు. అలాగే ఉమ్మడి ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా 6 సంవత్సరాల పాటు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతల్లో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం ఉపాధ్యాయులకు పదోన్నతులు రాక, నియామకాలు జరగక, బదలీలు లేక ఉపాధ్యాయులు అనేక సమస్యలతో ఉన్నారనితెలిపారు. వీటికి తోడు 317 జీవోతో కొత్త సమస్యలు వచ్చాయన్నారు. ఇటువంటి అనేక సమస్యలతో ఉపాధ్యాయులున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో చట్టసభల్లో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఉంటామని.. అందుకే తమ అభ్యర్థిని పోటీలో నిలుపుతున్నట్టు సదానందం గౌడ్, పర్వతరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సంఘాలు తోడ్పాటునందించి ప్రశ్నించే గొంతుకని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఉద్యోగులకు మంగళం

## ప్రతి జిల్లాలో పెన్షన్లు చెల్లించని పరిస్థితి - 12వ వేతన సంఘంపై చర్చలకు డిమాండ్ - వ్యాపార సంస్థగా మారిన ఎన్జీఓ సంఘం - రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

**చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను గుర్తించకుండా మంగళం పాడిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ధ్వజమెత్తారు. చిత్తూరు విజయదుర్గ కళ్యాణ మండపంలో ఆదివారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని, దేశ వృద్ధి రేటులో మన రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొంటున్నారన్నారు. అయితే సెప్టెంబర్ నెలకు సంబంధించి అక్టోబర్ 1న చెల్లించాల్సిన ఉద్యోగుల పెన్షన్‌ను అక్టోబర్ 16వ తేదీ అవుతున్నప్పటికీ ఇప్పటికీ చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని ఓ ప్రక్కన చెప్తు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లను ప్రభుత్వం సకాలంలో ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థిక స్థితిగతులు ఇబ్బందికరంగా వున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ఫైనాన్షియల్ కోడ్‌లోని 72వ అధికరణ ప్రకారం నిర్దేశించిన మేరకు ప్రతి నెల 1వ తేదీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు గత నెలకు సంబంధించిన జీతంను విడుదల చేయాల్సి వుందన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఉద్యోగులు తమ జీతం నుండి మినహాయింపు చేసి దాచి పెట్టుకొన్న జిపిఎఫ్



చిత్తూరు జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగులు సంఘ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ.

మొత్తాలను సైతం ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. ఉద్యోగులకు గతంలో ఎన్నడు లేని విధంగా 11వ వేతన సవరణలో మధ్యంతర భృతి(ఐఆర్)ని వడ్డీ లేని రుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవమానకర రీతిలో చెప్పారన్నారు. మళ్ళీ జులై 2023 సంవత్సరంలో 12వ వేతన సవరణను ప్రభుత్వం చేయాల్సి వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 12వ వేతన సంఘంపై కమీషన్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. 12వ వేతన సంఘంలో ఎలాంటి కమీషన్ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం నేరుగా వేతన సవరణపై చర్చలకు రావాలనే డిమాండ్‌తో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిర్ధిష్ట కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. ఏప్రిల్ నెల నాటికి ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దీనిపై నిర్ధిష్ట కార్యాచరణ ప్రణాళికతో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు వస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర కౌన్సిల్ తీర్మానం మేరకు ప్రతి జిల్లాలో కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేసి తమతో కలిసి వచ్చే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలిసి కార్యాచరణ రూపొందించి అమలుకు శ్రీకారం చుడ్తామన్నారు.

వార్త


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మూడోసారి జిన్‌పింగ్

తన నిరంకుశ ధోరణులతో స్వేచ్ఛను అణచివేసి అధికారపక్షానికి వ్యతిరేకతను సమూలంగా తొక్కిపెట్టే చర్యలతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన చైనా అధినేత జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. నేడు జరిగే కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశాల్లోనే పార్టీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికయ్యేందుకు జిన్‌పింగ్ తన వ్యూహాలను అమలు చేస్తున్నారు. వాస్తవానికి జిన్‌పింగ్ పాలనపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్నప్పటికీ పైకి ఎక్కడా కనిపించడంలేదు. ఎందుకంటే అవినీతి సాకుతో వీరందరిని జైళ్లకు పంపిస్తున్న జిన్‌పింగ్ శైలి పట్ల జంకుతున్నారు. ఇపుడు జరిగే 20వ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో ఆయన పేరును మళ్లీ ప్రకటించేలా వ్యూహాలు కదుపుతున్న జిన్‌పింగ్ చైనా రాజ్యాంగాన్ని కూడా తనకు అనుకూలంగా సవరించుకోగలిగారు. 1990నుంచి ఒకనేత రెండు పర్యాయాలకంటే ఎక్కువ అధ్యక్ష పదవిని చేపట్టకూడదు. అయితే 2018లో ఈ పరిమితిని తొలగించే సవరణకు చైనా చట్టసభల్లో ఓటువేసేలా చేసుకున్న జిన్‌పింగ్ అవసరమయితే శాశ్వత అధ్యక్షుడుగా కూడా కొనసాగేందుకు వీలుగా రాజ్యాంగాలను సవరణ చేసుకున్నారు. 2012లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరంకుశత్వం మరింత పెరిగిందని అక్కడి ప్రజలు భావిస్తారు. అసమ్మతిని అణచివేయడం, విమర్శలు తొక్కిపెట్టడం, పలుకుబడి కలిగిన కోటీశ్వరులను వారి వ్యాపార సామ్రాజ్యాలను అణచివేయడం వంటి చర్యలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రస్తుతం జిన్‌పింగ్ చైనాలో మావో తర్వాత అత్యంత నిరంకుశనేతగా పరిగణిస్తారు. ఆయన హయాంలోనే ఉయ్‌ఘర్ ముస్లింలపై వేధింపులు కూడా ఎక్కువయ్యాయి. పునర్విద్యాశిబిరాల పేరిట ఉయ్‌ఘర్ ముస్లింలను లక్షలాది మందిని ఈ శిబిరాల్లో చేర్చి నిర్బంధ ఆకృత్యాలకు పాల్పడుతున్నట్లు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం కూడా వెల్లడించింది. అయినా కూడా చైనా సామ్రాజ్యవాదనేతగా జిన్‌పింగ్ తన పంథాను వీడలేదు. హాంకాంగ్‌ను దారికి తెచ్చుకున్నారు. తైవాన్ చైనాలో భూభాగమేనని అవసరమైతే సైనిక చర్యతో తమలో కలిపేసుకుంటామని కూడా ప్రపంచ దేశాలను హెచ్చరించింది. చైనాలో ప్రాథమిక చట్టాలుగా మావో జెడాంగ్ ఆర్థికసంస్కరణలు ప్రవేశపెట్టిన నేత డెంగ్ జియావో పింగ్ సూత్రాలు మాత్రమే అమలులో ఉన్నాయి. జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చాక ఎక్కడలేని సవరణలు జరిగాయి. ఇక విప్లవకారుడి కుమారుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన జిన్‌పింగ్ తనకు ఎదురయిన కష్టాలే అనుభవ పాఠాలుగా తీర్చిదిద్దుకున్నారు. అదేక్రమంలో 2012లో అధ్యక్షుడుగా పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అన్నిస్థాయిల్లో ఉన్న అవినీతిని అంతంమొందిస్తానని ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఇప్పటివరకూ సుమారు 48 లక్షలమంది అధికారులు, సిబ్బందిని బదలీ చేసారని అంచనా. అలాగే తన రాజకీయ ప్రత్యర్థులకు జీవితఖైదు లేదా మరణశిక్ష, దేశ బహిష్కరణలు వంటివి విధించి తనకు ఎదురు లేకుండా చేసుకోగలిగారు.1974నుంచి హుబేయి ప్రావిన్స్ కేంద్రంగా ఆయన ప్రారంభించిన క్రియాశీల రాజకీయాలు కమ్యూనిస్టు పార్టీనేతగాను, చైనా దేశాధ్యక్షుడిగాను చేసాయి. సమిష్టినాయకత్వానికి వ్యతిరేకంగా జిన్‌పింగ్ వేసిన ఎత్తులు ఫలించకపోయినా ఇప్పటికీ శతవిధాలుగానే యత్నిస్తున్నారు. ఒకేనాయకత్వం దేశానికి అవసరమన్న భావనను బలంగా వ్యాపింపచేసారు. మీడియాను, స్వేచ్ఛను అదుపుచేసి మొత్తం తన అధీనంలోకి తెచ్చుకున్నారు. చైనా ఆర్థికవ్యవస్థ తిరోగమనానికి బ్రేకులు వేసేందుకు వీలుగా ప్రభుత్వరంగ పరిశ్రమలను తగ్గించారు.కాలుష్య నివారణ, చైనాతో ప్రపంచ వాణిజ్య సంబంధాలను పెంచేందుకు బెల్ట్‌రోడ్ ఇనిషియేటివ్ ప్రవేశపెట్టి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించారు. అలాగే దక్షిణ చైనా సముద్రజలాల్లో పట్టుకోసం ఆసియా, ఆఫ్రికా దేశాల్లో కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించి ఆదేశాలకు సైతం చైనా ప్రాబల్యాన్ని విస్తరించారు. అయితే జిన్‌పింగ్ ప్రవేశపెట్టిన జీరో కోవిడ్ పాలసీతో ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ కూడా బలహీనపడటం అందులోనూ చైనా వంటి దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొనడం వంటివి జిన్‌పింగ్‌కు కొంత ప్రతికూలంగా మారాయి. మరోపక్క జాతీయ భద్రతా చట్టం ప్రవేశపెట్టి వేర్పాటు వాదం, విదేశీ శక్తులతో చేతులు కలపడంవంటి వాటిని దేశద్రోహచర్యలుగా పరిగణిస్తూ జీవిత ఖైదు విధించే శక్తివంతమైన చట్టాలను తీసుకువచ్చి తనప్రత్యర్థులపైనే ప్రయోగించారు. ఈ చట్టంతోనే ప్రజాస్వామ్యవాదులు, హక్కుల నేతలు, రాజకీయ ప్రత్యర్థులను అరెస్టుచేసారు.ఆపిల్‌డైలీ, స్టాండ్ న్యూస్ వంటి మీడియా సంస్థలపైనా వేటువేసారు. ప్రస్తుతం జిన్‌పింగ్‌కు రాజకీయ వారసత్వం లేకపోవడంతో ఇపుడు ఆయన శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు తన వ్యూహాలను మార్చు కుంటున్నట్లు తెలుస్తోంది. మరోపక్క చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుని దారికి తెచ్చుకోవడం. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి కొద్దికొద్దిగా ముందుకు జరుగుతూ ఆక్రమణలకు పాల్పడి తమ భూభాగంగా ప్రకటించు కుంటూ సామ్రాజ్య విస్తరణను చేపట్టిన జిన్‌పింగ్ అంటే చైనీయులకు ఇష్టంగానే ఉంది.ఇవే జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడు అయ్యేందుకు మూలం అవుతున్నాయి. జిన్‌పింగ్ నాయకత్వంపై చైనాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నా ప్రస్తుత తరుణంలో అధ్యక్షుడుగా ఆయనే కొనసాగాలన్న దృక్పథం మాత్రం ఎక్కువమందిలో వ్యక్తం అవుతోంది. అదే జిన్‌పింగ్‌కు మూడోసారి అధ్యక్షుడు అయ్యేందుకు బలమైన మద్దతిస్తున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

కోపాన్ని జయించలేనివాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.



ఇ.గిబ్బన్

## ప్రజావాక్కు

### కాలయాపన కుయుక్తులు!

రాష్ట్ర రాజధాని అమరావతే అని రాష్ట్ర హైకోర్టు విస్పష్టమైన తీర్పు ఇచ్చిన ఏడు నెలల తర్వాత తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించడం కాలయాపన కుయుక్తి తప్పితే మరొకటి కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడురాజధానుల బిల్లును శాసనసభలో ఉపసంహారించుకున్న వైనాన్ని కోర్టుకు తెలియపరచడం జరిగింది. రాజ్యసభలో వైకాపానేత విజయసాయిరెడ్డి రాజధాని నిర్ణయం అధికారం రాష్ట్రాలకు బదలాయించాలని ఓ ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారు. అంటే ఇప్పటికైతే రాష్ట్రాలకు ఆ అధికారం లేదన్నది విజయసాయిరెడ్డి తమ బిల్లు ద్వారా ధృవపరిచారు. వాస్తవం తెలిసి సుప్రీంకోర్టుకు వెళ్లడం రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరో కాలయాపన వికృత క్రీడ అని చెప్పాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

పేదలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలు అనేకం వైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకుఆరుకిలోల చొప్పున దొడ్డ బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్న బియ్యం ఇస్తున్నారు. రకరకాల కారణాలతో ఈ బియ్యాన్ని ప్రజలు వంట చేసుకోవడంలేదు. వీటిని నల్లబజారులో కిలోకు పదినుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికి నచ్చిన ఖరీదైన బియ్యం కొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనంఏమిటి? నల్లబజారులో కొనుగోలుచేసిన విక్రయందారులు వాటిని ఇతర రాష్ట్రాలకు దొంగరవాణా చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టాలి. వంటచేసుకొని తినడానికి ఉద్దేశించిన ఉచితబియ్యం పథకం పక్కదారి పట్టడం దురదృష్టకరం. దీనిని అరికట్టాలంటే సరఫరాను రద్దు చేయాలి.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### భ్రష్టుపడుతున్న వివాహ సంస్కృతి

సమాజం శరవేగంగా మారుతోంది. ఒకప్పుడు భారతీయ వివాహ సంస్కృతి మిగతా దేశాలకి మార్గదర్శకంగా ఉండేది. నేడువివాహ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అక్రమ సంబంధాలు, ప్రియునితో లేక ప్రియురాలితో కలిసి భర్తను లేక భార్యను హత్య చేయడం ఓ పరిపాటి అయిపోయింది. ఇష్టం లేకపోయినా కట్నంకోసం, కానుకలకోసం, ఆర్థిక భద్రత కోసం తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తున్నారు. ఇష్టం లేని పెళ్లిళ్లు ఎంత కాలం నిలబడవు. కనుక వివాహం అంటే జీవిత భాగస్వామి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### విద్యావ్యవస్థ బలోపేతం

ఎపిలో విద్యారంగాన్ని పటిష్టపరచడానికి ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకేసింది. ప్రతిమండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించడానికి ఉత్తర్వులు విడుదల చేసింది. ఎంఈఓల విధులు, బాధ్యతలను కూడా ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసింది. ఒకరు మండలంలోని విద్యావ్యవహారాలు పర్యవేక్షణ చేయనున్నారు. పాఠశాలలను సందర్శించడం, మధ్యాహ్నభోజనం తనిఖీ చేయడం తదితర విధులు నిర్వహిస్తారు. మరొకరు పరిపాలన బాధ్యతలు చూసుకుంటారు. ప్రస్తుతం ప్రతి మండలంలో 60 నుంచి 100కుపైగా పాఠశాలలను మండల విద్యాధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది.ఇందులో ప్రభుత్వఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలున్నాయి. ఇది ఎంఈఓలకు తలకి మించిన భారంలా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్వీయ నియంత్రణ అవసరం

నేడు ఎంతోమంది అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.రయ్యి రయ్యిమంటూ దూసుకుపోతే ఆ మజానే వేరనుకుంటూ మృత్యువు పాలవుతున్నారు. ఇతరుల చావులకు కారణమవుతున్నారు. ఈ అతివేగం వల్ల అవయవాలు కోల్పోయిఅవిటివాళ్లుగా మారుతున్నారు. అన్నింటికంటే ప్రాణం ముఖ్యమని తెలుసుకొని స్వీయ నియంత్రణ అలవర్చుకుని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

### అధికారం కోసమే అవినీతిప్రచారం

ప్రజారంజకంగా పాలన చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటుంటే చాలు ఆ పార్టీ నాయకులపై బిజెపి నాయకులు విషం కక్కడం మొదలుపెడతారు. అవినీతిపరులని దూషిస్తూ ప్రజల దృష్టిలో వారిని విలన్లుగా చూసే ప్రయత్నం చేస్తారు. 2014లో కాంగ్రెస్ నుంచి మొదలైన వారి ఈ అవినీతి ప్రచారం క్రమక్రమంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలవైపుకి మళ్లింది. ఆప్, శివసేన, ఎన్.సి.పి. తాజాగా టి.ఆర్.ఎస్ ఈ పార్టీల్లో బిజెపికి దుర్మార్గపు ప్రచారానికి బలైన నాయకులు ఎందరో ఉన్నారు. ఒకవేళ తమ ప్రచారం విఫలమైతే ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొట్టే ప్రయత్నాలను బిజెపి తప్పకుండా చేస్తుంది. ఎమ్మెల్యేలలో బేరసారాలు సాగిస్తుంది. వారిని కోట్ల రూపాలతో కొనుక్కుంటుంది. ఇలాంటి నిష్కృష్టపు పనులకు స్వస్తి పలకాలి. తప్పుడు ప్రచారాలను చేయవద్దు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా భద్రత కాగితాల్లోనేనా?

**అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాల లు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవ ర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది.చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవు తుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది.**

ఈదరశ్రీనివాసరెడ్డి

ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ పాలకులు పరిపాలించే రోజులలో ఏ చిన్న తప్పు జరిగినా సమాజంలోని ప్రజలందరూ స్పందించి ఏకతాటిపై నిలిచిఎదురొడ్డి పోరాడేవాళ్లు. అటువంటి పోరాటస్ఫూర్తి వల్లే మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడం సాధ్యమైంది. కానీ స్వాతంత్ర్యం సముపార్జన తరువాత రానురాను భారతీయ సమాజంలో అవినీతి,అక్రమాలు, అన్యాయాలను ఎదిరించే స్ఫూర్తి కొరవడుతూ వచ్చిందనే చెప్పాలి. ఇంకా చెప్పాలంటే మన భారతీయ సమాజం నెమ్మదిగా అవినీతి అక్రమాలు, అన్యాయాల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ వాటిని అంగీకరించడానికి అలవాటుపడ్డాడేమో అనిపిస్తుంది. ఇప్పటికే మన ప్రజలు సమాజంలో జరిగేఅవినీతిని అంగీకరించడం నేర్చుకున్నారు.లంచం అడిగేవాళ్లకన్నాలంచం ఇచ్చేవాళ్లే నేడు సమాజంలో ఎక్కువయ్యారు. ఒకప్పుడు అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకుడినికాని, అధికారిని కాని వెలివేసినట్లు చూసేవాళ్లు.కానీ నేడు అటువంటివారే సమాజంలో ఆదర్శ పురుషులుగా వెలుగొందుతున్నారు అంటే ప్రజల ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులు వస్తున్నాయో అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడు క్రమేణా మహిళలపట్ల జరిగే దారుణమైన లైంగికదాడులను కూడా సమాజం అంగీకరిస్తూ రావటం చూస్తూ ఉంటే అసలు మన నాగరిక ప్రపంచంలో ఉన్నామా అనిపిస్తోంది. ప్రతిరోజు మనదేశంలో ఎక్కడో ఒక దగ్గర మహిళలపై లైంగిక దాడులు జరిగిన వార్తలు పత్రికల్లో మనకు కనబడటమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం.ఒకప్పుడు దేశంలోని మహిళా సమాజాలు, కమిషన్లు కూడా దేశంలో ఏ మూలనైనా మహిళలపై ఏ చిన్న లైంగికదాడి జరిగినా విపరీతంగా స్పందించేవి. కానీ రానురాను వాటిస్పందన కూడా నేడు అంతంత మాత్రంగానే ఉంటుంది.నిజానికి వాళ్లని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ప్రతిరోజు దేశంలో ఏదోఒక మూల మహిళలపై లైంగిక దాడి జరుగుతూఉంటే వారు మాత్రంఎన్నాళ్లని గొంతు చించుకుంటారు. అరచి అరచి వాళ్ల గొంతులు నొప్పి పుడుతున్నాయే తప్ప మృగాలతో నిండిన ఈ పురషాధిక్యత సమాజంలో మాత్రం ఏ మార్పు రావడంలేదు. మహిళలు ఎంతపెద్ద చదువులు చదువుకున్నా ఎంతపెద్ద ఉద్యోగం చేస్తున్నా,తలవంచుకుని తాళి కట్టించుకోమని చెబుతున్న పురుషాధిక్యతతో నిండిన భారతీయ సమాజానికి వారిపై జరుగుతున్న లైంగిక దాడులు పెద్ద నేరాలుగా అనిపించకపోవచ్చు. పైపెచ్చు ఇటువంటి దాడులు జరిగినప్పుడు పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని తప్పంతా మహిళలదేనని వాదించే మగవాళ్ల కన్నా ఆడవాళ్లే మనదేశంలో ఎక్కువ. దీనికి కొంత కారణం మన సంస్కృతి సాంప్రదాయాలలో మహిళలకు ఇచ్చిన స్థానం కావచ్చు. మరికొంత కారణం నేడు మీడియాలో సామాజిక మాధ్యమాల్లో మహిళలను ఒక వ్యాపార వస్తువుగా పరిగణించి అసభ్యంగా, అభ్యంతరకరంగా చిత్రీకరించడంకావచ్చు. నేడు చలనచిత్రాల దగ్గర నుండి సామాజిక మాధ్యమాల వరకు అత్యంత పాశవికంగా మహిళలపై జరుగుతున్ననేరాల పట్లనోరు విప్పేవారు లేకపోగా అటువంటి నేరాలు మహిళలు చేసుకున్న పాపాలుగా లేదాదేవుని శాపాలుగా, ఇంకా చెప్పాలంటే వారి ప్రవర్తనకు సమాజం విధించిన శిక్షగా భావించడం నేటి పురుషాధిక్యత సమాజం భావదరిద్రానికి నిదర్శనం. ఎప్పుడైతే ఆడది అర్ధరాత్రి కూడా ఎటువంటి భయంలేకుండా తిరగగలుగుతుందో అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లని, ఒక మహానుభావుడు ఉటంకిస్తే, అసలు అర్ధరాత్రి ఆడది తిరగాల్సిన అవసరం ఏమిటని విమర్శించే మహాపురుషులు ఉన్న సమాజం మనది. ఇటువంటి సంస్కృతితో నిండిన మన సమాజంలో తనపై జరుగుతున్న వేధింపులు వెక్కిరింపులపట్ల ధిక్కారస్వరం వినిపించడం కూడా నేరంగానే పరిగణించబడుతుంది. తన ప్రమేయం లేకపోయినా కూడా తనపై జరుగుతున్న దాడులను ఎదిరించలేకపోగా, ఆ దాడివల్ల ఏర్పడ్డ కళంకాన్ని జీవితాంతంమోస్తూ భరించాల్సిన దుస్థితినేడు నెలకొన్నది.ఒకప్పుడు అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న వేధింపులుగాని లైంగికదాడులు గాని కేవలం అపరిచితుల చేత, ఏ అర్ధరాత్రి అపరాత్రో, ఏ మారుమూల నిర్జన



ప్రాంతంలోనో జరిగేవి. కానీ నేడు పట్టపగలు, సభ్యసమాజం నడుమ పక్కింటిలో, నట్టింటిలో, నడిరోడ్డుపై, బంధువుల చేత, స్నేహితుల చేత, పక్కింటివాళ్లవల్ల లైంగిక దాడులకు గురికావటం అత్యంత దురదృష్టకరం.జాతీయ నేర పరిశోధనల నివేదిక 2019 ప్రకారం 94 శాతం అత్యాచార సంఘటనలలో నిందితులందరూ బాధితులకు తెలిసినవాళ్లే. ఈ నిందితులందరూ ఇటువంటి నేరాలకు పాల్పడడానికి వారు పెరిగిన వాతావరణం మహిళల పట్ల వాళ్ల ఆలోచన విధానమే ముఖ్యకారణం. ఒక నిర్భయ కావచ్చు లేదా బిల్కిస్ బానో కావచ్చు. లేదా దిశా కావచ్చు. వీరందరి మీద జరిగిన అత్యాచారాలను చూసి మహిళా లోకం దిగ్భ్రాంతిచెందింది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈ దేశంలో మహిళలకు భద్రత లేదు. వారి ఆక్రందనలకు ప్రతిస్పందించే ప్రభుత్వం లేదు. వారి ఫిర్యాదులను పట్టించుకునే అధికారులు లేరు అని మనదేశంలోని ప్రతి మహిళ గట్టిగా నమ్ముతోంది. ప్రతిరోజు దేశంలో ఏదో ఒకమూల ముక్కుపచ్చలారని బాలికలమీద జరుగుతున్న అత్యాచారాల గురించి పత్రికల్లో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయి. ఐదేళ్ల బాలిక నుండి 80ఏళ్ల ముసలమ్మ వరకు మృగాలబారిన పడి బలైపోతున్నారు. ఏదన్నా ఒక అత్యాచార ఘటనలేక లైంగిక దాడో జరిగినప్పుడు,దాన్ని రాజకీయ కోణంలోనుంచో లేక మత కోణంలో నుంచో మాత్రమే చూసి వివాదాలు రేపుతున్నారు తప్ప మూలాలపై మాత్రం దృష్టిసారించడం లేదు.ఉదాహరణకు ఇటీవల ప్రేమోన్మాదుల పగప్రతీకారాలకు బలవుతున్న యువతులను ఎక్కువగా చూస్తున్నాం.సంఘటన జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వటంతో తమ బాధ్యత తీరిపోతుందని అనుకుంటున్నారు కానీ,యువతీ యువకుల్లో ఇటువంటి సంఘటనల పట్ల అవగాహనకార్యక్రమాలు నిర్వహించడానికి ఇటు ప్రభుత్వాలు కానీ, అటు ప్రజాసంఘాలుగాని ముందుకు రాకపోవడం దురదృష్టకరం. 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో మీద జరిగిన దాడి విషయం తీసుకుంటే ఆమెపై దాడి జరగడానికి ముఖ్య కారణం 2019లో వచ్చిన పౌరసత్వచట్టానికి వ్యతిరేకంగా పోరాడటమే.ఆమెపై లైంగిక దాడిజరిగినప్పుడు ఆమె ఐదునెలలగర్భవతి. ఆమె మూడు సంవత్సరాల ముక్కుపచ్చలారని కుమారుని సైతం హత్య చేయడమేకాకుండా ఆమె కుటుంబానికి చెందిన 14మందిని హతమార్చారు అల్లరిమూక. ఈ సంఘటనతో ప్రమేయంఉన్న 11 మందిని కోర్టు నేరస్తులుగా గుర్తించి వారికి యావజీవ జైలు శిక్ష విధించడం జరిగింది. అయితే ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితాలో ఈ 11 మంది కూడా ఉండటం మహిళా లోకంలో అలజడిని రాజేసింది. అంటే ఒక మహిళ తనపై అత్యాచారం చేసిన వాళ్లను రోజూ తన కళ్ల ముందే కదలాడుతూ ఉండటం చూస్తూ అనుక్షణం తనకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేసుకుని కుమిలిపోవాల్సిందేనా? స్త్రీకిఅత్యంత గౌరవ స్థానానిచ్చి దేవతగా పూజించే మనదేశపు నాగరికత ఇదేనా అని మహిళాలోకం ప్రశ్నిస్తోంది. ఇటువంటి సంఘటనను కేవలం మతపరంగా ఆలోచించడం భావ్యంకాదు. ఇవి హిందూ ముస్లింల మతాల మధ్య జరిగే ఆధిపత్య ధోరణి కాదు. ఆడమగ మధ్య జరిగే అస్తిత్వపు పోరాటం అని గుర్తుంచుకోవాలి. లైంగికదాడి గురైన మహిళ జీవితాంతం ఆ కలంకాని మోస్తూ మానసికంగా కుమిలిపోతూ సమాజం ముందు ఒక నేరస్తురాలి లాగా బతకాల్సి రావడం దురదృష్టం అయితే, ఇటువంటి సంఘటన జరిగినప్పుడు తనమీద మృగాలు లాగాపడి తమ శిలాన్నిశరీరాన్ని దోచుకున్న నేరస్తులు తమకళ్లముందే తిరుగుతూఉంటే వారి మానసికఆరోగ్యం ఏమవుతుందో ఒక్కసారి ఎవరన్నా ఆలోచించారా? ఈ సంఘటన పునరావృతం కాకుండాఉండాలి అంటే మార్పు మన ఇళ్లలో నుండే రావాలి. తల్లిదండ్రులు పిల్లల్ని పెంచేటప్పుడు ఆడపిల్లలు కూడా మగపిల్లలతో సమానంగా పెంచినప్పుడే ఇది సాధ్యమవుతుంది. అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాలలు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది.చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవుతుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది. ●

# పెరుగుతున్న ఆకలి కేకలను అధిగమించలేమా?

కె. ఎల్లారెడ్డి

సోమాలియా ఈశాన్య ఆఫ్రికాలో హిందూ మహా సముద్రతీరంలో ఉన్న దేశం. 1960 జులై 1న సోమాలియా ఏర్పడింది. సోమాలియా వ్యవసాయిక దేశం. ప్రధాన ఎగుమతులు పశువులు,అరటిపండ్లు, తోళ్లు ప్రధానమైనవి. దిగుమతులలో వినియోగవస్తువులు, యంత్రసామాగ్రి మొదలైనవి.రాజధాని మొగాడిషూ. ఈ దేశంలో ముందు నుంచి ఆకలిచావులు ఉండటం ఆశ్చర్యం వ్యవసాయానికితగిన వాతావరణం ఉండటం లేదు. సరైన కాలంలో పంట దిగుబడి వచ్చే సమయానికి కరవు రావడం ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా సోమాలియాలోనే ఎక్కువ. భారత్ నుంచి గోధుమలు సోమాలియాకు చేరడం కొంత ఊరట. ఇటీవల కరవు, ఆకలి చావులు ఎక్కువగా ఉన్న దేశాలలో సోమాలియా ఒకటి. పిల్లలు, పెద్దలు బక్కపలచగా, డొక్కలు కనపడుతున్నట్లుగా, అస్థిపంజరం వలే వారి ఆకారాలు ఉంటున్నాయి. నోటితో ఊదితే పడిపోయేటటు వంటి స్థితి. పిల్లల్లో ఎక్కువ మరణాలు ఉంటున్నాయి. సరైన పరిశుభ్రత లేక ముఖ్యంగా పౌష్టికాహార లేమితో సోమాలియా ఉంది.సాయం కోసందేశాలు ముందుకు రాకపోవడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి సంస్థ అయిన అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ సోమాలియాకు కరవుబారిన పడిన దేశాలకు సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ ఆహార సంస్థ ఇటలీలోని రోమ్‌లో ఉంది. విశ్వంలోని దేశాలు కరవు బారిన పడి ఆకలిచావులు ఉధృతమవుతున్న దేశాలలో ఈ సంస్థ సహాయకారిగా ఉంటోంది. ఇటీవల కరవును ఎదుర్కొంటున్న దేశాలలో సోమాలియాలోనే ఎక్కువ. ఆకలిచావులు కూడా ఈ దేశంలోనే ఎక్కువ. ఆకలి అనేది దేశాలకు ఓసామాజిక సమస్య. ఇప్పుడు నవీన యుగంలో ఆకలిచావులు సంభవించడం ఏ దేశానికి శ్రేయస్కరం కాదు. అవి దేశాలను తిరోగమనంవైపు నడిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలి అంటే విశ్వంలోని వివిధ దేశాల మధ్య సహకారం ఉండాలి. ఏ ఒక్క దేశం ఆకలి బారిన



పడకూడదు. ఆకలి,కరవు, సోమాలియాలోనే కాకుండా హైతి, గ్వాటెమాల, మడగాస్కర్, జింబాబ్వే, నైజర్, కెన్యా, బిబౌటి ఈ దేశాలలో కూడా కాస్తో,కూస్తో ఉంది. వాతావరణ కాలుష్యం ఎక్కువ వర్షాలు అంతంతమాత్రమే. ఇక కరవు సర్వసాధారణమైంది.ప్రజలువాటితో మమేకమై జీవనం సాగిస్తున్నారు. ఆపన్న హస్తం అందించే వారివైపు, దేశాలవైపు చూస్తున్నాయి. ఈ దేశాలలో విపరీతమైన వేడిఉండటం కూడా ఒకలోపం.నేటికీ ఇథియోపియాలోని అడిస్ అబాబాలో ప్రపంచంలోని అన్ని దేశాల కంటే విపరీతమైన ఎండ,వేడిమి,అక్కడ కరవు తాండవం చేస్తోంది. అయినా నూనెగింజలు, చర్మాలు, కాఫీ మొదలైన వాటితో ఆ దేశానికిఆదాయం సమకూరుతోంది. వాటితో నష్టాలు పూడ్చుకొని నిలబడుతోంది. విశ్వంలో ఎక్కడా ఆకలి, కరవు అనే మాట వినిపించకూడదని అన్నిదేశాలు తేటతెల్లం చేస్తున్న ఆశించిన ఫలితాలు రావడం లేదు. విశ్వంలోని దేశాలు అనేక కూటములు ఏర్పాటు చేసుకుంటూ ఉంటాయి. ఆ కూటములలో ఎంతసేపు సహకారం,శాంతి, సుస్థిరత అనే మాటలే వినపడుతున్నాయే కాని కరవు,ఆకలితో అలమటిస్తున్న దేశాల ప్రజలకు సహాయం అందించాలన్న యోచన ఏదేశానికి లేకపోవడంకించిత్ ఆశ్చర్యం అనిపిస్తుంది. ఏతావాతా భారతదేశం ఒక్కటే ఆయా దేశాలవైపు చూసి చలించి ఎంతో కొంత సహాయం చేస్తుంది. కాని మిగతా దేశాలు ఏ సహాయం చేస్తున్నాయో తెలియడం లేదు. మనకు పొరుగున ఉన్న శ్రీలంక ఆర్థిక సంక్షోభానికి లోనైనప్పుడు భారత్ ఇంకా సహాయం అందిస్తోంది. పాక్‌లో కూడా కరవు వరదలు వచ్చిన దరిమిలా భారత్ సహాయసహాకారాలు అక్కడి పౌరులకు కావలసిన సౌకర్యాలు అందిస్తోంది. ఇది హర్షించదగ్గ పరిణామం.ప్రపంచంలో ఎక్కడా కూడా కరవు,ఆకలి వినపడకుండా అభివృద్ధి చెందిన దేశాలు ఒక కూటమిగా ఏర్పడి వెనుకబడిన, అత్యంత వెనుకబడిన దేశాలకు సాయంచేయడానికి మేము ముందు ఉంటాం అని ప్రకటించాలి.అటువంటి అభివృద్ధి చెందిన దేశాల కూటమి ఏర్పడవలసిన అవశ్యకత ఉంది. అభివృద్ధి చెందినదేశాల లక్ష్యం,వెనుకబడిన దేశాలలో ఎక్కడా ఆకలి, కరవు అనేది వినపడకుండా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి.●

# పరమపద సోపానానికే 'పాద' ప్రస్థానం!

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

రాజకీయాల్లో రాణించాలంటే ప్రజాసేవలో మమేకమైనా అయ్యుండాలి. లేకుంటే పాదయాత్రల పేరుతో జనంలోనైనా ఉండాలన్న ధర్మసూక్ష్మం రాజకీయ నేతలంతా ఇప్పటికే వంటబట్టించుకున్నారు.రాజకీయాల్లో పీకే అంటే జాతీయస్థాయిలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అని తెలుగు రాష్ట్రాల్లోనైతే పవన్ కళ్యాణ్ గుర్తొస్తారు. ఉన్నట్టుండి వ్యూహకర్త హోదా నుండి రాజకీయవేత్త హోదా కోసం తాపత్రయపడ్తున్నారో ఏమోకానీ ప్రశాంత్ కిషోర్ కూడా పాదయాత్రకు బయలుదేరారు. కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన కింగ్ కావాలనుకుని అర్జెంట్‌గా పాదయాత్రకు బయలుదేరారంటే ఆయన మనసులోని మాట ఇప్పటికే జనానికి అర్థమైపోయింది. పాదయాత్రల ప్రస్థానం పరమపద సోపానానికేనని అందరికీ తెలిసిందే. అలాంటి ఆకాంక్షలున్న వారికి పాదయాత్రలు తప్పవు. ప్రశాంత్ కిషోర్ తమతో ఉన్నాడంటే విజయం తమతో ఉన్నట్లు ఇంకా దేశంలోని చాలా ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి. ఆయన ఆయా పార్టీల వెంట ఉన్నారో లేదో చెప్పలేం కానీ చాలాపార్టీలు పీకే తమ వెంట ఉన్నాడని ఇప్పటికీ చెప్పుకొంటూనే ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో రాజకీయంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా అది ప్రశాంత్ కిషోర్ ప్లాన్ ప్రకారమే జరిగిందని భావనలో ఆయా పార్టీల కార్యకర్తలు, మీడియా కూడా ఊహించుకునే పరిస్థితి ఉంది. అలాంటి ప్రాచుర్యాన్ని పొందడానికే పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ ప్రభ ఏమీ తగ్గిపోలేదని చెప్పుకోవచ్చు. రాజకీయవేత్తలకైతే పాదయాత్రలు తమ రాజకీయపథ నిర్దేశిస్తాయని నమ్మే రోజుల్లో మనం ఉన్నాం. మొన్నా మధ్య వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 1475 కిలోమీటర్ల మేరకు చేసిన పాదయాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఆ తర్వాత జగన్మోహన్‌రెడ్డి కూడా 3648 కిలోమీటర్ల మేర ప్రజాసంకల్ప, ఓదార్పు యాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి సీట్లో కూర్చోగలిగారు. వారిద్దరికీ పాదయాత్రలో జనం బ్రహ్మరథం పట్టిపదవుల్లో కూర్చోపెట్టారన్నది జన విదితమే. పాదయాత్రల పరమార్థం పరమపద సోపానమన్నది ఎవరూ కాదనలేని సత్యం. తాజాగా రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల తెలంగాణలో పాదయాత్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవే ఆమె అంతిమ లక్ష్యం.తాజాగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టినా చేకూరని ప్రయోజనం పాదయాత్రల వల్లనే చేజిక్కించుకోవచ్చుననే ఆలోచనతో యువరాజు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో ముందుకు కదిలారు.



ప్రశాంత్ కిషోర్

మంచి స్పందనే లభిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ వ్యూహకర్త కింగ్ మేకర్ స్థానాన్ని ఒదిలి కింగ్ అవ్వాలనుకుంటూ పాదయాత్రల దారిపట్టారు. బీహార్లో తాను మర్యాద పోగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలని నిర్ణయం జరిగిపోయింది. కొంతకాలం క్రితం కాంగ్రెస్‌లో చేరి కీలకంగా మారి చక్రం తిప్పాలనుకున్నా అక్కడ యువరాజ బృందం పీకే పప్పులు ఉడకనివ్వలేదు. దాంతో బీహార్‌లోనైనా పర్వాలేదని సరిపెట్టుకున్నట్లున్నారు. బీహార్‌లోని పశ్చిమ చంపారన్ నుంచి 3500 కిలోమీటర్ల మేర సాగే 'జన్ సురాజ్' ప్రచారంలో భాగంగా పాదయాత్ర ప్రారంభించారు. మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని యాత్ర ప్రారంభించినా అనుకున్నంత స్పందన రాలేదు. అదలా ఉంచితే నేరుగా రాజకీయాలలో ప్రవేశించడానికి ఇది ముందస్తు కసరత్తుగానే భావించాలి. దాదాపు సంవత్సరంపైగా సాగే ఈ పాదయాత్ర అనంతరం ఎలాగూ ఎన్నికల క్షేత్రంలో ప్రవేశించే రోజువస్తుంది. ఇదేమీ తలవని తలంపుతో చేపట్టిన యాత్రకాదు. 2018లో జేడీయులో చేరిన ప్రశాంత్‌కిషోర్ తొలినాళ్లలో ఆపార్టీ ఉపాధ్యక్షునిగా అగ్రతాంబూలం అందుకున్నారు. కానీ ఆ పార్టీ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌తో ఎక్కడో బెడిసి కొట్టడంతో ఆ పార్టీ ఉద్వాసన పలికింది. తొలుత బిజెపి, మలి విడత ఆంధ్రాలో, పశ్చిమబెంగాల్‌లో, తమిళనాడు రాష్ట్రాల్లో తాను వ్యూహకర్తగా ప్రచార తతంగం నడిపిన పార్టీలను అధికార పీఠం ఎక్కించడంలో ప్రశాంత్ కిషోర్ పాత్ర తక్కువేమీ కాదు. ఆపై ప్రశాంత్ కిషోర్ బృందంలోని ద్వితీయ శ్రేణి వ్యూహకర్తలు రాజకీయపార్టీ సేవల్లో విస్తృత తర్ఫీదు పొంది ఎవరి దారి వారు చూసుకున్నారు. కొన్ని రాష్ట్రాలలో పీకే శిష్యులే సొంతంగా వ్యూహకర్తలుగా ఎదిగారు. అయినా పీకే సేవలను ఇంకా కొనసాగిస్తున్నాయి. ఇన్నాళ్లూ కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు స్వయంగా తానే రాజు కావాలని అనుకుంటున్నట్లు ఆయన చేపట్టిన పాదయాత్రల సంకల్పం చెబుతోంది. అందుకే బీహార్ ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతిపాదనను ఆయన తోసిపుచ్చడం చూస్తే బీహార్ జనానికి దగ్గర కావాలనే ప్రయత్నం తేటతెల్లమైంది. అందుకే జనం ఏమీ చెబుతారో విందామని జనంలోకి కదిలారు. అనుకున్నంత స్పందన రాకపోయినా సరే జనంలోకి వెళ్లే కొద్దీ వాళ్లే ఆదరిస్తారు. పైగా వారి వద్ద కొత్తరకం జిమ్మిక్కులు ఎలా చేయాలో ఆ విద్యలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్‌కు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మధ్య కొంతమంది యాత్రలకు పద నిర్దేశకత్వం ఆయనదే కనుక దానిని రక్తికట్టించే మహావిద్యలు ఆయనకు కొత్తేమీకాదు. జనామోదం పొందుతారనే ఆశిద్దాం. ●

# కరోనా వ్యాక్సిన్ నిధులు 85% వెనక్కి



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** కరోనా వ్యాక్సినేషన్ పూర్తిస్థాయిలో జరుగుతుండటంతోప్రభుత్వం కొత్తగా వ్యాక్సిన్లు కొనుగోలుచేయవద్దని నిర్ణయించుకుంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఈమేరకు కొత్తగా వ్యాక్సిన్లు కొనుగోలుచేయకూడదని నిర్ణయించింది. అంతేకాకుండా కొనుగోలుకు సంబంధించి కేటాయించిన 4237 కోట్ల రూపాయలను ప్రభుత్వానికే బదలాయిస్తోంది. 2022:23 బడ్జెట్‌లో ఈ నిధులను కేటాయించారు. సుమారు 85శాతం నిధులను ఆర్థికశాఖకు అప్పగిస్తోంది. సుమారు 1.8 కోట్ల డోసులు ఇప్పటికీ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలవద్ద ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొనసాగించేందుకు ఈడోసులు మరో ఆరునెలలపాటు కొనసాగించవచ్చని ఆరోగ్యశాఖ అంచనావేసింది. కొవిడ్ వైరస్ భయాందోళనలు తొలగిపోవడంతో ప్రజల్లోకూడా వ్యాక్సినేషన్‌పట్ల అశ్రద్ధపెరుగుతోంది. దీనితో టీకాలు కూడా తగ్గాయి. ప్రభుత్వ నిల్వలు కరిగిపోయినా మార్కెట్‌లోకొవిడ్ వ్యాక్సిన్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఇకపై ఎలాంటి వ్యాక్సిన్‌కొనుగోళ్లుచేయాలన్నా బడ్జెట్‌కేటాయింపులుచేయాల్సి ఉంటుంది. ఆరునెలల తర్వాత అప్పటిపరిస్థితులనుబట్టి మళ్లీ నిర్ణయం తీసుకోవచ్చని ఆరోగ్యశాఖ భావించింది. గత ఏడాది జనవరి 16వ తేదీ ప్రారంభించిన తర్వాత ప్రభుత్వం రాష్ట్రాలు,కేంద్రపాలితప్రాంతాలకు ఉచితంగానే వ్యాక్సిన్‌డోసులు సరఫరాచేసింది. అలాగే 75 రోజులపాటు కొవిడ్ వ్యాక్సిన్ బూస్టర్‌డోసులను కూడా కొనసాగించింది. ఐదువేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే వ్యాక్సినేషన్ మొత్తంజరిగినా కొనుగోళ్లుచేసినా కూడా 4237.14 కోట్లు మిగిలింది. ఈమొత్తం ఇపుడు ఆర్థిక శాఖకు బదలాయిస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకూ దేశంలో మొత్తం 219.32 కోట్లడోసులు టీకాలు వేసారు. 98శాతం భారత్‌లోనివయోజనులు కకనీసం ఒక్కడోసు అయినా తీసుకున్నారు. 92శాతం మంది పూర్తిగా రెండుడోసులు తీసుకున్నారు. 83.7శాతం మంది 15నుంచి 18 ఏళ్లవయసువారికి మొదటిడోసు ఇచ్చారు. 72శాతం మంది వీరిలో రెండుడోసులు తీసుకున్నారు. ఇక 12 నుంచి 14 ఏళ్లలోపువారికి 87.3శాతంమంది మొదటి డోసు తీసుకోగా 68.1శాతంమ ంది రెండు డోసులు తీసుకున్నారు.

మొత్తం 18ఏళ్లకుపైబడినవారిలో అర్హులైన టీకాలు తీసుకునేవారు 27శాతంగా ఉన్నట్లు తేలింది. వీరందరికీ ప్రికాషన్ డోసులువేసారు. వ్యాక్సినేషన్లలో గత ఏడాది అక్టోబరులో వందకోట్ల డోసుల టీకాలను దాటితే ఈ ఏడాదిజనవరి ఏడోతేదీనాటికి 150 కోట్లకు దాటింది. మొత్తం 200 కోట్ల డోసులు వేసిన రికార్డు జులై17వ తేదీనమోదుచేసింది.

**ఆర్థిక శాఖకు అప్పగిస్తున్న ఆరోగ్యశాఖ**

**రూ.4237 కోట్ల బడ్జెట్ నిధులు అప్పగింత**

# ఆకలి సూచీ నివేదికను తప్పు పట్టిన కేంద్రం

## ప్రామాణికాలు పాటించలేదని మండిపాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచ ఆకలి సూచి(జిహెచ్ఐ) తాజా నివేదికను భారత్ తప్పుపట్టింది. తమ దేశానికి కళంకం తెచ్చేలా నివేదిక ఉందని వ్యాఖ్యానించింది. ఆకలిని సరైన ప్రామాణిక సూచీలతో లెక్కించలేదని విమర్శించింది. ఈమేరకు కేంద్ర మహిళా,శిశు సంక్షేమశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆకలి సూచీలో భారత్‌కు ప్రపంచంలో 107వ స్థానం ఇస్తూ శనివారం నివేదిక వెల్లడైన విషయం తెలిసిందే. జిహెచ్ఐ పరిగణనలోకి తీసుకున్న నాలుగు అంశాల్లో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవేనని, దానిని జనాభా మొత్తానికి ఎలా ఆపాదిస్తారని కేంద్రం ప్రశ్నించింది. నాలుగో అంశమైన పోషకాహారం లెక్కింపులోనూ ప్రామాణికత పాటించలేదని పేర్కొన్నది. పోషకాహారలోపాన్ని లెక్కించేందుకు 3000మందిపై శాంపిల్ సర్వే చేశారు. 8 ప్రశ్నలకు అభిప్రాయాలు కోరారు. భారత్‌లాంటి పెద్ద దేశాన్ని ఇంత చిన్న శాంపిల్ ద్వారా అంచనా వేయడం ఎలా సాధ్యమని కేంద్రం ప్రశ్నించింది. ఇది అశాస్త్రీయం, అహేతుకమని విమర్శించింది. ఆహార భద్రత కోసం, పోషకాహార లోపాల్ని సరిదిద్దడం కోసం తమ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తున్నదని కేంద్రం గుర్తు చేసింది. కొవిడ్ మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ పథకాన్ని ఈ ఏడాది డిసెంబర్ వరకూ పొడిగించినట్లు కేంద్రం పేర్కొన్నది. గతేడాది జిహెచ్ఐలో 116 దేశాలకు ర్యాంకులివ్వగా.. భారత్ 101వ స్థానంలో నిలిచింది. ఈసారి మరింత దిగజారి 107వ స్థానంలో(121 దేశాల్లో) నిలిచింది. మన దేశం కన్నా మెరుగైన స్థానాల్లో.. శ్రీలంక 64వ స్థానంలో, పాకిస్థాన్ 99వ స్థానంలో నిలవడం గమనార్హం.



# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కంటి శస్త్ర చికిత్స

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కంటిశస్త్రచికిత్సలుచేయించుకున్నారు. నగరంలోని ఆర్మీ ఆసుపత్రిలో ఆదివారం ఆమెకు కాటరాక్ట్ శస్త్రచికిత్సలుజరిగినట్లు రాష్ట్రపతిభవన్ ప్రతినిధులు తెలిపారు. శస్త్ర చికిత్స పూర్తి అయిందని, ఆమెను డిశ్చార్జిచేసారని వెల్లడించారు. 64 ఏళ్ల ద్రౌపది ముర్ము 15వ రాష్ట్రపతిగా గత జులై25వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. కాగా ఆదివారం ఆమె ఆర్మీ రీసెర్చి రిఫరల్ ఆసుపత్రికి వెళ్లి అక్కడే శస్త్రచికిత్స పూర్తిచేసుకున్నట్లు రాష్ట్రపతిభవన్ అధికారప్రకటన వెలువరించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారు.



### తైవాన్‌ను బలవంతంగానైనా మా దేశంలో కలిపేస్తాం

# చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ స్పష్టీకరణ

**బీజింగ్, అక్టోబరు16:** తైవాన్‌ను తమ దేశంలో బలవంతంగానైనా కలుపుకునేందుకు ఉన్న హక్కును వదులుకోబోమని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ స్పష్టం చేశారు. తైవాన్ విషయంలో అమెరికా తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాంకాంగ్‌పై స్పష్టమైన ఆధిపత్యం సాధించామని..దాంతో,ఆ ప్రాంతాన్ని ఆందోళనల నుంచి పరిపాలనవైపు మళ్లించామని జిన్‌పింగ్ గుర్తు చేశారు. చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి) 20వ జాతీయ మహాసభల్లో జిన్‌పింగ్ ప్రారంభోపన్యాసమిచ్చారు. గత ఐదేళ్లలో చైనా సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా జిన్‌పింగ్ వివరించారు. తైవాన్ అంశం చైనా ప్రజల సొంత వ్యవహారం, దానిపై చైనా ప్రజలే నిర్ణయం తీసుకుంటారని జిన్‌పింగ్ అన్నారు. తైవాన్ సార్వభౌమాధికార దేశమని అక్కడి కొద్దిమంది భావిస్తు న్నారు. కానీ, దానిని చైనా నుంచి విడిపోయిన రాష్ట్రంగానే తాము చూస్తున్నామని జిన్‌పింగ్ అన్నారు. పునరేకీకరణ కోసం శాంతియుతంగా ప్రయత్నిస్తాం. అయినా, బలప్రయోగ అస్త్రాన్ని విడిచిపెట్టలేమన్నారు. వేర్పాటు వాద శక్తులను అదుపులో పెట్టేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని జిన్‌పింగ్ తెలిపారు. తమ దేశ సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధిని కాపాడుకునేందుకు సైన్యాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చి దిద్దనున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు సాగే సిపిసి మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్‌ని వరుసగా మూడోసారి ఎన్నుకోనున్నారు. ప్రధాన మంత్రి లీ కెకియాంగ్‌తోపాటు సీనియర్ నాయకులందరూ తమ పదవులకు రాజీనామాలు చేస్తారు. వారి స్థానాల్లో కొత్తవారి నియామకం చేపడ్తారు. అధ్యక్షుడిగా జిన్‌పింగ్ జీవితకాలంపాటు కొనసాగేందుకు వీలుగా ఈ మహాసభల్లోనే నిర్ణయం తీసుకోనున్నారు.



# విజిలెన్స్ కేసులో పంజాబ్ మాజీ మంత్రి అరెస్టు

**చండీగఢ్, అక్టోబరు 16:** పంజాబ్ మాజీ మంత్రి బిజెపినేత సుందర్‌శామ్ అరోరాను రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో అధికారులు అరెస్టుచేసారు. తనపై విచారణలో తనపేరును క్లియర్‌చేసేందుకు తన అధికారికి రూ.50 లక్షలు లంచం ఇచ్చారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. మొహాలిలోని జిరాక్‌పూర్‌లో ముందురోజు రాత్రి అరోరా నగదును విజిలెన్స్ బ్యూరో అసిస్టెంట్ ఐజికి అప్పగించేందుకుప్రయత్నిస్తుండగా అరెస్టుచేసారు. మార్చిలో ఆప్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత అరెస్టయిన గత కాంగ్రెస్‌ప్రభుత్వంలోని మూడవ మాజీ మంత్రి కావడం విశేషం. గతంలో విజిలెన్స్ బ్యూరో మంత్రులు సాధుసింగ్ ధరమ్‌సోత్, భరత్‌భూషణ్ ఆషలను వేర్వేరు కేసుల్లో అరెస్టుచేసింది. ఆరోరా ఆదాయానికి మించిన ఆస్తులకేసుల్లో విచారణ ఎదుర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోపరిశ్రమల మంత్రిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఏడాదిజూన్‌లో అరోరా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలోచేరారు. పంజాబ్ విజిలెన్స్ బ్యూరో చీఫ్ డైరెక్టర్ వరిందర్‌కుమార్ మాట్లాడుతూ ఈకేసుల్లో తనకు సహాయం చేయడానికి విజిలెన్స్ అధికారికి రూ.50 లక్షలు లంచంగా అందించినందుకు అరోరాను అరెస్టుచేసినట్లు చెప్పారు. విచారణను పర్యవేక్షిస్తున్న ఎఐజి మనోఝ్మహన్‌కుమార్‌వర్మను సంప్రదించారని, విచారణలోతనపేరును క్లియర్‌చేయడానికి సాయం చేయమని చెప్పారని కుమార్‌చెప్పారు. కోటిరూపాయలు ఇస్తామనిమాజీ మంత్రి తెలిపినట్లు కుమార్‌చెప్పారు. మొదటి విడతగా 50 లక్షలు మిగిలిన మొత్తాన్ని తర్వాత ఇస్తానని చెప్పారని తెలిపారు. శర్మ తన సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడంతోకేసునమోదుచేసి అరోరాను అరెస్టుచేయడానికి వలవేసారు. 50 లక్షల నగదు ఉన్న బ్యాగ్‌ను ఇవ్వడానికి యత్నిస్తుండగా అరెస్టుచేసామని కుమార్ చెప్పారు. ఆయనపై అవినీతినిరోధకచట్టంలోని సెక్షన్లకిందకేసులునమోదుచేసారు. మొహాలిలోని ప్రత్యేకకోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. అమరీందర్‌సింగ్ నాయకత్వంలోన ఇప్రభుత్వంలతో అటవీ మంత్రిగా ఉన్న మాజీ మంత్రి ధరమ్‌సోత్ అవినీతికేసులోజూన్‌లో అరెస్టు అయ్యారు. చరణ్‌జిత్‌సింగ్ చన్నీ నేత1త్వంలతోన ఇప్రభుత్వంలో అటవీశాఖమంత్రిగాపనిచేసిన మాజీ మంత్రి సంగత్‌సింగ్ గిల్జియాన్‌పై ఇదే అవినీతికేసు కూడా నమోదయింది. ఆహారధాన్యల రవాణా కుటంభకోణంలోమాజీ ఆహారపౌరసరఫరాలమంత్రి అశు ఆగస్టులో అరెస్టు అయ్యారు.



# ప్రపంచదేశాల్లో 63 కోట్లమందికి కరోనావైరస్

## 65.71 లక్షలకు పెరిగిన మృతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రోజురోజుకూ నమోదవుతున్న కొత్తకేసులు ప్రత్యేకించి చిన్నదేశాలను కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 62.98 కోట్లమందికి కరోనాసోకి 65.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,627 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.14 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,060 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 57.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7855 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.18 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు. మరో 9434 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.58 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 45.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనాకేసులు వెలుగులోకి రాగా 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 3.54 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,739 మంది చనిపోయారు. రికవరీల పరంగాచూస్తే 1.20 కోట్లమందికిపైగా నమోదు కాగా మరో 4,04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,282 మంది చని పోయారు.

రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,62,749 మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.

### గుండెపోటుతో చత్తీస్‌గఢ్

# డిప్యూటీ స్పీకర్ మృతి



**కాంకర్,(ఛత్తీస్‌ఘడ్), అక్టోబరు 16:** ఛత్తీస్‌ఘడ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోజ్‌సింగ్ మాండవి ఆదివారం గుండెపోటుతో మరణించారు. 58 ఏళ్ల మాండవికి ఆకస్మికంగా గుండెపోటురాగా పొరుగుననే ఉన్న ధామ్‌తరి పట్టణంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్సలో ఉండగా ఆదివారం ఉదయం మరణించినట్లు రాష్ట్రకాంగ్రెస్ ప్రచార ప్రతినిధి సుశీల్ ఆనంద్‌శుక్లాతెలిపారు. కంకేర్ జిల్లాలోని భానుప్రతాప్‌పూర్‌నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాండవి శనివారం రాత్రి జిల్లాలోని చర్మా ప్రాంతంలోని తన స్వగ్రామం అయిన నాథియా నవాగావ్‌లో బసచేసారు. తనకు ఛాతిలో అసౌకర్యంగా ఉందని ఫిర్యాదులుచేసిన తర్వాత ఆతడిని చరమలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆతనికి సపర్యలుచేసినా ఫలితం లేకపోయింది. అక్కడినుంచి దామర్తిపట్టణంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్సలో ఉండగానే తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా బస్తర్‌ప్రాంతంలో పార్టీకి ప్రముఖ గిరిజన నేతగా మాండవి గుర్తింపు పొందారు. 2000, 2003 మధ్య రాష్ట్రంలో అజిత్‌జోగి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో హోం జైళ్లశాఖ సహాయ మంత్రిగాపనిచేసారు.



# టివి నటి వైశాలి ఠక్కర్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** టివి నటి వైశాలి ఠక్కర్ ఆత్మహత్య చేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఆమె ఇంట్లోనే ఆమె విగతజీవిగా పడి ఉండటాన్ని తల్లితండ్రులు గుర్తించారు. 26 ఏళ్ల వైశాలి తన ఆత్మహత్యకు తన బాయ్‌ఫ్రెండ్ కారకుడని ఒక లేఖరాసినట్లు తెలుస్తోంది. తన మాజీ మిత్రుడు తనను పదేపదే వేధిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొందని ఇండోర్ ఎసిసిపి ఎం రహమాన్ తెలిపారు. మృతురాలు పడి ఉన్న గదిలో ఈ నోట్‌ను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ససురాల్ సిమర్‌కా, యేరిస్తా క్యా కెహలాతా హై వంటి సీరియళ్లలోనటించిన ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఇండోర్‌తో తన తండ్రి, సోదరునితో కలిసి జీవిస్తోంది. అయితే ఆమె ఇలాంటి చర్యకు పాల్పడుతుందని ఊహించలేదని వారు తెలిపారు. ఇటీవలే ఆమె రక్షాబంధన్ సినిమాలో కూడా నటించింది. ఉజ్జయినిలోని మహిద్‌పూర్ ఆమె స్వస్థలం. ముంబయికి వెళ్లి ఆమె చిత్రరంగంలో కెరీర్ కోసం కృషిచేసింది. ఆ తర్వా తజైపూర్‌కు ఆ తర్వాత ఇండోర్‌లోని తేజాజి నగర్ పోలీస్‌స్టేషన్‌ప్రాంతంలోని సాయిబాగ్ కాలనీలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఏడాదికాలంగా ఆమె తమ్ముడు, తండ్రితో కలిసి ఉంటోంది. ఈ ఉదయం ఆమె గదినుంచి బయటకు రాకపోవడంతో ఆమె తండ్రి గదిలో వేలాడుతూ ఉన్నట్లు చూసి పోలీసులను పిలిపించారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నారు. పోస్టుమార్టంకోసం వమారాజా యశ్వంతరావ్ ఆసుపత్రికి తరలించారు. ఆమె మొబైల్‌ఫోన్, ఆమెరాసిన స్యూసైడ్‌నోట్‌తోపాటు కుటుంబ సభ్యుల నుంచి వాంగ్మూలాలను కూడా పోలీసులు సేకరించారు.

### రూపాయి విలువ పడిపోవడానికి భౌగోళిక, రాజకీయ

# ఉద్రిక్తతలు పెరగడమే కారణం

### స్పష్టంచేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ పడిపోవడానికి భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు పెరగడమే కారణమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. దీన్ని ఎదుర్కోవడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వాణిజ్య లోటు ప్రతిచోటా పెరుగుతోందని, దానిపై తాము దృష్టిసారించామన్నారు. ఇక దేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పూర్తి స్వతంత్రంగా పని చేస్తోందని ఆమె అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న నిర్మల వాషింగ్టన్ డిసిలో మీడియాతో మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టేందుకు కేంద్రం ఇడిని ఉపయోగిస్తుందా? అన్న ప్రశ్నకు స్పందించారు. ఇడి పూర్తి స్వతంత్ర సంస్థ అని స్పష్టం చేశారు. ఇడి నేరాలను అంచనా వేసి ముందుకెళుతుంది. పూర్తి స్వతంత్రంగా ఉంటుంది. పలు దర్యాప్తుల్లో గొప్పగా నిలిచిన సందర్భాలున్నాయి. అధికారుల చేతిలో తగిన ప్రాథమిక సాక్ష్యాలు దీనికి కారణం అని నిర్మల పేర్కొన్నారు. జి 20 దేశాలు, దాని ప్రాధాన్యతల గురించి కూడా నిర్మల మాట్లాడారు. మేము చాలా మంది జి20 సభ్యులతో ద్వైపాక్షిక చర్చలు జరిపాము. చాలా సవాళ్లు ఉన్న సమయంలో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటున్నాం. పాశ్చాత్య దేశాలు విద్యుత్తు కోసం బొగ్గును ఆశ్రయించాల్సి వస్తోంది అని అభిప్రాయపడ్డారు.



# గుజరాత్‌లో ఆప్ అభ్యర్థుల ఐదో జాబితా



**అమ్మదాబాద్, అక్టోబరు 17:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకోసం 12 మంది అభ్యర్థులపేర్లను ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటించింది. ఆదివారం గుజరాత్‌కు సంబంధించినంతవరకూ ఆప్ ఐదో జాబితాను ప్రకటించింది. బుజ్‌నుంచి రాజేష్ పండోరియా, ఇదార్‌నుంచి జయంతిభాయ్ పర్ణమి, నికోల్‌నియోజకవర్గంనుంచి అశోక్ గజేరాలను పార్టీబరిలోకి దించింది. సబర్మతినుంచి జస్వంత్‌ఠాకూర్‌కు టికెట్ ఇస్తే టంకారానుంచి సంజయ్ భటస్నాకు టికెట్‌లభించింది. వల్జీభాయ్ మక్వానా, రాల్జీభాయ్ సోమాభాయ్ వాఘేలా, ఉదయ్‌సిన్హ్ చైహాన్‌లువరుసగా కొడినా, మహుద, మరియు బాలాసినోర్ నియోజకవర్గాలనుంచి పోటీలోఉన్నారు. మోర్వా హడాఫ్‌నుంచి బనాభాయ్ దామోర్, ఝులోద్‌నుంచి అనిల్ గరాసియాలు బరిలోకి దిగారు. దేడియా పాడ నియోజకవర్గంలో ఆప్ చైతర్ వాసవను రంగంలోకి దించింది. వ్యారానుంచి బిపిన్‌చౌదరి ఆప్ అభ్యర్థిగా పోటీకి దిగారు. గుజరాత్ ఎన్నికలకోసం ఆప్ ఇప్పటివరకూ 53 మంది అభ్యర్థులపేర్లనుప్రకటించింది. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్నాయి. గత 24 ఏళ్లుగా గుజరాత్‌లో బిజెపి అధికారంలో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా 12 ఏళ్ల 227 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆయనకంటేముందు కేశూభాయ్‌పటేల్ 216 రోజులు రాష్ట్రానికి సిఎంగా కొనసాగారు. మోదీ తర్వాత ఆనందిబెన్‌పటేల్, విజయ్‌రూపాని, ప్రస్తుతసిఎం భూపేంద్రపటేల్‌లు సిఎంలుగా పనిచేసారు. గత ఎన్నికలతరహాలో కాకుండా ఈ ఏడాది ఆమ్ ఆద్మీపార్టీ కూడా ఢిల్లీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ నేతృత్వంలో పూర్తి శక్తితో ఎన్నికల గోదాలోకి దిగింది. ఇక ముక్కోణపు పోటీ తప్పదని తెలుస్తోంది. 2023 ఫిబ్రవరి 18వ తేదీతో గుజరాత్ అసెంబ్లీ పదవీకాలం పూర్తవుతుంది.

### ఒక్కరోజులో కరోనా కేసులు 2385, మృతులు 5

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,28,828

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2385 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,28,828కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,73,308 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,895కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,259కి చేరగా,79,76,070మంది వరకు కోలుకున్నారు.

1,48,371మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,16,672కి చేరింది.అందులో 67,40,564మంది కోలుకున్నారు.71,306మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,705కి చేరింది.అందులో 40,23,479మంది కోలుకున్నారు.40,292మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,88,734కి చేరింది.అందులో 35,46,524మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# కార్యకర్తలపై మంత్రి అసహనం

**లక్నో, అక్టోబరు 16:** బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఒకరు కార్యకర్తలపై అసహనంతో మైకును వారిపైకి విసిరేసారు. శనివారం మౌలో కార్యకర్తలతో బిజెప ఇసమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖమంత్రి సంజయ్‌నిషాద్ మాట్లాడుతుండగా బిజెపి కార్యకర్తలు ఒకరితో ఒకరు మాట్లాడు కుంటున్నారు. అది గమనించిన మంత్రి నంజయ్ నిషాద్ అసహనం వ్యక్తం చేసారు. నువ్వు నాకంటే పెద్ద రాజకీయ నాయకుడివైతే మాట్లాడు. లేకపోతే విను అంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తూమైక్‌ను విసిరేసారు. దానితో పార్టీ కార్యకర్తలునేతలు షాక్ అయ్యారు. మళ్లీ మంత్రి మాట్లాడుతూ మీరు ఉన్నతస్థాయి రాజకీయ నాయకులా అని ప్రశ్నించారు. తానుప్రసంగిస్తున్నపుడు వినకుండా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తర్వాత కార్యకర్తలనుంచి లేచి వచ్చిన స్థానికనాయకులు వేదికపై మంత్రికి నచ్చచెప్పి మళీన లమైక్ ఇచ్చారు. అయినా కూడా మంత్రి తన అసహనం వీడలేదు.







# హిజాబ్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌లో హోరెత్తిన నిరసనలు

**టెహ్రాన్, అక్టోబరు 16:** హిజబ్ వ్యతిరేక ఆందోళనలతో ఇరాన్‌నేల ఉద్రిక్తంగా మారింది. ఇరాన్‌వ్యాప్తంగా ప్రభుత్వం ఇంటర్నెట్‌సేవలునిలిపింపసింది. 22ఏళ్లకుర్దిష్ మహిళ మహసా అమీ మరణంతోమొదలైన నిరసనలు తీవ్రస్థాయికిచేరాయి. ఐదువారాలనుంచి ప్రజానిరసనలు కొనసాగుతున్నాయి. నిరసనకారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా వెనక్కి తగ్గడంలేదు. అమీని అదుపులోకి తీసుకున్న పోలీసులు తీవ్రంగా కొట్టి హింసిచ్చడంవల్లే మృతిచెందిందనిప్రజలు రోడ్డెక్కారు. హిజబ్‌ను మంటల్లోవేస్తూ కాలుస్తున్నారు. మహిళలు తమ జట్టుకత్తిరించుకుని నిరసనలు తెలుపుతున్నారు. తుపాకులు, ట్యాంకులు, బాణాసంచా ముల్లాహ్‌లు తప్పుకోవాలి అంటూ టెహ్రాన్‌లోని షరియతి టెక్నికల్ అండ్ ఒకేషనల్‌కళాశాలవద్ద హిజబ్‌ధరించకుండా అమ్మాయిలుచేస్తున్న నిరసన విడియోలో వైరల్ అవుతోంది. మతపెద్దల్లారా అక్కడినుంచి వెళ్లిపోండి అంటూ నిరసనమహిళలు నినాదాలుచేసారు. పశ్చిమటెహ్రాన్ హామేదాన్‌నగరంలోని ప్రముఖ ప్రాంతం రౌండ్ అబౌట్‌సమీపంలో అనేకమంది నిరసనకారులు చప్పట్లు కొడుతూ ఈలలు వేస్తూ భద్రతా దళాలపై తమచేతుల్లో ఉన్న వస్తువులను విసిరారు. వాయవ్య ఇరాన్‌నగరం అర్దబిల్‌లోనూ నిరసనలు మిన్నంటాయి. కుర్దిష్ ప్రావిన్సల్లోని అమినీ సొంతపట్టణం సఖేజ్‌లో కూడా దుకాణదారులు తమ షాపులను మూసివేసి బంద్‌పాటించారు. అలాగే పశ్చిమ అజర్‌బైజార్‌లోని మహాబాద్‌లోకూడా నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# రాష్ట్రంలో చార్‌ధాం తరహా వాతావరణం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఉత్తరాఖండ్‌లోని చార్‌ధాం యాత్ర గురించి అందరికి తెలిసిందే. బద్రీనాథ్, కేదార్‌నాథ్‌తో పాటు అక్కడి ఇతర పుణ్య క్షేత్రా లను సందర్శించేందుకు ఏటా లక్షలాది మంది వెళుతుండడం విదితమే. చార్‌ధాం యాత్రకు వెళ్లిన వారికి అక్కడి అనూహ్య వాతావరణం గురించి కూడా తెలిసే వుం టుంది. ఉదయం పూట కాసేపు ఆకాశం మేఘావృతమై చల్లటి వాతావరణం నెలకొనడం, వెనువెంటనే కారుమబ్బులు కమ్ముకుని నిమిషాల వ్యవధిలో భారీ వర్షం కురవడం, ఆ తరువాత నిమిషాల వ్యవధిలోనే వాతావరణం మారిపోయి ఎండలు కాయడం చార్ ధాంలో నెలకొనే వాతావరణం ప్రత్యేకత. అక్కడ ఆకాశానంటే కొండలు, పాతాళాన్ని తాకేలా వుండే లోయల వల్ల అటువంటి అనూహ్య వాతావరణం ఏర్పడిందని అ ధికారులు చెబుతున్నారు. కట్ చేస్తే ఇప్పుడు తెలంగాణలోని అనేక ప్రాంతాలలో చార్‌ధాం త రహా వావాతరణం నెలకొనడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా గడచిన రెండు నెలలుగా చోటుచేసుకున్న అనూహ్య వాతావరణం శాస్త్రవేత్తలకు సైతం అంతు చిక్కడం లేదు. ఉదయం వేళ సాధారణంగా వుండే వాతావరణం నిమిషాల వ్యవధిలో మారిపోతూ స్వల్ప వ్యవధిలోనే ఐదు నుంచి 10 సెంటీమీటర్ల అంతకు ఎక్కువగానే వర్షం దం చికొడుతుండడంతో కాలనీలతో పాటు రహదారులు జలమయమవుతూ జనజీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. వర్షం ఆగిపోయిన వెంటనే ఎండలు కూడా కాస్తుండడం మరో విశేషం. ఇక రాత్రి వేళలోనూ వున్నట్లుండి భారీ వర్షం కురుస్తుండగా వర్షం ఆగిపోయిన తరువాత వాతావరణం మామూలుగా మారుతూ ఆకాశంలో చుక్కలు క నిపిస్తున్నాయి. వీటికి తోడుగా రాష్ట్రంలోని పలుచోట్ల క్యుమలోనింబస్ ప్రభావంతో గంటల తరబడి ఏకధాటిగా కుండపోత వర్షం కురుస్తుండడం వాతావరణ శాఖ అధి కారులకు సైతం అంతు చిక్కడం లేదు.

గ్లోబల్ వార్మింగ్ కారణంగా వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఓవైపు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఇంకొన్ని దేశాల్లో తీవ్రమైన కరువు, అనావృష్టి సంభవిం చడం పరిపాటిగా మారడం తెలిసిందే. పదేళ్లుగా ఇది అనేక దేశాలను హడలెత్తిస్తుం డడం విదితమే. భారత్‌లోనూ దీని ప్రభావం కొన్నేళ్లుగా చూపుతుండడం ఆందోళన క లిగించే పరిణామంగా శాస్త్రవేత్తలు అంటున్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రభావం వల్లే భారత్‌లోని ముంబాయి సహా పలు నగరాలలో రుతుపవనాల సమయంలో భారీ నుం చి అతి భారీ వర్షాలు కురుస్తుండడం ఇందుకు సంకేతంగా వారు ఉదహరిస్తున్నారు. అయితే ఈ జాబితాలో తెలంగాణ కూడా చేరిపోయింది. ఈ ఏడాది అమెరికా యూ రప్, ఆఫ్రికా దేశాలు తీవ్ర కరువుతో అల్లాడుతుండగా ఆసియా, ఆస్ట్రేలియా దేశాలలో విపరీతమైన వానలు పడుతూ అనేక ప్రాంతాలు అతలాకుతలం అవుతుండడం చూస్తూనే వున్నాం. రెండేళ్ల క్రితం ఒక్క హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ సహా కొన్నిచోట్ల 20 నుంచి 30 సెంటీమీటర్ల వానలు పడడం తెలిసిందే. దీనివల్ల ఎన్నో కాలనీలు నెలల తరబడి నీట మునగడం చూశాం.. జల్‌పల్లి, జీడిమెట్ల తదితర ప్రాంతాలలో చెరువుల దిగువన వున్న

> **ఆకస్మికంగా కారుమబ్బులు, నిమిషాల వ్యవధిలో భారీ వర్షాలు, వెంటనే ఎండలు**

కొన్ని కాలనీలు ఏళ్ల తరబడి నీటిలోనే వుండడం విశేషం. ఇక ఈ ఏడాది వానాకాలం మొదట్లో సాధారణ వర్షాలు మాత్రమే కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే వారి అంచనాలు తల కిందులు అ యి మొదట్లో మామూలుగానే వర్షాలు కురిసినా జూలై నెలాఖరు నుంచి వానలు దంచి కొడుతున్నాయి. ఈ వానలు మామూలుగా వుండడం లేదు. గంటల వ్యవధిలోనే ఆకాశానికి పెద్ద బొక్క పడిందా...? క్లౌడ్ బస్ట్ (మేఘాల విచ్ఛిన్నం) జరిగిందా...? అన్నట్లుగా కుంభ వృష్టి కురుస్తోంది. క్లౌడ్ బస్ట్ వల్ల హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, మేఘాలయ రాష్ట్రాలలో గంట నుంచి గంటన్నర, రెండు గంటల వ్యవధిలో ఒకే ప్రాంతంలో 50 నుంచి వంద సెంటీమీటర్ల వర్షం పడుతుంది. దీంతో అప్పటి వరకు మామూలుగా వుండే ఆయా ప్రాంతాలు స్వల్ప వ్యవధిలో నదులను తలపించే విధంగా వరదనీరు ప్రవహిస్తూ ఊళ్లకు, ఊళ్లను ముంచెత్తుతాయి. ఉమ్మడి ఎపిలో 2010లో ఒకసారి కర్నూలుతో పాటు కర్నాటకలోని కొన్నిచోట్ల ఇలాగే జరగడంతో వానలు భారీగా పడి శ్రీశైలం ప్రాజెక్టు వరదగేట్లను దాటి పది అడుగుల పై నుంచి వరదనీరు వెళ్లడం అప్పట్లో సంచలనం రేపింది. ఇక తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ సహా పలు పట్టణాలలో ఈ ఏడాది పలుమార్లు భారీ నుంచి అతిభారీ వ ర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్థం చేశాయి. వర్షాకాలంలో వానలు పడడం మామూలే అయినా మరీ ఇంతలా కురవడం ఇటీవల కాలంలో ఎప్పుడూ జరగలేదని చెప్పాలి. ఇక వానలు దంచికొట్టేందుకు అరగంట నుంచి గంట వరకు ఎండ తీవ్రత ఎక్కువగా వుంటోంది. గడచిన వారం రోజులుగా తెలంగాణలోని పలుచోట్ల ఇదే తరహాలో వానలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్‌లో శనివారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. వానల విషయం ఇలావుంటే రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో చార్‌ధాం తర హా వాతావరణం నెలకొనడం చెప్పుకోదగ్గం అంశం. ఆకాశంలో ఓవైపు కారుమబ్బులు నెలకొనగా ఇంకోవైపు నీలాకాశం కనబడుతోంది. మబ్బులు సైతం వేగంగా ముం దుకు సాగుతున్న తీరు చార్‌ధాంలోని వాతావరణాన్ని తలపించేలా వుందని అక్కడికి వెళ్లివచ్చిన యాత్రికులతో పాటు శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ తరహా వాతావరణ ం రాష్ట్రంలో నెలకొనడం ఇదే తొలిసారిగా శాస్త్రజ్ఞులు అంటున్నారు. సాధారణంగా ఆగస్టు నెల తరువాత ఎండ వేడిమి చాలావరకు తగ్గుతుంది. సెప్టెంబర్ నెల నుంచి పగటిపూట ఉష్ణోగ్రతలు చాలా వరకు తగ్గుతూ చలికాలానికి స్వాగతం పలుకుతుండగా అక్టోబర్ నెల నుంచి ఉష్ణోగ్రతలు మరింత తగ్గి రాత్రి వేళల్లో ఆకాశంలో చంద్రు డు, నక్షత్రాలు స్పష్టంగా కనిపించేలా వాతావరణం వుంటుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కానీ ఈసారి తెలంగాణలో వాతావరణం ఇంతలా అనూహ్యంగా మారడం వెనుక కారణాలు తెలియడం లేదని వారంటున్నారు. కొన్నిసార్లు బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల వాతావరణంలో మార్పులు వున్నా వాయుగుండాలు ఏర్పడని సందర్భాలలోనూ అటువంటి వాతావరణం నెలకొనడం శాస్త్రజ్ఞులకు సైతం అంతుచిక్కడం లేదు. ఇదంతా గ్లోబల్ వార్మింగ్ ప్రభావమేనని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇదంతా ఎలావున్నా తెలంగాణలో చార్‌ధాం తరహా వాతావరణం నెలకొనడం వ్యవసాయంపై ముఖ్యంగా ఉద్యానవన పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికారులంటున్నారు.



బేగంపేట్ ఎయిర్‌పోర్టులో ఆదివారం ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్వాగతం పలుకుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## నేడు హైదరాబాద్‌లో ఒడిశా ఇన్వెస్టర్స్ మీట్

### పాల్గొనేందుకు వచ్చిన సిఎం నవీన్ పట్నాయక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రెండు రోజుల పర్యటన కోసం హైదరాబాద్‌కు వచ్చారు. బేగంపేట్ ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం తరఫున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వాగతం పలికారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగే ఒడిశా ఇన్వెస్టర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఇన్వెస్టర్స్ మీట్‌లో ఐటీ సెక్టార్‌లో పెట్టుబడులపై ఫోకస్ పెడ తా మని ఒడిశా సిఎంఓ ట్వీట్ చేసింది. ఐటీ,విద్యుత్, చేనేత, మైనింగ్, మిషనరీ, ఉక్కు, అల్యూమినియం, ఎంఎస్ ఎంఇ రంగాల్లో పెట్టుబడులపై సిఎం చర్చిస్తారని ఒడిశా మంత్రి ప్రతాప్ తెలిపారు. రాష్ట్రంలోని,ఖనిజ సంపదల నిల్వలు, నిర్మాణాలు చేసే వారికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వివరిస్తారన్నారు. నవంబరు 30 నుంచి డిసెంబర్ 4 వరకు భువనేశ్వర్‌లో ఏర్పాటయ్యే 5 రోజుల మేకిన్ ఒడిశా సదస్సులో పాల్గొనాలని పెట్టుబడిదారులను ఆహ్వానిస్తారని చెప్పారు. మేకిన్ ఒడిశా సదస్సు తర్వాత పారిశ్రామిక రంగం పరుగులు తీస్తుందని వివరించారు.

## ఆర్టీసి డిపోల మూసివేత

- రాణిగంజ్, ముషీరాబాద్ డిపోలపై వేటు
- సిబ్బంది, బస్సులు ఇతర డిపోల్లో సర్దుబాటు
- రాష్ట్రంలో 97 డిపోలకు చేరిన మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) నష్టాల్లో ఉన్న డిపోలను కుదింపు చర్యలకు సంస్థ యాజమాన్యం పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో వాటని మూసివేతకు ఉపక్రమించింది. దశల వారీగా ఇటువంటి డిపోలను మూసివేసి ఇతర డిపోల్లో విలీనం చేయాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ క్రమంలోనే తొలిసారిగా హైదరాబాద్ గ్రేటర్ జోన్ పరిధిలోని రెండు ఆర్టీసీ డిపోలను మూసివేస్తూ సంస్థ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రాణిగంజ్‌లోని రెండు ఆర్టీసీ డిపోలు ఉండగా, వాటిలో ఒక డిపోను మూసివేస్తున్నారు. దాన్ని మిగిలిన రాణిగంజ్ డిపోలో కలుపుతున్నారు. అలాగే ముషీరాబాద్‌లోని రెండు ఆర్టీసీ డిపోలలో మొదటి డిపోను మూసివేసి దాన్ని రెండో డిపోలో కలిపివేస్తున్నారు. మూసివేస్తున్న డిపోల్లో ఇప్పటి వరకూ ఉన్న బస్సులు, సిబ్బందిని ఇతర డిపోల్లో సర్దుబాటు చేయాలని యాజమాన్యం ఆదేశించింది. ఈ రెండు ఆర్టీసీ డిపోల మూసివేత ప్రక్రియను ఈ నెల 17వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో ఇంత వరకూ ఆయా రెండు డిపోల్లో పనిచేస్తున్న సిబ్బందిని వారి సమ్మతితో ఇతర డిపోలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. కాగా ఈ రెండు డిపోల మూసివేతతో రాష్ట్రంలో ఇటువంటి ఆర్టీసీ డిపోల సంఖ్య 96కు చేరుతున్నట్లు సంస్థ అధికవర్గాలు వెల్లడించాయి.

## నిజామాబాద్‌లో ఆర్టీసి బస్సులు ఢీ

### 30 మందికి గాయాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న దుర్ఘటనలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. జిల్లాలోని చిన్నాపూర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం వరంగల్ డిపోకు చెందిన బస్సు రోడ్డుపైనే ఆగిపోవడంతో మరమ్మతుల కోసం డ్రైవర్ బస్సును అక్కడే నిలిపి వుంచాడు. ఇదే సమయంలో నిర్మల్ నుంచి నిజా బామాద్ వైపు వస్తున్న నిజామాబాద్-2 డిపోకు చెందిన బస్సు వేగంగా వచ్చి వరంగల్ డిపోకు చెందిన బస్సును వెనుక నుంచి ఢీకొనగా నిజా మాబాద్ బస్సులోని 30 మంది గాయపడ్డారు. వీరిలో 12 మందికి తీవ్రంగా గాయలయ్యాయి. ఈ బస్సులో మొత్తం 44 మంది ప్రయాణీకులున్నారు. వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారికి అక్కడ వైద్య సేవలం దించారు. ప్రమాదంలో నిజామాబాద్-2 డిపో బస్సు ముందు భాగం తీవ్రం గా దెబ్బతిని నుజ్జయ్యింది. ఘటనకు కారణమైన నిజామాబాద్ డిపో బస్సు డ్రైవర్‌పై ప్రయాణీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఆగివున్న వరంగల్ డిపో బస్సులో ప్రయాణీకులు లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు చెబుతున్నారు.



కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కాకతీయ వర్సిటీ విసి తాటికొండ రమేశ్, డా. శంకరనారాయణ, వి. రవికుమార్ తదితరులు

## ఉపాధ్యాయులకు జాతీయస్థాయి అవార్డులు గర్వకారణం

### కాకతీయ వర్సిటీ విసి తాటికొండ రమేశ్
### 'నేనెరిగిన శంకరనారాయణ' గ్రంథావిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** భారతదేశానికి గర్వకారణమైన వ్యక్తి దివంగత రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను జాతీయ అవార్డులతో సత్కరించడం గొప్ప విషయమని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేశ్ అన్నారు. దివ్యాంగులకు స్ఫూర్తి అయిన వెనిశెట్టి రవి కుమార్ అధ్యక్షతన ఈ కార్య క్రమం నిర్వహించారు. వెనిశెట్టి రవికుమార్ హాస్యబ్రహ్మ శంకరనారాయణపై రచించిన 'నేనెరిగిన శంకరనారాయణ' అనే గ్రంథాన్ని ఉప కులపతి, ఇతర అతిథులు కలిసి ఆవిష్కరించారు. శంకర్‌నారాయణ హాస్యబ్రహ్మగా పేరు గాంచారని, అనేక దేశాల్లో తెలుగువారిని తన హాస్యంతో రంజింపచేశారని తెలిపారు. ఆదివారం ఉదయం వెనిశెట్టి జగదీశ్వరయ్య మెమోరియల్ సేవా సమితి నిర్వహించిన కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఎపి, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన ఉపాధ్యా యులకు అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందజేశారు. ఆచార్య తాటికొండ రమేశ్ మాట్లాడుతూ జాతీయస్థాయి అవార్డు పొందిన అధ్యాపకులకు మరింత బాధ్యత పెంచుతుందని తెలిపారు. శంకరనారాయణ హాస్య చలోక్తులు విసిరారు. అవార్డులు వచ్చిన వారిలో కర్ణాటక నుంచి ఆర్ఎస్ ఉషారాణి, రవిచందర్‌రెడ్డి, తమిళనాడు నుంచి ఎస్.యజ్ఞశేఖర్, కేరళ నుంచి వీరన్‌కుట్టి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోగల చందర్, ఆచార్య విజయ లక్ష్మి, ఎం.సత్యనారాయణ, వీ.రవీందర్, ఎస్. రాజయ్య, పి.లలితారాణి, ఆచార్య ఉషారాణి, ఈశ్వరయ్య, శ్రీనివాస్, శరత్‌కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## వేదపండితుల సంభావన పెంచేందుకు కృషి

- టిటిడి బోర్డు ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** అధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని సుప్రీంకోర్టు గౌరవ న్యాయమూర్తి పమిడిఘంటం శ్రీనర సింహా చెప్పారు. వేదశాస్త్ర పరిషత్తును అభివృద్ధి చేయాలని సూచించారు. శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి వేద శాస్త్ర పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం సాయం త్రం లిబర్టీ వద్దగల టిటిడి తిరునిలయంలో పరిషత్తు ఛైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి స్వర్గీయ బ్రహ్మశ్రీ జస్టిస్ పమిడిఘంటం కోదండరామయ్య 96వ జయంత్యుత్సవం సందర్భంగా జరిగిన 'వేదశాస్త్రవిద్య వత్సభ'లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేద పండితుల సంభావన పెంచేందుకు వచ్చే టిటిడి బోర్డు సమావేశంలో చర్చించి తగు నిర్ణయిం తీసుకుంటామని చెప్పారు. వేదా లను, వేదశాస్త్ర పరిషత్తులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వేద పండితులు ఉత్సహంగా పనిచేయాలని వారు అలా పనిచేయడానికి ఎంచేయాలో తెలియజేయాలని కోరారు. పరిషత్తు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రైవేటు వేద పాఠశాలల కూడా ఉన్నాయని వాటికి కూడా ప్రోత్సహాలు ఇవ్వడానికి ముందుకు వస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనరసింహాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సలక్షణ ఘనపాఠి డా.విష్ణుభట్ల సుబ్రహ్మణ్యాశాస్త్రి అధ్యక్షత వహించగా పరిషత్తు కార్యదర్శి డా.శ్రీరాం మొక్కపాటి, ప్రతినిధి పి.వెంకటరమణ, టిటిడి అధికారి జగన్ మోహనా చారి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వై.వి.సుబ్బారెడ్డి పంచగవ్వ ఉత్పత్తుల విక్రయిం గురించి జగన్ మోహనాచారిని అడిగి తెలుసుకున్నారు.



శ్రీనరసింహాను సత్కరిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి

## 'కోటా'ను మించిన నటుడు సిఎం కెసిఆర్

- బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ ఆత్మగౌరవానికి, కల్వకుంట్ల కుటుంబానికి మద్యేనని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఎర్రవెల్లిలో 100 ఇళ్లు నిర్మించి ఎనిమిదేళ్లుగా అవే చూపిస్తున్నారని టిఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారన్నారు. మునుగోడు ఉప ఎన్నిక కోసమే ఎస్టీల రిజర్వేషన్ పెంచారని విమర్శించారు.సిఎం కెసిఆర్‌కు ఇంత ఆస్తి ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పేరుతో ఓట్లు దండుకుంటున్నారన్నారని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ కోటా శ్రీనివాస్‌ను మించిన నటుడు అన్నారు.



## హుస్నాబాద్ అమరుల స్తూపాన్ని పునర్నిర్మించాలి

- భారత కార్మిక సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్‌షావలి, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్‌నాయక్

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** రైతాంగ సాయుధ పోరాటాలకు అనుగు ణంగా పోరాటవీరులను తుదముట్టించి పోరును అణిచివేసేందుకు సాగిన యుద్ధంలో నేలకొరిగిన అమరుల వీరుల చిహ్నంగా హుస్నాబాద్‌లో నెలకొల్పిన భారీ అమరవీరుల స్తూపాన్ని 1991 ప్రాంతంలో నేలకొరిగేలా చేసిన ప్రభుత్వం ప్రస్తుతం హుస్నాబాద్ అమరులవీరుల స్తూపాన్ని పునర్‌నిర్మిం చాలని భారత కార్మిక సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్‌షావళి, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బానోతు సంతోష్‌నాయక్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సమవేశం అనంతరం విడుదల చేసిన ప్రకటన నేపధ్యంలో హుస్నాబాద్ పట్టణంలని ఓ రహస్య ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసి చంద్రపుల్లారెడ్డి 38వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సమావేశాలను విజయవంల చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సిపిఐ (ఎంఎల్) ప్రతిఘటన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోతు సంతోష్‌నాయక్ వివరించారు. భూమి కోసం భుక్తి కోసం సమాజస్థాపనకై పోరాటలు చేసి వరంగల్ జిల్లాలోని అటవీప్రాంతంలో ఎదురుకాల్పుల్లో అమరులైన చర్మణ, కృష్ణ ఖమ్మం జిల్లా గుండాల మండలం మణుగూరు గుప్పరాయి అడవుల్లో అసువులు బాసిన అమరులు శంకర్,,భూపతి, పద్మక్క,పూలక్క,కామ్రేడ్ కర్మన సురేష్,మోజెప్‌ల ఆశయసాధన కోస ం వారు ఇచ్చిన చైతన్యస్ఫూర్తితో పోరును కొనసాగిస్తామని సంతోష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ఇల్లందులో జరిగే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతిసభకు వందలాదిమంది తరలిరావాలని సంతోష్‌నాయక్ పిలుపునిచ్చారు.అనంతరం కేంద్రకమిటీ కార్యదర్శి షేక్‌షావళి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజ్వామిక అమానుష కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు.ప్రజలు సంఘటితంగా ఏకమై ఉద్యమించాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. సిపిఐ (ఎంఎల్)ప్రతిఘన ఆధ్వర్యంలో నవంబరు 1నుండి 30వరకు గ్రామగ్రామాన స్థానిక అమరుల సంస్మరణ సభలు,సమావేశాను నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తూ పోరుబాటకు నడిపించాలని వారు పిలుపునిచ్చారు. కామ్రేడ్ అమరుడు చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో మూడు లక్షల ఎకరాల అటవీభూములు భూస్వా ములకు సంబంధించిన భూములను ఆక్రమించుకుని పంచిన చరిత్ర ప్రతిఘటన పార్టీకి ఉందని గుర్తు చేశారు.

## నవంబరు 4 నుంచి వరంగల్‌లో
# పిడిఎస్‌యు రాష్ట్ర 3వ మహాసభలు





వాల్‌పోస్టర్‌ను పిడబ్ల్యు జాతీయ కన్వీనర్ ఆవిష్కరిస్తున్న వి.సంధ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర 3వ మహాసభలు నవంబరు 4, 5, 6 తేదీలలో వరంగల్ నగరంలో జరుగుతాయని సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పిఒడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య ఈ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. 48 సంవత్సరాలు చరిత్ర కలిగిన పిడిఎస్‌యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 19 మహాసభలు పూర్తి చేసుకుని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3వ మహాసభలను నిర్వహించుకోవడం అభినందనీ యమ న్నారు. ఈ సభలు విజయవంతం కావాలని కాంక్షిస్తూ విద్యార్థుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, ఈ తీరును ఎండగంటేందుకు ఈ మహాసభలలో విద్యార్థుల ఉద్యమ కార్యాచరణ ఉండాలని పిలుపునిచ్చారు. అందరికి సమానమైన విద్య విధానం అమలు కోసం జార్జి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీవారి పోరాట స్ఫూర్తితో సమరశీల పోరాటాలను నిర్వహించాలని. విద్య కాషాయికరణ, మనువాద భావజాలాన్ని పెంచి పోషించే నూతన విద్యావిధానాన్ని 2020 వ్యతిరేకించాలని ఆమె విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. డా.కొండా నాగేశ్వర్‌రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సమున్నత మాట్లాడుతూ ఈ దేశ సంపద సృష్టిలో ప్రధాన మైన శ్రామిక వర్గాలకు ఆదివాసీలకు, మూల వాసులకు దోపిడీకి గురవుతున్న అట్టడుగు వర్గాలకు విద్యను అందకుండా చేయడం ద్వారా బ్రాహ్మణీయ జ్ఞానతంలో కూడిన దేశంగా తయారుచేయడమే లక్ష్యంగా పెట్టుకుని నూతన విద్యావిధానం పేరుతో నేడు కే ంద్ర ప్రభుత్వం ముందుకు వస్తున్నదని ఆరోపించారు. దేశంలో లౌకిక ప్రజాతంత్ర విద్య కావాలని పిడిఎస్‌యు గత 48 సంవత్సరాలుగా పోరాడుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రియాజ్, కె.గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పిఎం కిసాన్ పెట్టుబడి సాయం విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్మును సోమవారం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. దేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళనల్ 2022 సదస్సును సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ఈ వేదికగా ప్రధాన మంత్రి మోదీ 12వ విడత కిసాన్ సమ్మాన్ నిధులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. ఈ పథకం కింద రైతాంగానికి ఏడాదికి 6 వేల రూపాయల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. ఇందుకు గాను విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా 6 వేల రూపాయలను విడుదల చేస్తోంది. ఇప్పటి వరకూ పిఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద 11 విడతలుగా నిధులు విడుదల చేసింది.

## రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని ఖమ్మం, జమ్మికుంట, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పత్తి కొనుగోలు జరుగుతున్నాయి. ఆయా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో క్వింటాలుకు 8,200 రూపాయల నుండి 8,500 రూపాయల వరకూ ధర పలుకుతున్నాయి. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు 6,300 రూపాయలుగా ఉంది. కానీ ఈ ఏడాది బహిరంగ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు ఉన్నాయి. దీంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోళ్ల అవసరం లేకుండా పోయింది. వ్యాపారులే పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలు క్రమంగా మరింత పెరగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి రెండు, మూడు సంవత్సరాలుగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధర పెరుగుతో తోంది. దానికి తోడు ఈ ఏడాది భారీ వర్షాలు, తెగుళ్ల కారణంగా దిగుబడి చాలా మేరకు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో పత్తి ధరలో పెరుగుదల చోటు చేసుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోపక్క పత్తిలో తేమ 8 శతం పెరిగే కోత విధిస్తామని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. ఇటీవల కాలం వరుసగా వర్షాలు కురియడంతో పత్తితో తేమ శాతం 20 వరకూ ఉంటుందని రైతులు అంటున్నారు. సహజంగా వచ్చే తేమను తగ్గించాలంటే పత్తిని ఆరబెట్టాల్సి ఉంటుంది. అసలు ఆరబెట్టేందుకు వీలు లేకుండా తరచూ వర్షాలు కురుస్తూనే ఉంటున్నాయి. దీంతో రైతాంగంలో మద్దతు ధరల విషయంలో ఆందోళన వ్యక్తమవుతోంది.



శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో మూట్‌కోర్టు పోటీల్లో విజేతలుగా రాణించిన వారికి బహుమతిని అందజేసిన హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ పి.మాధవిదేవి, చిత్రంలో నల్సార్ రిజిస్ట్రార్, ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ పి.బాలకిష్టారెడ్డి తదితరులు

## నల్సార్‌లో జరిగిన మూట్ కోర్టు పోటీలు

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.మాధవిదేవి

**శామీర్‌పేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:** శామీర్‌పేటలోని నల్సార్‌లో 15వ నల్సార్ జస్టిస్ బోధ్ రాజ్ సావని మెమోరియల్ మూట్ కోర్టు పోటీలు మూడు రోజుల పాటు జరిగాయి. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఈ మూట్ కోర్టు పోటీల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ నెల 14నుంచి 16వ తేదీ వరకు నల్సార్ లా యూనివర్సిటీలో మూట్‌కోర్టు పోటీలు జరిగాయి. ఈ మూట్ కోర్టు పోటీల ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.మాదవిదేవి ముఖ్య అథితిగా పాల్గొని విజేతలకు బహుమతులను షీల్డ్‌లను అందజేశారు. న్యాయవిద్యను అభ్యసిస్తూ మూట్‌కోర్టు పోటీల్లో పాల్గొన్న న్యాయ విద్యార్థులను ఆమె అభినందించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.మాదవిదేవి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో, న్యాయరంగంలో విద్యార్థులు రాణించాలని, సమాజాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. నల్సార్ లా యూనివర్సిటీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. న్యాయవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆమె ప్రోత్సహించారు. నల్సార్ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ పి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ మూట్‌కోర్టు పోటీలలో పాల్గొన్న టీమ్‌ల విద్యార్థులను అభినందించారు. నల్సార్‌లో మూడు రోజుల పాటు జరిగిన జస్టిస్ బిఆర్ సావని మెమోరియల్ మూట్ కోర్టు పోటీలు విద్యార్థులు ఉత్సాహంగ జరుపుకోవటం జరిగిందని నిర్వహించిన కమిటీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నల్సార్ ప్రొఫెసర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశాలో 57 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ



**భువనేశ్వర్, అక్టోబరు 16 :** దీపావళి సందర్భంగా ఒడిషా ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. 57 వేలమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించనున్నట్లు ప్రకటించింది. వారంతా ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రభుత్వరంగ సంస్థల్లో పని చేస్తున్నవారు. తన 76వ పుట్టినరోజు సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఇకపై కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేపట్టబోమన్నారు. ప్రస్తుతం ఉన్నవారిని క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు. దీనిపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆదివారమే నోటిఫికేషన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. తాజా నిర్ణయంతో ఆ రాష్ట్ర ప్రహభుత్వంపై రూ.1300 కోట్ల అదనపు భారం పడనున్నదని నవీన్ పట్నాయక్ తెలిపారు.

# బిఆర్ఎస్ దేశవ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతుంది!

## ఆజ్మీర్ దర్గాలో టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) దేశ వ్యాప్తంగా విశేష ప్రజాధరణ పొందుతుందని టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు అన్నారు. ఆదివారం ఆర్‌టిఐ కమిషన్ మహ్మద్ అమీర్‌తో కలిసి హైదరాబాద్ ముస్లిం మత పెద్దతు అందజేసిన చాదర్‌ను దర్గాలో సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ పార్టీగా బిఆర్ఎస్ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బలోపేతమైన రాజకీయంగా కెసిఆర్ ఆశయం, ఆకాంక్షలు వందశాతం ఫలించాలని అల్లాను వేడుకున్నారు. ఇందుకోసం ఆయనకు ఆయురారోగ్యాలు, శక్తియుక్తులు ఇవ్వాలని బాలమల్లు నాయకత్వంలో అజ్మీర్‌కు వెళ్లిన టిఆర్ఎస్ నేతల బృందం ప్రత్యేక ప్రార్ధనలు చేసింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మీర్‌పేట కార్పొరేటర్ ఎం.పవన్, చంద్రశేఖర్, సమీభాయ, ముతహార్ షరీఫ్,ఇతర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అన్ని ప్రాంతాల, అన్ని వర్గాల ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో దారుణంగా విఫలమైందని బాలమల్లు అన్నారు. బిజెపి, మోడి నాయకత్వంలో కేంద్ర సర్కారు ప్రజా వ్యతిరేక, దేశ విచ్ఛినకర విధానాల ఫలితంగా నేడు దేశంఎన్నడూ లేని విధంగా ఆర్థిక, ఇతర అన్ని రంగాల్లో తిరోగమనిదిశలో కూరుకుపోయి ప్రజల గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి దుష్ట ఆగడాలను అంతం చేయడానికి టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ పార్టీగా ఏర్పాటు చేసి దేశ ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చడానికి కెసిఆర్ కంకణం కట్టుకున్నారని అన్నారు. అన్నిం పెట్టే రైతులకు సాగునీరు,ఉచిత కరెంటు, ప్రజలందరికి రక్షిత మంచినీరు, అన్ని ప్రాంతాల సమ్ర అభివృద్ధి, కుల, మతాలకతీతామైన సుపరిపాలన లక్ష్యంగా రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ దేశ వ్యాప్తంగా ప్రజల ఆధరణతో ప్రభంజన సృష్టిస్తుందన్నారు. తెలంగాణ మోడల్‌గా కెసిఆర్ నాయకత్వంలో ప్రగతిశీల నయా భారత్ ఆవిష్కారం కావడం తథ్యమని బాలమల్లు అన్నారు.

# రష్యాలో సొంత సైనికులపైనే కాల్పులు

## 11 మంది మృతి

**మాస్కో, అక్టోబరు 16 :** ఇద్దరు రష్యా వాలంటీర్ సైనికులు తమ సొంత సైనికులపైనే కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 11మంది రష్యా సైనికులు మృతి చెందారు. మరో 15మంది గాయపడ్డారు. ఉక్రెయిన్ సరిహద్దులోని బెల్గోరోడ్ ప్రాంతం (రష్యా నైరుతి ప్రాంతం)లో శనివారం ఈ కాల్పుల ఘటన జరిగిందని రష్యా రక్షణశాఖ వెల్లడించింది. రష్యా సైనికులు జరిపిన ఎదురుకాల్పుల్లో ఆ ఇద్దరు వాలంటీర్ సైనికులు చనిపోయారు. వారిద్దరూ ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఓ దేశానికి చెందినవారిగా అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం కోసం సైన్యంలో వాలంటీర్లుగా చేరినవారి కోసం శిక్షణ ఇస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. దీనిని ఉగ్రదాడిగా రష్యా వర్ణించింది. రష్యా సైన్యంపై ప్రతీకారం కోసమే వారిద్దరూ వాలంటీర్లుగా చేరినట్లు భావిస్తున్నారు.



# వచ్చే ఎన్నికల్లో ఎపి నుంచి పోటీ

## లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ

**విజయవాడ,అక్టోబరు16.ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక స్పష్టతతో ఉండాలని,తికమకలు చేస్తే ఇబ్బందులు పాలవుతుందని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయ ప్రకాశ్ నారా యణ కీలక వ్యాఖలు చేసారు. రాష్ట్రానికి ఏకైక రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు ముందు చూపులేకుండా ఏపీ ప్రభుత్వం సంక్షేమం పేరటి ఎడాపెడా అప్పులు చేస్తే,చివరికి శ్రీలంక మాదిరిగా మారుతుందన్నారు.సంక్షేమం ఒక్కటే అమలు చేస్తే సరిపోదని, ఆ వంకతో అభివృద్ధిని విస్మరించడం సరికాదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశం పెండింగ్‌లో ఉందని,విభజన హామీలు నేరవేరలేదన్నారు. అందు వలన ఏపీ నుంచి వచ్చే ఎన్నికల్లో లోక్‌సత్తా పోటీ చేస్తోందన్నారు.విజయవాడలో జరిగిన లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమా వేశం ఈ పర్యాయం ఏపీకి ప్రయోజనం కలిగించేం దుకు జెపీ పోటీ చేయాలని ఈ కార్యవర్గం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.లోక్‌సత్తా కలిసి వచ్చే వారితో నూతన రాజకీయ వేదిక నిర్మాణం చేయాలని సమావేశ:లో నిర్ణయించారు.త్వరలో పార్టీ నేతలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించాలని తీర్మానించారు.రాష్ట్ర్టంలో మౌలిక మార్పులకు ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా జయ ప్రకాశ్‌నారాయణ పిలుపునిచ్చారు.ఏపీలో పాలన గాడితప్పిందని,ఈ పరిస్థితి మారాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్ద్థతి.రుణాలు పెరగడంపై జేపీ ఆందోళన వ్యక్తం చేసారు.అప్పు చేసి పప్పుకుడా సరైన పద్ధతి కాద న్నారు.

రేపటి భవవిష్యత్తు కోసం పునాదులు వేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక స్దితిని పణంగా పెట్టి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ముందు చూపులేకుండా ప్రభుత్వం రాజకీయ పార్టీలు వ్యవహరించడం సరికాదన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయని ప్రభుత్వం చెబుతున్నది.



# డిజిటల్ బ్యాంకింగ్‌తోనే సుస్థిర ఆర్థిక వ్యవస్థ

## ● 75 డిబియులను ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ఫోన్‌బ్యాంకింగ్‌నుంచి డిజిటల్ బ్యాంకింగ్‌కు మారడం ద్వారానే భారత్ సుస్థిర ఆర్థిక వ్యవస్థవైపు అడుగులువేసిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 75 బిజిటల్ బ్యాంకింగ్‌యూనిట్లను వర్చువల్‌గాప్రారంభించిన మోడీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2014కు ముందున్న ఫోన్ బ్యాంకింగ్ వ్యవస్థను డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థవైపు మార్చడంవల్ల సుస్థిర ఆర్థిక వ్యవస్థ, పారదర్శక విధానాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో ఫోన్ బ్యాంకింగ్‌ద్వారా సూచనలు వెళుతుండేవని, రుణపరపతికి సంబంధించి నియమనిబంధనలు అన్నీ కూడా ఫోన్‌ద్వారానే జరిగేవన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థకు ఇపుడు ఆర్థికప్రగతి నేరుగా అనుసంధానం అయి ఉందని అన్నారు. సుస్థిరపాలనకు బ్యాంకింగ్ రంగం కీలకంగా మారిందని, మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకింగ్ వ్యవస్థ అనువైనదిగా ఆయన అన్నారు. నేరుగా లబ్ది బదిలీ(డిబిటి)వల్ల లీకేజిలను అరికట్టి పారదర్శకతను పెంచిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటివరకూ 25 లక్షలకోట్ల రూపాయలు డిబిటిద్వారా బదలీచేసిందని, మరోవిడత పిఎం కిసాన్ స్కీం కూడా సోమవారం బదిలీ అవుతుందని అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా లబ్దిబదిలీ ఏడాదికి ఆరువేల రూపాయలు అర్హులైన రైతు కుటుంబాలకు చేరుతుందని,మూడు సమాన వాయిదాల్లో ఈచెల్లింపులు జరుగుతుందన్నారు. ఇక డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ల పరంగా మోడీ మాట్లాడుతూ సమ్మిళిత ఆర్థికవృద్ధి, పౌరులకు బ్యాంకింగ్ సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు దోహదంచేస్తాయన్నారు. కేంద్రబడ్జెట్‌లో ప్రతి పాదించిన విధంగా 75 డిజిటల్ బ్యాంకింగ్‌యూనిట్లను దేశంలోని ఎక్కువ జిల్లాల్లో ఏర్పాటుచేసారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈచర్యలు చేపట్టారు. డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరువ చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటయింది. ప్రభుత్వరంగంలోని 11 బ్యాంకులు, ప్రైవేటురంగంలోని 12 బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు ఈ డిబియులు అమలుచేసాయి. డిబియు ఔట్‌లెట్లద్వారా డిజిటల్ బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. పొదుపుఖాతాప్రారంభించడం, ఖాతా నిల్వ చెకింగ్, పాస్‌బుక్‌ల ప్రింటింగ్; నగదు బదిలీ, ఫిక్సెడ్ డిపాజిట్ పెట్టుబడులు, రుణదరఖాస్తులు, క్రెడిట్; డెబిట్ కార్డులకు దరఖాస్తులు, బిల్, పన్నులచెల్లింపులు వంటివి నిర్వహిస్తాయి. అలాగే సైబర్ సెక్యూరిటీపైనా పూర్తి అవగాహన కల్పించి డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను దేశం నలుమూలలకు తీసుకువెళ్లడమే బ్యాంకింగ్ వ్యవస్థ లక్ష్యమని మోడీ అన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్‌బిఐ గవర్నర్‌శక్తికాంతదాస్ తదితరులున్నారు.

# విశాఖలో టెన్షన్..టెన్షన్



ఆదివారం విశాఖలో పవన్ కల్యాణ్‌కు నోటీసులు అందజేస్తున్న దృశ్యం

## 76 మంది జనసేన నాయకుల అరెస్ట్
## పోలీసుల దిగ్బంధంలో నోవాటెల్
## జన సేనాని పవన్‌కు నోటీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖలో టెన్షన్ వాతావరణం చోటు చేసుచేసుకొంది. విశాఖ విమానాశ్రయం వద్ద మంత్రులు వైసీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో మంత్రులు రోజా, జోగి రమేష్‌లతో పాటు వైవీ సుబ్బారెడ్డిల వాహనాలపై జరిగిన దాడి కేసు లో బాధితుల ఫిర్యాదు మేరకు జనసేన నాయకులను బాధ్యులను చేస్తూ విమానాశ్రయంలోని సీసీటీవి పుటే జ్‌ల ఆధారంగా సెక్షన్307తో పాటుగా సెక్షను 147, 148,149,341,324,325,427,188ఐపీసీ రెడ్ విత్ 34 ఐపీసీ అండ్ సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. **పోలీసులు అరెస్ట్ చేసిన జనసేన నాయకులు వీళ్ళే.** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన విశాఖ పర్యటన ఉద్రిక్తతలకు దారి తీసిన సంగతి తెలిసిందే.. ఎయిర్పోర్ట్ సమీపంలో మంత్రి రోజూపై కొందరు వ్యక్తులు దా డికి ప్రయత్నించారని ఆమె సహా యకుడు దిలీప్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎయిర్పోర్ట్ పీఎస్‌లో కేసు నమోదుచేశారు. లోహపు మూత తగిలి తన తలకు గాయమైన దని ఫిర్యాదులో పేర్కొ న్నారు. 300 మంది జనసేన కార్యకర్తలు దాడికి పాల్పడినట్టు ఫిర్యాదులో ఆరోపిం చారు. ప్రభుత్వ ఆస్తు లను, వాహనాలను ధ్వంసం చేశారని ఎయిర్పోర్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ నాగేశ్వరావు ఫిర్యాదు మేరకు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమో దు చేశారు. ఈ రెండు ఫిర్యాదులకు సంబంధించి 28 జన సేన నాయకులు తమ్మారెడ్డి శివ శంకర్, బొలిశెట్టి సత్య నారాయణ, కోనా తాతారావు, సుం దరపు విజయకుమార్, పంచకర్ల సందీప్, కొల్లూరి రూపా, బొడ్డేపల్లి రఘు, పీతల మూర్తి యాదవ్, పివిఎస్ ఎస్ఎన్ రాజు, పంధారి వెంకట్, లంకా త్రినాద్, బంటు రవి, తాతల్, వీరేందర్, అంగటి శ్రావణ్‌కుమార్, గరకిన రవి, కదవాక్ తరుణ్ కుమార్, చిట్టిపల్లి శ్రీను, బొగ్గి శ్రీనివాస్ పట్నాయక్, తోటకూర మంగ, రాయపురెడ్డి కృష్ణ, గట్టా రామారావు, గుమ్మడి శ్రీరామ్, దాసరి వెం కట సత్య అచ్చుతరావు, రొబ్బ మహేష్, గుండెం రాం బాబు, మంచల శివ, బొగ్గు శ్రీను, రౌత్ ప్రసాద్‌తో పాటు మరో 38 మందిపై కేసులు నమోదు చేశారు. వారందరినీ అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలిం చారు. అరెస్ట్ అయిన వారందరిని వైద్య పరీక్షల అనం తరం న్యాయమూర్తి ఎదుట హాజరపరిచి రిమాండ్‌క తర లిం చనున్నట్టు తెలుస్తుంది. నగర పోలీసులు జన సేన నాయకులపై చట్ట ప్రకారమే చర్యలు తీసుకున్నామని విశాఖ నగర పోలీసులు ప్రకటనలో తెలిపారు. 200 నుంచి 300 మంది వరకు జనసేన నేతుల శనివారం ఎయిర్‌పోర్ట్‌వద్ద గుమిగూడారని, మంత్రి రోజాతో పాటు వైఎస్సార్ పార్టీ నాయకులపై అనుచినత వ్యాఖ్యలు చేసినట్టు తెలిపారు. బారులుగా గుమిగూడిరాళ్లతో, పార్టీ జెండా కర్రలతో, పదునైన ఇనుప వస్తువులతో చంపా లనే ఉద్దేశంతో దాడి చేసిబలమైన గాయాలే చేసినట్టు తెలిపారు.. బారులుగా గుమిగూడి రాళ్లతో, పార్టీ జెండా కర్రలతో, పదునైన ఇనుప వస్తువులతో చంపాలనే ఉద్దే శంతో దాడి చేసి బలమైన గాయాలు చేసినట్టు స్పష్టం చేశారు. ప్రజాశాంతికి భంగం వాట్లిడమే కాకుండా ప్రభు త్వ ఆస్తులు ధ్వంసం కూడా జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలల్లో సెక్షన్ 30 మంది వరకు ప్రయాణికులు నిర్ణీత సమయంలో ఎయిర్ పోర్ట్‌కు చేరు కోలేక విమా నాలు మిస్ చేసుకున్నారని తెలిపారు. బాధ్యులైన జనసేన నయాకులూ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొన్నట్టు పేర్కో న్నారు. నోవాటెల్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బస చేసిన ఫ్లోర్లో శనివారం అర్ధరాత్రి పోలీసులు తఖీకీలు నిర్వహించారు. ఎయి ర్పోర్డ్ దాడి ఘటనలో బాధ్యులైన జనసేన నాయకులను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివారం కూడా నోవాటెల్ హోటల్ చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు.హోటల్‌కి 100 మీటర్ల పరిధిలో జనసంచారం లేకుండాపోలీసులు పహారా కాశారు.

**పవన్‌కళ్యాణ్‌కు నోటీసులు:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. పవన్ కళ్యాణ్ మీడియా సమావేశం నిర్వహిస్తుండగా ఈస్ట్ ఏసిపి హ ర్షితచంద్ర పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి నోటీసులు ఇచ్చా రు. నగరంలోని సెక్షన్ 30 అమల్లో ఉన్నపు ్పడు జనసేన ర్యాలీ నిర్వహించినందుకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# జనసేన నేతల అక్రమ అరెస్టులకు ఖండన

## టిడిపి అధినేత చంద్రబాబు



**మంగళగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** విశాఖలో వైసీపీ ప్రభుత ్వం అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస ్తున్నానని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి వైసీపీ చేస్తున్న కుట్రలు దుర్మార్గమన్నారు.విశాఖ ఎయిర్‌పోర్టు ఘటన పేరుతో పదుల సంఖ్యలో అక్రమంగా అరెస్టు చేసిన జనసేన నాయకుల్ని, కార్యకర్తల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ర్యాలీకి అనుమతి అడిగిన నేతలపై హత్యాహత్నం సెక్షన్‌ల కింద కేసులు పెట్టి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక పార్టీ అధినేత కారులో కూర్చోవాలో..బయటకు వచ్చి అభివాదం చేయాలో కూడా పోలీసులే నిర్ణ యిస్తారా? అని ధ్వజ మెత్తారు. విశాఖలో వైకాపా ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలను చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. పవన్ బస చేస్తున్న హోటల్లో సోదాలు నిర్వహించడం, నాయకులను బెదిరించడం నియంత పాలనకు నిదర్శనమన్నారు.

# రక్తదానం చేస్తే.. గోవిందుని దర్శనం!



## తిరుమల అశ్వినీ ఆస్పత్రిలో టిటిడి సదుపాయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం చేపడుతున్న అనేక సేవా,ధార్మిక కార్యక్రమాలకు దాతలను ప్రోత్సహిస్తూ,వారి నుంచి అవసరమైన విరాళాల నిధులను పలు రకాలుగా సేకరిస్తోంది. పలు పథకాలు,ట్రస్టలలో ఎస్వీ అన్నప్రసాదంట్రస్ట్, గోసంరక్షణ, ఎస్వీప్రాణదానం, సర్వశ్రేయస్సు ట్రస్ట్,ఎస్వీబిసి, శ్రీవాణిట్రస్ట్‌లు ప్రధానంగా ఉన్నాయి. ఈ పథకాలకు భారీగా పెద్ద మొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో స్వామివారి విఐపి బ్రేక్‌దర్శనాలు, గదులు తదితర సౌకర్యాలు కల్పిస్తుంది. ఇదేగాక టిటిడి పరిధిలోని ఆస్పత్రుల్లో రోగులకు అవసరమైన రక్తం అందించేందుకు వీలుగా టిటిడి యాజమాన్యం తిరుమలోని అశ్వినీ ఆస్పత్రిలో రక్తనిధి నిర్వహిస్తూ, రక్తదానం చేసే దాతలను ప్రోత్సహించే దిశగా కృషి చేస్తోంది. ఇందుకు ప్రతిరోజూ 10మంది దాతలకు తక్కువ లేకుండా అశ్వినీ ఆస్పత్రిలో రక్తదానంచేసేలా వీలు కల్పించారు. ఇందుకు తిరుమల,తిరుపతి స్థానికులేగాక భక్తులు కూడా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ,సంపూర్ణ ఆరోగ్యవంతులైతే రక్తదానం చేయవచ్చు. అశ్వినీ ఆస్పత్రిలో రక్తదానం చేసిన దాతలకు అదేరోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం సుపథం మార్గంలో అవకాశం కల్పిస్తోంది. ఇందుకు దాతలు అశ్వినీ ఆస్పత్రికి చేరుకుని తమ రక్తదానం చేయడానికి అర్హులైతే రక్తం సేకరించిన తరువాత వారికి ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా సుపథం మార్గంలో వెంకన్న దర్శనభాగ్యం కల్పిస్తారు. అయితే గతంలో రక్తదానం చేసిన దాతలు 24గంటల్లో స్వామివారి దర్శనానికి వెళ్ళేందుకు వీలుకల్పించేవారు. కొంతకాలంగా అదేరోజు సాయంత్రం లోపు శ్రీవారి దర్శనానికి వెళ్ళాల్సి ఉంది. -రక్తదాతలు అశ్వినీకి 8గంటలకు రావాలి: నేటి పరిస్థితుల్లో అత్యవసర విభాగంలో రోగులకు ప్రాణదానంలో భాగంగా రక్తం అవసరమవుతోంది. రక్తదానం చేసే దాతలను పలు ప్రభుత్వ, ప్రైవేటు రక్తనిధి నిర్వాహకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. తిరుమలలో టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న అశ్వినీ ఆస్పత్రి,తిరుపతిలో కేంద్రీయ వైద్యశాల, స్విమ్స్ ఆస్పత్రి,రుయా ఆస్పత్రుల్లోని రక్తనిధి కేంద్రాలు కూడా ఏడాదిలో రెండుసార్లు ప్రత్యేక రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తం సేకరిస్తారు. ఇలా తిరుమలకు ప్రతిరోజూ 80వేలమంది వరకు భక్తులు వస్తుంటారు. వీరిలో స్థానికులు కూడా ఉంటారు. అయితే రక్తదానం గురించి భక్తులకు అవగాహనతోబాటు ప్రచారం కూడా కల్పించాల్సి ఉంది. తిరుమలలోని అశ్వినీలో రక్తదానం చేయదలచిన భక్తులు, దాతలు ఉదయం 8గంటలకు ఆస్పత్రికి చేరుకుంటే వీరికి అక్కడి వైద్యసిబ్బంది మధ్యాహ్నం 2గంటల వరకు రక్తం సేకరిస్తారు.అంతకుముందు వీరితో ప్రత్యేకంగా వైద్యసిబ్బంది చర్చిస్తారు. దాతలకు బిపి, షుగర్, హెచ్‌బి వంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షల ఫలితాలు వచ్చిన వెంటనే అంగీకారపత్రంతో రక్తం సేకరించుకుంటారు. ఇలా రోజువారీగా ఐదారుమంది దాతలు అశ్వినీలో రక్తదానం చేస్తున్నట్లు ఆస్పత్రి వర్గాల సమాచారం. ఈ కార్యక్రమం మూడు దశాబ్దాలుగా జరుగుతున్నా దీనిపై ఇంకా విస్తృతస్థాయి ప్రచారం చేస్తే మరింతమంది దాతలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# మెక్సికో బార్‌లో కాల్పులు

## 12 మంది మృతి



**మెక్సికో సిటీ, అక్టోబరు 16:** గుర్తు తెలియని కొందరు దుండగులు బారులోకి చొరబడి విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడిన ఘటన మెక్సికోలో జరిగింది. ఈ ఘటనలో 12మంది చనిపోగా, వారిలో ఆరుగురు మహిళలున్నారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ దారుణ ఘటన సెంట్రల్ మెక్సికోలోని ఇరాప్వాటో నగరంలో శనివారం రాత్రి జరిగింది. గ్వానాజువాటో రాష్ట్రంలో నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో కాల్పుల ఘటన. దుండగుల కోసం భారీగా గాలింపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు కారణాలేంటన్నది ఇంకా తెలియదు. గ్వానాజువాటో ప్రపంచస్థాయి కార్ల తయారీకి హబ్‌గా ఉంది. ఆ ప్రాంతంలో కొన్ని నెలలుగా డ్రగ్స్ ముఠాల మధ్య ఆధిపత్య పోరు జరుగుతోంది. గత నెల 21న గ్వానాజువాటో రాష్ట్రం టారిమోరో పట్టణంలోని ఓ బార్‌లో జరిగిన కాల్పుల ఘటనలో 10మంది మరణించారు. 2018లో అధికారం చేపట్టిన అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపేజ్ దేశంలో ముఠాల మధ్య జరుగుతున్న హింసను కొంతవరకు తగ్గించగలిగారు. కానీ, డ్రగ్స్ ముఠాలను కట్టడి చేయలేకపోయారని పరిశీలకులు చెబుతున్నారు.

# సింగిల్ పర్మిట్ విధానం అమలు చేసేందుకు సానుకూలం

● పాత లారీల గ్రీన్‌టాక్స్ తగ్గింపునకు చర్యలు తీసుకుంటాం

● సిఎస్ సోమేశ్, కమిషనర్‌తో లారీ యజమానుల సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** తెలంగాణ లారీ యజమానుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,అబ్కారీ,క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో లారీ యజమాన్యాల సంఘాల అసోసియేషన్ల అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి,బి.నందారెడ్డి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్,రవాణా శాఖ కమిషనర్ శ్రీనివాసరాజుతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో లారీ యజమానుల సమస్యలు విన్న అధికారులు తెలుగు రాష్ట్రాలలో సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేసేందుకు సానుకూలంగా స్పందించారు. పాత లారీలకు గ్రీన్ టాక్స్ తగ్గింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. లారీలు ఓవర్ లోడ్‌తో నడిపే డ్రైవర్ల లైసెన్స్ సస్పెన్షన్‌ను పూర్తిగా రద్దు చేయాలని లారీ యజమానులు చేసిన విజ్ఞప్తికి సిఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అలాగే గ్రామ పంచాయతీ,మున్సిపల్ పరిధిలో లారీల రవాణా రుసుమును వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు ప్రభుత్వాన్ని కోరారు. లారీ యజమానుల సమస్యల పరిష్కారం విషయమై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. లారీ యజమానుల రాష్ట్ర అసోసియేషన్లు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం పాల్గొంటున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తెలియజేశారు. కెసిఆర్ సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వాన్ని బలపరిచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా వాళ్లు చెప్పారు.

## కార్తి, పిఎస్ మిత్రన్, ప్రిన్స్ పిక్చర్స్
# 'సర్దార్' ట్రైలర్ విడుదల

హీరో కార్తి, అభిమన్యుడు ఫేమ్ దర్శకుడు పిఎస్ మిత్రన్‌ల తాజా చిత్రం 'సర్దార్' బ్రిలియంట్ టీజర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. నిర్మాతలు తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసారు. కార్తిని మారువేషంలో సర్దార్‌గా, పబ్లిసిటీ క్రేజ్ వున్న ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా ద్విపాత్రాభినయంలో పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. సైనిక సమాచారం ఉన్న ఒక సీక్రెట్ ఫైల్ మిస్ అవుతుంది.' రా' సిబిఐతో సహా ప్రతి ఒక్కరూ దాని కోసమే వెదుకుతుంటారు. చివరికి ఆ ఫైల్ ఎవరికి చిక్కింది, అందులో వున్న రహస్యాలు ఏమిటనేవి ఇందులో కథాంశంగా ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. పిఎస్ మిత్రన్ అద్భుత కథనం డివోపీ జార్జ్ సి విలియమ్స్ బ్రిలియంట్ విజువల్స్, జివి ప్రకాష్ కుమార్ అవుట్ స్టాండింగ్ లైవ్ స్కోర్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. కార్తి పాత్ర, అభినయం ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. విభిన్న షేడ్స్ ఉన్న పాత్రను అద్భుతంగా పోషించాడు. రాశిఖన్నా, రజిషా విజయన్, లైలా కూడా ట్రైలర్‌లో కనిపించి అంచనాలు పెంచారు.

ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుండి. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతుంది.

**తారాగణం:** కార్తి, రాశిఖన్నా, చుంకీపాండే, రజిషా విజయన్, లైలా, మునిష్కాంత్, అశ్విన్, యోగ్ జాపి, నిమ్మి, బాలాజీ శక్తివేల్, ఎలవరసు మొదలైనవారు. దర్శకత్వం: పిఎస్ మిత్రన్; నిర్మాత: ఎస్.లక్ష్మణ్‌కుమార్; బ్యానర్లు: ప్రిన్స్ పిక్చర్స్, అన్నపూర్ణ స్టూడియోస్; సంగీతం: జివి ప్రకాష్‌కుమార్; ఎడిటర్: రూబెన్; స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్, ఆర్ట్: కతీర్.






# వైవిధ్యమైన ప్రేమ కథతో 'ఔను నేనింతే!'

ప్రేమకథల్లో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ సత్యవిధుర మూవీస్ 'ఔను నేనింతే' పేరుతో ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. కోడైరెక్టర్‌గా అనేక చిత్రాలకు పనిచేసి, వడ్డే నవీన్‌తో 'అంటీ అంకుల్ నందగోపాల్', సంపూర్ణేష్‌బాబుతో 'బజారు రౌడీ' చిత్రాలకు దర్శకత్వం వహించిన డీవీకే నాగేశ్వరరావు ఈ చిత్రానికి దర్శకుడు. ప్రేమ కోసం ప్రాణాలర్పించే ప్రేమికులను ఇప్పటివరకు చూసాం. దీనికి భిన్నమైన కోణంలో ఈ చిత్రం ఉంటుందని దర్శకుడు డీవీకే నాగేశ్వరరావు తెలిపారు.

జి.విధురచౌదరి, చిర నాగరాజ్ గౌడ్ నిర్మిస్తున్న' ఔను నేనింతే' చిత్రం షూటింగ్ ఇదే నెల 26న హైదరాబాద్‌లో ప్రారంభిస్తారు. ఔను నేనింతేలో సంతోష్, సోనాక్షి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో తనికెళ్ల భరణి, పోసాని కృష్ణమురళి, షాయాజీ షిండే, బ్రహ్మానందం, పృథ్వీ, బాబ్జీ డి, గోరంట్లబాబు, కాదంబరి కిరణ్, ఉత్తేజ్, రాజు, సన, మణిచందన, రజిత, హాసిని, లోరా, గౌతమి, అమ్ములు తదితరులు నటిస్తున్నారు. **సంగీతం:** కిషన్ కవాడియా, ఛాయాగ్రహణం: కల్యాణ్, ఫైట్స్: జాషువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కృష్ణ ఎం; కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: డీవీకె నాగేశ్వర రావు.

## 'ప్రిన్స్' నుంచి 'హూ యామ్ ఐ' లిరికల్ వీడియో విడుదల

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న శివకార్తికేయన్ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ అనుదీప్ కెవి దర్శకత్వంలో' ప్రిన్స్' అక్టోబరు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.


శివకార్తికేయన్ సరసన మారియా ర్యాబోషప్క కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'బింబిలిక్కి పిలాపి", జెస్సికా పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హూ యామ్ ఐ పాటని విడుదల చేశారు. సంగీత సంచలనం ఎస్ తమన్ ఈ పాటని తనదైన స్టయిల్ డ్యాన్స్ నంబర్‌గా ఈ పాటని కంపోజ్ చేశారు. శివకార్తికేయన్ ఈ పాటకు చేసిన డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. డింకర్ కల్వల ఎనర్జిటిక్‌గా పాడగా, 'సరస్వతీ పుత్ర' రామజోగయ్య శాస్త్రి అందించినా సాహిత్యం ఆకట్టుకుంది.

నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్ బాబు, పుస్కూర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్‌గా, ప్రవీణ్ కెఎల్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. అరుణ్ విశ్వ సహ నిర్మాత.

**తారాగణం:** శివకార్తికేయన్, మరియా ర్యాబోషప్క, సత్యరాజ్ తదితరులు.

**సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం:** అనుదీప్ కె.వి, **సంగీతం:** ఎస్ థమన్, **నిర్మాతలు:** సునీల్ నారంగ్, డి.సురేష్ బాబు, పుస్కూర్ రామ్ మోహన్ రావు, బ్యానర్లు: శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్, సమర్పణ: సోనాలి నారంగ్, సంగీతం: ఎస్ థమన్, డివోపి: మనోజ్ పరమహంస, **సహ నిర్మాత:** అరుణ్ విశ్వ, ఎడిటర్: ప్రవీణ్ కెఎల్, ఆర్ట్: నారాయణ రెడ్డి, పిఆర్వో: వంశీ-శేఖర్.



# క్రిమినల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కొత్త చిత్రం

వెర్సటైల్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో ఒక కొత్త చిత్రం చేస్తున్నారు. నిర్మాతలు బాల సుందరం, దినేష్ సుందరం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా క్రిమినల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సత్యదేశ్, డాలీ ధనంజయ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్ట్.

తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌ని ప్రకటించారు నిర్మాతలు. ప్రియా భవానీ శంకర్ ఈ చిత్రంలో ఒక హీరోయిన్‌గా నటించనుంది. ఇది ప్రియా భవానీ శంకర్ తొలి తెలుగు చిత్రం కానుంది. ఇటీవలి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన తీరుతో సహా మరికొన్న తమిళ చిత్రాలలో ఆమె నటించారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌పై ఉన్న వస్తువులను పరిశీలిస్తే, కుట్టు కొలిచే టేప్, కట్టర్ కనిపిస్తున్నాయి. ఇందులో ప్రియా ఫ్యాషన్ డిజైనర్‌గా కనిపించనుంది. ఈ చిత్రంలో మరో హీరోయిన్ కూడా ఉండబోతున్నారు.

ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. చరణ్ రాజ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మణికంఠన్ కృష్ణమాచారి సినిమాటోగ్రాఫర్. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

సత్యదేశ్, ధనంజయ వైవిధ్యమైన పాత్రలతో అలరించి తమకంటూ ఒక మార్క్‌ని సంపాదించుకున్నారు. వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై సహజంగానే ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ నెలకొంది.

ఈ చిత్రానికి సంబంధించిన ఇతర ప్రముఖ నటీనటులను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

తారాగణం: సత్యదేశ్, డాలీ ధనంజయ, సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, అడిషినల్ స్క్రీన్ ప్లే: యువ, నిర్మాతలు: బాల సుందరం, దినేష్ సుందరం, బ్యానర్: ఓల్డ్ టౌన్‌పిక్చర్స్, డివోపి: మణికంఠన్ కృష్ణమాచారి, సంగీతం: చరణ్ రాజ్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్, మీరాఖ్, స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు.



# ఇంద్రాణి టీజర్-టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌లో కూడిన సూపర్ హీరో చిత్రం

ప్రస్తుతం టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రాలకు మంచి డిమాండ్ ఉంది. అలాంటి ఒక వినూత్నమైన టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో రూపొందుతోన్న భారతదేశపు సూపర్ హీరో మూవీ' ఇంద్రాణి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, మేకింగ్ వీడియోకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ హీరో మంచు విష్ణు విడుదల చేశారు. మంచు విష్ణు మాట్లాడుతూ ఇంద్రాణి లాంటి ఒక కొత్త తరం మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న చిత్ర యూనిట్‌కు నా అభినందనలు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్, విఎఫ్ఎక్స్ వర్క్ అత్యుత్తమ నాణ్యతతో ఉండి చక్కగా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ ఎపిసోడ్లను అవి నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లాయి" అన్నారు.

నటుడు శివ బాలాజీ మాట్లాడుతూ' ఇంద్రాణి భుజంపై రోబో చాలా బాగుంది. దాంతోపాటు ఇంద్రాణి, ఇ-మ్యాన్‌లు వాడే సూపర్ పవర్స్ పిల్లలను, పెద్దలను తప్పకుండా ఆకట్టుకుం టాయి" అన్నారు.

చిత్ర దర్శకుడు స్టీఫెన్ పల్లం మాట్లాడుతూ' ఇంద్రాణి మూడు ఎలిగేటర్లతో చేసే ఫైట్స్, షతాఫ్ ఫిగర్‌తో జరిగే యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో ప్రత్యేకంగా నిలుస్తాయి. తక్కువ సమయంలోనే సినిమాకి అద్భుతమైన విజువల్స్ అందించడానికి ఎంతగానో శ్రమిస్తున్న వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ శ్రీకాంత్ కందాల, ఆయన బృందానికి నా కృతజ్ఞతలు" అన్నారు.



యానీయా భరద్వాజ్, ప్రనయిత జిజిన, గరీమా కౌశల్, కభీర్ సింగ్;షతాఫ్ ఫిగర్, సంజయ్ స్వరూప్, అజయ్, సప్తగిరి, మధునందన్, భానుప్రకాష్, సునయన, ధన్‌రాజ్, నాయుడు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. సహ నిర్మాతలు: సుధీర్ వేల్పుల, కెకె రెడ్డి, జైసన్; రచన, దర్శకత్వం, నిర్మాత: స్టీఫెన్ పల్లం; ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: స్టార్లీ పల్లం; ఛాయాగ్రహణం: చరణ్ మాధవనేని; ఎడిటింగ్: రవితేజ కుర్మాణ; ఆర్ట్ డైరెక్టర్: రవి కుమార్ గుర్రం; యాక్షన్ డైరెక్టర్: ప్రేమ్‌సన్; కో డైరెక్టర్: సాయి త్రివేది.

## ఎన్‌బికె 107 టైటిల్ 21న విడుదల

నటసింహ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనిల క్రేజీ ప్రాజెక్ట్ ఎన్‌బికె 107 కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా నుండి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఎన్‌బికె 107 టైటిల్‌ని అక్టోబర్ 21న విడుదల చేయనున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో కొన్ని టైటిల్స్ హల్‌చల్ చేస్తున్నాయి. అయితే మేకర్స్ ఖరారు చేసిన అసలు టైటిల్ ఏంటో మరో అయిదు రోజుల్లో తెలియనుంది. శ్రుతిహాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్ బస్టర్ ఆల్బమ్‌లను అందించిన సంగీత సంచలనం ఎస్ థమన్ ఎన్‌బికె 107కి సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబీ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందించగా, నవీన్ నూలి ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్ లక్ష్మణ్ పనిచేస్తున్నారు. **నటీనటులు:** నందమూరి బాలకృష్ణ, శృతిహాసన్, దునియా విజయ్,వరలక్ష్మి శరత్‌కుమార్, చంద్రిక రవి (స్పెషల్ నెంబర్) తదితరులు. **సాం కేతిక విభాగం:** కథ, స్క్రీన్‌ప్లే, **దర్శకత్వం:** గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, **బ్యానర్ :** మైత్రీ మూవీ మేకర్స్.

## 23న ప్రభాస్ నటించిన 'బిల్లా' 4కె వెర్షన్‌లో రీ రిలీజ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన బిల్లా సినిమా రీ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో అనుష్క నాయికగా, కృష్ణంరాజు ఓ ముఖ్యపాత్రలో నటించారు. గోపీకృష్ణ మూవీస్ పతాకంపై దర్శకుడు మెహర్ రమేశ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఈ నెల 23న 4 కె వెర్షన్‌లో రీరిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగీత దర్శకుడు మణిశర్మ, నిర్మాత నరేంద్ర, కృష్ణంరాజు కుమార్తె ప్రసీద, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, నటులు అలీ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు మెహర్ రమేశ్ మాట్లాడుతూ స్టైలిష్ యాక్షన్ మూవీ చేద్దామన్న ప్రభాస్ కోరిక మేరకే ఈ సినిమా చేశామన్నారు. ఈ సినిమా విషయంలో తాము అనుకున్న దానికన్నా కృష్ణంరాజు ఎక్కువే సపోర్టు చేశారని మెహర్ రమేశ్ తెలిపారు. రెండు హెలికాప్టర్లు అడిగితే నాలుగు తెప్పిద్దాం అనేవారు. అలాగే కొన్ని యాక్షన్ సీన్ల కోసం కార్లు కొని, వాటిని ఈ సినిమా కోసం తగులబెట్టామని రమేశ్ గుర్తు చేశారు. వాస్తవానికి ఈ 4కె షోకి కృష్ణంరాజునే ముఖ్య అతిథి గా పిలిచి ప్రదర్శించాలనుకున్నామని, దురదృష్టవశాత్తూ ఆయన మనకు దూరమయ్యారని రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. హాస్య నటుడు అలీ మాట్లాడుతూ ఈ బిల్లా సినిమాలో తాను నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాడీ, అన్నయ్య కలిసి నటించిన సినిమా కావడంతో తమకెంతో స్పెషల్ అని ప్రసీద అన్నారు. అన్నయ్య పుట్టినరోజైన ఈ నెల 23న ఈ సినిమాను తిరిగి రిలీజ్ చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ఈ సినిమా ద్వారా వచ్చిన కలెక్షన్లను యుకె ఇండియా డయాబెటిక్ ఫుడ్ ఫౌండేషన్‌కు ఇస్తామన్నారు.

# అభ్యాసంతోనే ఆత్మవిశ్వాసం



కొంతమంది పిల్లలు ఏ పని చెప్పినా వెంటనే చేయారు. నా వల్లకాదని తెలుసుగా అని వెళ్లిపోతారు. తనకు ఆ సామర్థ్యం లేదనుకుంటారు. ప్రయత్నిస్తే ఏ పనైనా చేయగలననే ఆత్మవిశ్వాసం చిన్నప్పటి నుంచి చేయించే అభ్యాసంతోనే వస్తుందంటున్నారు నిపుణులు. చిన్నారులు తమలో అంతర్లీనంగా ఉండే ధైర్యం, సామర్థ్యం, నైపుణ్యం వంటివి గుర్తించలేరు. వీటిని బయటకు తీసుకురావడానికి అమ్మానాన్నలే ప్రయత్నించాలి. దీనికోసం వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలి. నువ్వు చేయగలవు. చదవగలవంటూ ఇలా ప్రోత్సాహకరంగా చెబుతూ ఉండాలి. వారు సమర్థులనే నమ్మకాన్ని కలిగించాలి. తను గతంలో పూర్తిచేసిన హోంవర్క్‌ తరగతిలో పొందిన మంచి మార్కులు ప్రసంలు వంటివి గుర్తు చేస్తుండాలి. ఇవన్నీ పిల్లలను తమను తాము నమ్మేలా చేస్తాయి. ఏదైనా వైఫల్యం ఎదురైనప్పుడు.. అది సహజమే, ధైర్యంగా ఉండు, మరోసారి ప్రత్నించి గెలవాలని నవ్వుతూ చెప్పాలి. అది వారిని మానికంగా ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది.

**ప్రతిరోజూ...** సొంతంగా డైరీ రాయడం అలవాటు చేయాలి. ఆ రోజుచదినవి, పొందిన ప్రశంసలు, విమర్శలు వంటివన్నీ అందులో పొందుపరచమని చెప్పాలి. సంతోషాన్చిన సందర్భాల్నీ రాయించాలి. నిద్రపోయే ముందు వాటిని ఓసారి చదవమనాలి. ఆ రోజు పిల్లలకు కలిగిన అనుమానాలను తీర్చాలి. వారి సమస్యలను అడిగి పరిష్కారాన్ని చూపాలి. తన గురించి ప్రత్యేకంగా ఓ పేజీ కేటాయించుకోమని అందులో ఆ రోజు తన మనసుకు అనిపించిన ప్రత్యేతలు, అమ్మానాన్న చూపించిన ప్రేమ, తాను చేసిన తప్పులు వంటివన్నీ రాయమనాలి. బాధ, సంతోషం.. ఏదైనా అందులో నింపమనాలి. అంతేకాదు, ఆ రోజు నేర్చుకున్న కొత్త విషయాన్ని కూడా రాయించాలి. ఇది వారికి ఆ రోజు సంపూర్ణంగా పూర్తయిన అనుభవాన్ని అందిస్తుంది. ప్రశాంతంగా నిద్రపోతారు. మరుసటి రోజుకి మనసులో ఏ ఆందోళన, ఒత్తిడీ లేకుండా నిద్రలేస్తారు. దేనికైనా తాము సమర్థులమనే ఆత్మవిశ్వాసంతో రోజుని ప్రారంభిస్తారు. ❑

# వందలాది మంది గృహిణులకు ఉపాధి..

నేను మాత్రమే ఎదగాలనుకోవడం స్వార్థం.. నాతో పాటు నలుగురూ ఎదగాలనుకోవడం మంచితనం.. ఈ నిస్వార్థ భావనతోనే వందలాది మంది గృహిణులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది ఉత్తరప్రదేశ్‌లోని సురోలీ గ్రామానికి చెందిన పూజా షాహి. చదువు అబ్బక పోయినా.. తన తల్లి స్ఫూర్తితో ప్రాచీన హస్తకళపై ఆసక్తి చూపిన ఆమె. ఈ అభిరుచినే వ్యాపారంగా మార్చుకోవాల నుకుంది. అయితే అదంత సులభం కాలేదు.. ఇటు ఇంటా, అటు సమాజం నుంచి వివక్షను ఎదుర్కొన్నా.. ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేసింది పూజ. ఆ స్వీయ నమ్మకమే ఇప్పుడు ఆమె పేరు దేశవ్యాప్తంగానే కాదు. ప్రపంచానికీ పాకేలా చేసింది. 'ఇంటా, బయటా ప్రోత్సాహం లేకపోయినా.. మన కెరీర్ పట్ల మనకు ఓ స్పష్టత ఉండాలి. కచ్చితంగా విజయం సాధిస్తాం..' అంటూ తోటి మహిళల్లో స్ఫూర్తి నింపుతోన్న పూజ విజయ గాథ తెలుసుకుందాం..

ఉత్తరప్రదేశ్ డియోరియా జిల్లాలోని సురోలీ గ్రామానికి చెందిన పూజా షాహికి చిన్నతనం నుంచి చదువంటే ఇష్టం లేదు. కుటుంబ ఒత్తిడితో ఎలాగోలా ఇంటర్ పూర్తిచేసిన ఆమె.. ఇక పుస్తకాలు పక్కన పెట్టి తన తల్లి చేసే క్రోషే కళపై దృషి పెట్టింది. అమ్మమ్మలు, నాన్నమ్మల కాలం నాటి ప్రాచీన హస్తకళ అయిన ఇందులో క్రోషే హుక్, మ్యాక్రేమ్ అనే దారం సహాయంతో వివిధ వస్తువుల్ని అల్లుతారు. ఇలా క్రమంగా దీనిపై మక్కువ పెంచుకున్న పూజ.. దీన్నే తన కెరీర్‌గా మలచుకోవాలని నిర్ణయించుకుంది. 'ఇంటి పరువు నీ చేతిలో ఉంద'న్నారు ! నిర్ణయమైతే తీసుకుంది కానీ.. దాన్ని ఆచరణలో పెట్టడం ఆమెకు అంత సులభం కాలేదు. ఈ కళలో మెలకువలు నేర్చుకుంటానంటే ఇంట్లో అమ్మానాన్నలే అడ్డుపడ్డారు. 'ఇల్లొదిలి ఎక్కడికో వెళ్తుంది' అని నలుగురూ నాన రకాలుగా మాట్లాడుకున్నారు. అయినా స్వీయ నమ్మకంతో ముందుకు సాగానని చెబుతోంది పూజ. 'మనలోని ఆసక్తుల్ని, ప్రత్యేకతల్ని ఈ లోకం ఎప్పుడూ ఒప్పుకోదు. నాకు చదువుపై ఆసక్తి లేకపోవడంతో క్రోషే కళపై మక్కువ చూపా. మా అమ్మ చేతిలో ఎన్నో క్రోషే వస్తువులు రూపుదిద్దుకున్నాయి. ఆమెను చూస్తూ పెరిగిన నాకు వయసుతో పాటే దీనిపై ఆసక్తి కూడా పెరిగింది. జాగృతి యాత్రా అనే సంస్థ సహకారంతో ఈ కళలో నైపుణ్యాలు మెరుగుపరచు కోవడానికి ముంబయి వెళ్లానంటే నాన్నేమో.. 'మన కుటుంబ పరువు నీ చేతిలోనే ఉందమ్మా!' అంటూ నన్ను నిరుత్సాహపరిచేవారు. అయినా నేను వెనకడుగు వేయ లేదు..' అంటూ చెప్పుకొచ్చిందీ యుపి ఆంత్రప్రెన్యూర్.

**క్రోషేకు కత్తందం...** విమర్శల్ని పక్కన పెట్టి ఈ కళలో మరిన్ని నైపుణ్యాలు కూడగట్టుకున్న పూజ.. తన సృజనాత్మకతతో విభిన్న అలంకరణ వస్తువులు, ఉత్పత్తుల్ని తయారుచేయడం మొదలు పెట్టింది. సాఫ్ట్ టాయిస్ దగ్గర్నుంచి, నగలు, గృహాలంకరణ వస్తువులు, పిల్లల ఉయ్యాలలు, హ్యామక్, సోఫా టివి కవర్లు, మిర్రర్ వాల్ హ్యాంగర్స్, కర్టెన్లు, ఫొటో ఫ్రేమ్స్, బాటిల్ హోల్డర్స్, మ్యాట్ కవర్స్.. ఇలా ఎన్నెన్నో తన చేతిలో రూపుదిద్దుకున్నాయి. మరి, వీటిని అమ్మడం ఎలా అనుకున్న తరుణంలో 'జాగృతియాత్ర' సంస్థ తనకో దారి చూపించిందని చెబుతోంది పూజ. ఈ సంస్థలో మార్కెటింగ్ మెలకువలతోపాటు ఇతర నైపుణ్యాల్ని ఒంటబట్టించుకున్న ఆమె.. 'డియోరియా డిజైన్' పేరుతో తానే సొంతంగా ఓ సంస్థను నెలకొల్పింది.




**వాళ్లకు ఉపాధి కల్పన !** అప్పటికే తన ఉత్పత్తులకు మంచి స్పందన రావడంతో బిజీ అయిపోయిన పూజ.. తన సంస్థ ద్వారా మరికొంతమందికి ఉపాధి కల్పించాలనుకుంది. ఆ సమయంలోనే రోజంతా ఇంటి పనిలో మగ్గిపోయే గృహిణులు ఆమెకు గుర్తొచ్చారు.



ఇలా స్థానికంగా ఎవరెవరున్నారని ఓ చిన్నపాటి సర్వే చేసిన ఆమె.. తొలుత కొంతమంది ఔత్సాహిక మహిళలకు శిక్షణ ఇచ్చి పనిలో పెట్టుకుంది. ఇలా ఇంతింతై అన్నట్లుగా తన ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది.. మరోవైపు తన సంస్థ ద్వారా ఉపాధి పొందే మహిళల సంఖ్యనూ అంతకంతకూ పెంచుకుంటూ పోతోంది పూజ. ప్రస్తుతం సుమారు 350 మంది మహిళలు 100కు పైగా విభిన్న క్రోషే ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. వాటిని దేశవ్యాప్తంగానే కాదు.. ఈ ఉత్పతులకు బాగా డిమాండ్ ఉన్న అమెరికా, జర్మనీ, వంటి దేశాలకూ ఎగుమతి చేస్తోందామె. ఎన్నో విదేశీ సంస్థలు మా ఉత్పత్తుల కోసం మమ్మల్ని సంప్రదించాయి. అందులో పేరున్న వాల్‌మార్ట్ కూడా ఉంది. ఇప్పటికే వేలాది మంది మహిళలు మా వద్ద శిక్షణ పొంది. వివిధ సంస్థల్లో ఉద్యోగం సంపాదించారు. ఇక మా సంస్థ కోసం మరో మూడేళ్లలో పదివేల మంది శాశ్వత మహిళా ఉద్యోగుల్ని నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టు కున్నా..' అంటూ తన ఆశయం గురించి చెప్పుకొచ్చింది పూజ.

**వాళ్లే నాకు తోడయ్యారు...** 2019లో ఓ కంప్యూటర్ ఇంజినీర్‌ను వివాహం చేసుకుంది పూజ. ఆ తర్వాతే తన భర్త, అత్తింటి వారి సహకారంతో తన వ్యాపారం లక్షల ఆర్జన దిశగా దూసుకుపోయిందంటోందామె. 'వివాహం తర్వాత మావారు, అత్తింటివాళ్లు నాకు పూర్తి సహకారం అందించారు. మా అత్తగారు నాకు తల్లి కంటే ఎక్కువ. మంచి స్నేహితురాలుకూడా! ప్రస్తుతం ఆమె నా సంస్థలో భాగస్వామి. ఒకప్పుడు నన్ను ఊసి ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు నాకొస్తున్న పేరు ప్రఖ్యాతులు, గుర్తింపు చూసి.. గర్వపడుతున్నారు. ఆఖరికి మా పుట్టింటి వారితో సహా! చాలా సంతోషంగా ఉంది.. మనపై మనం నమ్మకముంచి.. లక్ష్యం పట్ల ఓ స్పష్టత ఉంటే.. ఎలాంటి కెరీర్‌లోనైనా సరే.. సంగం విజయం సాధించినట్లే!' అంటూ తన మాటలతోనూ నేటి మహిళల్లో స్ఫూర్తి నింపుతోంది పూజ. తన కృషికి గుర్తింపుగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా 'దేవి' పురస్కారం సూతం అందుకుంది. ❑







# అందమైన జుంకీలతోపాటే మ్యాటీలు!


వేడుకల ముస్తాబులో జుంకీలకు మ్యాటీలు, చెంప సరాలు జోడస్తాం. ఇవి చెవితోపాటు ముఖానికీ ప్రత్యేక అందాన్నిస్తాయి. చీరలు, ఓణీలకు సరిగ్గా సరిపోయే ఈ సంప్రదాయ నగలకు కాస్త ఆధునికత అద్దారు. ఇదగో ఇలా జుంకీలకే జోడించి తయారు చేస్తున్నారు. చుడీదార్, క్రాప్‌టాప్, లెహెంగా.. దేనిమీదకైనా ఇట్టే సరిపోతూ బాగున్నాయి కదూ!















# ఈ భాగాలకే సన్‌స్క్రీన్



బయటకు వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం. కానీ.. ఇంట్లో ఉన్నప్పుడూ ఈ శరీర భాగాలకు తప్పనిసరిగా రూసుకోవాలట.

**పెదాలు ..** ముఖానికి సన్‌స్క్రీన్ రాస్తాం. మరి పెదాలలో? ఇవి చర్మం కంటే మృదువైనవి. కాబట్టి వీటికి పోషణ, రక్షణ తప్పనిసరి, ఇందు కోసం ఎన్‌పిఎఫ్ ఉండే లిప్‌బామ్ వాడాలి.

**చెవులు :** సూర్యకాంతి తగిలే ప్రతి శరీర భాగానికి సన్‌స్క్రీన్ రాయాల్సిందే. అందుకే ఇకనుంచీ చెవులకూ రాయండి.

కనురెప్పలు: వృద్ధాప్య ఛాయలు మొదలైన వారిలో గీతలు, ముడతలు కంటి చుట్టే మొదట ప్రారంభమవుతాయి. కాబట్టి కనురెప్పలపైనా లోషన్‌ను ఇక్కడా రాసుకోవాల్సిందే.

**పాదాలు :** సాధారణంగా చాలామంది ఫ్లిప్-ఫ్లాప్స్, సాండిల్స్ వేసుకుంటారు. ఇవి వేసుకున్నా కాబట్టి సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదనుకుంటారు. అయినా తప్పక క్రీమ్ రాయాల్సిందే. ❑

## చెలి చిట్కా



నల్లగా ఉన్న వెండి వస్తువులని కొద్ది శానిటైజర్ వేసి తుడవండి. కొత్తవాటిలా మెరుస్తాయి.

# పాలకూర రైతా



**కావలసిన పదార్థాలు...**

తరిగిన లేత పాలకూర-2 కప్పులు సన్నగా తరిగిన కీరా దోసముక్కలు-1/2 కప్పు, సన్నగా తరిగిన వెల్లుల్లి-1, స్పూను, జీలకర్ర- 1/2 స్పూను, సన్నగా తరిగిన కొత్తిమీర-2 స్పూనులు, సన్న తరిగిన పచ్చిమిర్చి-2 స్పూను, ఉప్పు-తగినంత, నిమ్మరసం-2 స్పూనులు, నూనె-1/2 స్పూను, గిలకొట్టిన పెరుగు - కప్పు.

**తయారు చేసే విధానం:** ముందుగా ఒక పాన్లో నూనె వేడిచేసి దానిలో జీలకర్ర వెల్లుల్లి వెయ్యండి. వెల్లుల్లి వేగిన తరువాత పాలకూర వేసి ఐదు నిమిషాల తరువాత స్టవ్ ఆపి, పాలకూర మిశ్రమం చ్లారనివ్వండి. వేరే గిన్నెలో గిలకొట్టిన పెరుగు తీసుకుని దానికి కీరా ముక్కలు, పచ్చిమిర్చి కొత్తిమీర, నిమ్మ యరసం, ఉప్పు కలపండి. ఇందులో చల్లారిన పాలకూర మిశ్రమం వేసి కలపండి. ఈ పాలకూర రైతాను సలాడ్‌లా కానీ, బిరియానీలో కాని పరాటాలతో కానీతింటే బాగుంటుంది. ❑


# సృష్టికర్త భగవంతుడు

చాలా మంది మేము భగవంతుని పూర్తిగా నమ్మాం. అయినా దేవుడు మా మొర ఆలకించలేదు అంటూ ఉంటారు. అయితే భగవంతుని ఏదైనా కోరడానికి సర్వస్వ శరణాగతి ఎంత తేడా ఉందో తెలిపే ఉదాహరణ మనకు రామాయణంలో ఒకటి కనపడుతుంది. సీతమ్మ వారిని వెదుకుతూ వచ్చిన రామలక్ష్మణులకు హనుమ సుగ్రీవులు తారసపడటం వారి మైత్రి తర్వాత వాలి వధ గురించి చర్చకు వస్తుంది. ఈ సందర్భంలో సుగ్రీవుడికి రాముని మీద నమ్మకంలేక రెండు పరీక్షలు పెడతాడు. ఒకటి వాలి వధించిన దుందుభి కళేబరాన్ని కొంతదూరం అవతల పడేలా తన్నమనడం, రాముడు ఇది చేసినా, పూర్తిగా సుగ్రీవుడు వాలి రోజు కదిల్చే ఏడు సాల వృక్షాలలో కనీసం ఒకదానినైన కొట్టమంటాడు. రాముడు ఒకే బాణంతో ఏడు సాల వృక్షాలను కూల్చితే అపుడు సుగ్రీవుడు వెళ్లి వాలిని యుద్ధానికి పిలుస్తాడు. అయితే మొదటిసారి సుగ్రీవుడు యుద్ధంలో ఓడి వచ్చి తనను రక్షించలేదని రాముడిని అడిగితే ఇద్దరిలో తేడా గుర్తించలేక పోయినందువల్ల వాలిని సంహరించలేదని చెబుతాడు రాముడు. రెండోసారి సుగ్రీవుడు మెళ్లో దండవేసి పంపిన తర్వాత కూడా వాలిసుగ్రీవుల మధ్య భీకరమైన యుద్ధం జరుగుతుంది. చివరకు సుగ్రీవుడు తన శక్తి కోల్పోయి ప్రాణలు పోతున్నాయనే స్థితిలో రామునికోసం వెదికిన తర్వాతే రాముడు వాలిని సంహరిస్తాడు. ఎందుకిలా అని ఆలోచిస్తే ఇక్కడో మర్మం కనబడుతుంది. నిజానికి భగవానుడు సర్వాంతర్యామి. సకల చరాచర సృష్టికర్త అయిన భగవంతుడు. వాలిని గుర్తించలేకపోవడం అన్నది నిజం కాదు. దీనికి మొదటి కారణం రాముడు రామావతారంలో మానవుడిగానే ప్రవర్తిస్తాడు. కనుక ఒక మానవుడు ఒకే పోలికలతో ఉన్న ఇద్దరు కొత్త వ్యక్తులను ఎలా గుర్తించలేడో అదే అక్కడ జరిగినట్లు మనం అర్థం చేసుకోవాలి. ❑

ఆధ్యాత్మికం

# అమృత సమానం అంజీరా..

మెనోపాజ్‌లో కాల్షియం తగ్గి ఎముకలు బలహీనపడుతున్నప్పుడు ఎండు అంజీరా ఆ లోటు తీరుస్తుంది. అధిక బరువు సహా పలురకాల అనారోగ్యాలను అదుపులో ఉంచుతుంది. మహిళల ఆరోగ్యం మొత్తానికి అంజీరా అమృత సమానం అంటున్నారు ఆహారనిపుణులు.



అత్తిం పడుగా పిలిచే అంజీరా ఎండు ఫలం మహిళలెదుర్కొనే ఆరోగ్యసమస్యలకు పరిష్కారాన్ని అందిస్తుంది. ఎండిన అంజీరాను ఎక్కువసేపు సమలడంతో నోట్లో లాలాజలం ఊరి జీర్ణశక్తి పెరుగుతుంది. కొవ్వు, కొలెస్ట్రాల్, సోడియం తక్కువగా ఉండే ఇందులో, ఎక్కువ పీచు, కార్పొహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. రాత్రంతా నీటిలో నానబెట్టిన అంజీరాను తేనెతో కలిపి పరగడపున తీసుకుంటే మెరుగైన జీర్ణశక్తిసహా ఆరోగ్యపరమైన ప్రయోజనాలెన్నింటినో పొందొచ్చు.

- అంజీరాలో పుష్కలంగా ఉండే కాల్షియం ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారంలో వీటిని చేర్చుకుంటే మంచిది. ముఖ్యంగా మెనోపాజ్‌లోకి అడుగు పెడుతున్నప్పుడు ప్రతిరోజూ వీటిని తీసుకోవాలి. అలాగే ఇందులోని అధిక పీచు మలినాలను బయటకు పంపుతుంది. వీటి ద్వారా అతి తక్కువ కెలోరీలు శరీరానికి అందుతాయి. దీంతో అధిక బరువుకు దూరంగా ఉండొచ్చు. ఆకలిగా అనిపిస్తే అంజీరాను ఎంచుకోవచ్చు.
- భోజనం తర్వాత స్వీట్లు, చాక్లొట్లు ఐస్‌క్రీం వంటివి తినే అలవాటున్న వారు వాటి స్థానంలో అంజీరాను తీసుకోవచ్చు.
- అంజీరాలోని క్లోరోజెనిక్ యాసిడ్, పొటాషియం రక్తంలోని చక్కెరస్థాయులను నియంత్రిస్తాయి. మధుమేహం ఉన్నవారు, చక్కెస్థాయులు అదుపులో ఉంచాలనుకునేవారు ఈ ఎండుఫలాన్ని తీసుకోవచ్చు. జింక్ మాంగనీస్, ఇనుము తదితర ఖనిజ లవణాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఇవి గర్భాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్ల అసమతుల్యత, మెనోపాజ్ తర్వాత వచ్చే పలురకాల సమస్యలకు గురికాకుండా ఈ పండురక్షిస్తుంది. ❑

ఆట



# టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ బోణీ

## యుఎఇ జట్టుపై మూడు వికెట్ల తేడాతో విక్టరీ

**గీలాంగ్(ఆస్ట్రేలియా):** టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ జట్టు బోణీ కొట్టింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌ప్రతిభ చూపించిన నెదర్లాండ్స్ 3 వికెట్ల తేడాతో విజయం అందుకుంది. దాంతో గ్రూప్ ఎలో రెండు పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌కంటే ముందుగ్రూప్ ఎలో జరిగినమ్యాచ్‌లో శ్రీలంకపై 55 పరుగుల తేడాతోగెలిచిన నమీబియా పట్టికలో టాప్‌లో ఉంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన యుఎఇ టీమ్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 111 పరుగులుచేసింది. టీమ్‌లో ఓపెనర్ మహ్మద్ వసీమ్ 41 పరుగులుచేసాడు. 47 బంతుల్లో ఒకఫోరు, రెండుసిక్సులు సాధించాడు. కెప్టెన్ రిజ్వాన్ ఒకే పరుగుతో నిరాసపరిచాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో బాడ్‌డీలీడే మూడు వికెట్లు తీయగా పరీద్‌రెండు, టిమ్, వాన్‌డెర్ చెరోవికెట్‌తీసారు. 112 పరుగుల లక్ష్యఛేదనలో నెదర్లాండ్స్ వరుసగా వికెట్లు నష్టపోకుండా జాగ్రత్తపడింది. ఏ బ్యాటర్‌కూడా మెరుగైన స్కోరుమాత్రం చేయలేకోయారు. ఓపెనర్ మాక్స్ డౌడ్ 23 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు.

కెప్టెన్ ఎడ్వర్డ్ 16 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. చివరివరకూ క్రీజులో నిలిచి తెలివిగా మ్యాచ్‌ని ఒక బంతి మిగిలి ఉండగానే 112/7తో ముగించాడు. మ్యాచ్‌లో నెదర్లాండ్స్ విజయానికి చివరి ఆరు బంతుల్లో ఆరుపరుగులు అవసరం అయ్యాయి. ఈదశలో చివరి ఓవర్‌వేసిన పరీద్ తొలిమూడు బంతుల్లో మూడు పరుగులే ఇచ్చాడు. దాంతో మ్యాచ్ ఆసక్తిగా మారింది. కానీ నాలుగోబంతికి డుబల్‌తీసిన ఎడ్వర్డ్ స్కోరుని సమంచేసి ఐదోబంతికి మ్యాచ్‌ని సింగిల్‌తోముగించాడు.

## ఐసిసి గుడ్‌న్యూస్... కరోనా పాజిటివ్‌రోగులు కూడా ఆడొచ్చు!

**పెర్త్:** టి20 ప్రపంచకప్ 2022 టోర్నీలో ఆట నిబంధనలను ఐసిసి మార్చింది. మరో నిబంధనను కూడా సవరించింది. టోర్నీ ఆడే సమయంలో ప్లేయర్‌కి కరోనాసోకినా ఆతడిని తుదిజట్టులో ఆడించవచ్చని వెల్లడించింది. ఇప్పటివరకూ కరోనా పాజిటివ్ ప్లేయర్లను మ్యాచ్‌ల్లో ఆడించడంలేదు. పాజిటివ్ ఉన్న ప్లేయర్‌ణి ఐసొలేషన్‌లో ఉంచడంతోపాటు ఆతనితో పూర్తిపరిచయంలో ఉన్న వారినికూడా క్వారంటైన్‌లో ఉంచేలా కఠినమైన నిబంధనలను అమలుచేసింది. కానీ ఈ నిబంధన కారణంగా కొన్ని జట్లు ఇబ్బందులుపడ్డాయి. మరి కొన్ని టీమ్‌ప్రధాన ఆటగాళ్లలేకుండానే మ్యాచ్‌లు ఆడాల్సిన పరిస్థితి తలెత్తింది. అయితే టి20 ప్రపంచకప్ 2022లోమాత్రం కరోనా పాజిటివ్‌గా తేలిన ప్లేయర్‌కూడా మ్యాచ్‌లో ఆడవచ్చని ఐసిసి ప్రకటించింది. కరోనాసోకిన ప్లేయర్‌ణు టీమ్ డాక్టర్ అనుమతిస్తే మ్యాచ్‌లో ఆడించవచ్చని ఐసిసి స్పష్టంచేసింది. అయితే ప్లేయర్ ఐసొలేషన్‌లో ఉంటానని అడగకుండా ఉండాలని షరతులుపెట్టింది. ప్లేయర్ నీరసంగా ఉండి మ్యాచ్‌లో ఆడటం సురక్షితం కాదని టీమ్ డాక్టర్ భావిస్తే రిజర్వు ప్లేయర్‌నుంచి ఆతనిస్థానంలోమరోప్లేయర్‌ని టీమ్ ఆడించుకోవచ్చనికూడాఐసిసి స్పష్టంచేసింది. అయితే కరోనా సోకిన ప్లేయర్ మ్యాచ్‌లో ఆడితేమ ఆత్రం ఆటగాళ్లసామాజిక దూరం పాటించడం తప్పనిసరి అని షరతులు పెట్టింది.

# శ్రీలంకపై నమీబియా విజయం

## 55 పరుగుల తేడాతో లంకజట్టు ఓటమి

**గీలాంగ్(ఆస్ట్రేలియా'):** టి20 ప్రపంచకప్ క్వాలిఫయర్‌రౌండ్ తొలిమ్యాచ్‌లోనే సంచలన ఫలితం వచ్చింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పసికూన నమీబియా 55 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచిన ఎలంక బౌలింగ్ ఎంచుకోగా నమీబియా 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 163 పరుగులుచేసింది. నమీబియా బ్యాటర్లలో జెఎన్ ఫ్రైలింక్ 28 బంతుల్లో 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

చివరిలో జెజెస్మిత్ 16 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది.పవర్‌ప్లేలో 21 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన శ్రీలంక కోలుకోలేకపోయింది. రాజపక్స 20, కెప్టెన్ ఎండి షనక 29 ఆదుకునే యత్నాలుచేసారు. వారిద్దరూ ఔట్ అయ్యాక మిగిలిన బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. దీనితో ఎలంక 19 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది.శ్రీలంక బ్యాటర్లలో రాజపక్స, షనకతోపాటు 11 నంబరు బ్యాట్స్‌మాన్ తీక్షణ 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. వీరుమాత్రమే రెండంకెల స్కోరుచేసారు. నమీబియా బౌలర్లలో వైజ్, స్కాల్టెజ్, షికోంగో, ఫ్రైలింగ్ తలో రెండు వికెట్లు తీసారు. స్మిత్ ఒక వికెట్ తీసాడు. ఆసియాకప్‌లో విజేతగా నిలిచిన ఎలంక వరల్డ్‌కప్ క్వాలిఫయర్‌రౌండ్‌లోపసికూన జట్టుపై ఓటమి ఆశ్చర్యం కలిగించింది. అద్భుత ప్రదర్శనతో శ్రీలంకను ఓడించిన నమీబియా ఆటగాళ్లను క్రికెట్ రంగం ప్రశంసిస్తోంది.





## టి20 వ్యాఖ్యాతల్లో ముగ్గురుభారతీయులు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ సిరీస్‌కు క్రికెట్ వ్యాఖ్యాతల జాబితాను ఐసిసి వెల్లడించింది. ఆజాబితాలోముగ్గురుభారతీయులకు చోటు దక్కింది. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి,మాజీ సారథి సునీల్ గవాస్కర్, హార్షాభోగ్లేను వ్యాఖ్యాతలుగా ఐసిసి ఎంపిక చేసింది. అయితే వివాదాస్పద వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్‌కు చోటురాలేదు. మొత్తంగా వివిధ దేశాలనుంచి 29 మందికిచోటు లభించింది. ఈసారి ముగ్గురు మహిళా వ్యాఖ్యాతలను ఎంపికచేసింది. ఇంగ్లండ్‌కు చెందిన ఇషాగుహ, మెల్‌జోన్స్, నథాలి జర్మానోస్ ప్రపంచకప్‌లో వమిళా వ్యాఖ్యాతలుగా ఉంటారు. ప్రపంచకప్ వ్యాఖ్యాతలప్యానెల్‌లో భారత్ ప్రతినిధులతోపాటున్యూజిలాండ్‌కు చెందిన డానీ మారిసన్, సైమన్‌డౌల్, వెస్టిండీస్‌కు చెందిన ఇయాన్‌బిషప్, ఇంగ్లండ్‌కు చెందిన నాసిర్ హుస్సేన్‌లు వ్యాఖ్యానం సెంటర్‌ఆఫ్‌ది అట్రాక్షన్ అవుతుందని అంచనా. మొత్తం ఎంపికయిన ప్రతినిదులనుచూస్తే ఆసీస్‌నుంచి ఆడమ్‌గిల్‌క్రిస్ట్, బంగ్లదేశ్‌నుంచి అథర్ ఆలీఖాన్, పాక్‌నుంచి బాజిద్‌ఖాన్, నమీబియానుంచి బ్రియాన్‌ముర్గత్రయోడ్, వెస్టిండీస్‌నుంచి కార్లోత్‌బ్రాత్‌వైట్, సౌతాఫ్రికానుంచి డేల్‌స్టెయిన్, కివీస్‌నుంచి డానీ మారిసన్, ఆసీస్‌నుంచే డిర్క్ నానెస్, ఇంగ్లండ్ నుంచి ఇయాన్‌మోర్గాన్, వెస్టిండీస్‌నుంచి ఇయాన్‌బిషఫ్, కివీస్ ఇయాన్‌స్మిత్, ఇంగ్లండ్‌ఋంచి ఇషాగుహా, ఆసీస్ మాజీ మార్క్ హోవర్డ్, మెల్‌జోన్స్, ఇంగ్లండ్‌నుంచి మైఖేల్ అథర్టన్, ఆసీస్ నుంచి మైకేల్ క్లార్క్, ఇంగ్లండ్ నాసిర్ హుస్సేన్, గ్రీస్‌నుంచి నథాలి జర్మానోస్, ఇంగ్లండ్‌నుంచి నీల్‌ఓబ్రెయిన్, జింబాబ్వేనుంచి పోమి ఎంబాంగ్వా, స్కాట్లాండ్‌నుంచి ప్రెస్టన్ మోమ్సేన్, శ్రీలంకనుంచి రసెల్ ఆర్నాల్డ్, వెస్టిండీస్‌నుంచి సామ్యూల్‌బద్రి, ఆసీస్ షేన్ వాట్సన్, దక్షిణాఫ్రికానుంచి షాన్ పొలాక్, న్యూజిలాండ్‌నుంచి సైమన్‌డౌల్, ఇండియానుంచి సునీల్ గవాస్కర్‌లు ఎంపికయ్యారు.

## క్యాబ్ అధ్యక్షపదవి ఎన్నికల్లోకి గంగూలీ



**కోల్‌కత్తా:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటున్న సౌరభ్‌గంగూలీ కొత్తపదవిలోకి వస్తున్నాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్(క్యాబ్)అధ్యక్ష బాద్యతలు చేపట్టబోతున్నాడు. 2015:19 సంవత్సరాల్లో నాలుగేళ్లపాటు క్యాబ్ అధ్యక్షుడిగా పనిచేసిన దాదా తిరిగి తన పాతబాధ్యతలను అందుకోనున్నాడు. తాను క్యాబ్ ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు గంగూలీ స్వయంగా వెల్లడించాడు. ఈనెల 22న నామినేషన్ దాఖలుచేయాలని భావిస్తున్నట్లు తెలిపాడు. తాను ఐదేళ్లుగా క్యాబ్‌లో ఉన్నానని లోధా నిబంధనల ప్రకారం మరోనాలుగేళ్లపాటుకొనసాగే వీలుందని గంగూలీ తెలిపాడు. క్యాబ్ అధ్యక్షపదవికోసం అభిషేక్ దాల్మియా స్థానంలో గంగూలీ అన్నయ్య స్నేహాశీష్ పోటీచేస్తాడనుకున్నారు. ఇపుడునేరుగా దాదాయే బరిలోకి దిగుతుండటంతో సమీకరణలు మారతున్నాయి. ఈనెల 20న తన ప్యానెల్‌ను ఖరారుచేస్తానని గంగూలీ చెప్పాడు. 2019లో బ్రిజేష్ పటేల్ బిసిసిఐ అధ్యక్షుడు అవుతాడని భావించగా చివరినిమిషంలో గంగూలీని ఆ పదవి వరించింది. ఈనెల 20న ఐసిసి ఛైర్మన్‌పదవికి నామినేషన్ దాఖలుచేయాల్సి ఉంది. కానీ బిసిసిఐకి రెండోసారి కావాలని దాదా భావించినా బోర్డు సభ్యులు దాదా పనితీరుపై అసంతృప్తిప్రకటించడంతో చేజారిపోయింది. ఐసిసి ఛైర్మన్‌పదవికి గంగూలీ పోటీ అనేది చెప్పలేమనిబోర్డు సభ్యులే చెపుతున్నారు. క్యాబ్‌ప్రతినిధిగా బోర్డు సమావేశాల్లో దాదాపాల్గొనే ఛాన్స్ ఉంది. అక్టోబరు 18న ముంబైలో బిసిసిఐ ఎజిఎం సమావేశం తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోర్డుసభ్యులనుంచే అభిప్రాయసేకరణ ఉంటున్నందున ముందు క్యాబ్‌లో నెగ్గితే బిసిసిఐ బోర్డులో సభ్యత్వం వస్తుంది. మళ్లీ చక్రం తిప్పేందుకు ఛాన్స్ ఉంటుందన్న భావనతోనే గంగూలీ క్యాబ్ అధ్యక్షపదవికి పోటీచేస్తున్నట్లు సమాచారం.

## డిసెంబరు 16న ఐపిఎల్‌మినీ వేలం



**బెంగళూరు:** ఐపిఎల్ 2023 మినీ వేలానికిముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. గతసీజన్ వేలం జరిగిన బెంగళూరులోనే ఈసారి కూడా వేలాన్ని నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌ను మార్చి చివరివారంలోప్రారంభించేందుకు భావిస్తున్న బిసిసిఐ డిసెంబరు16న మినివేలం నిర్వహించాలనినిర్ణయించింది. వార్షిక సర్వప్రతినిధిసభలో మినీ వేలం తేదీని ఖరారుచేయడంతోపాటుఫ్రాంచైజీల పర్సు వాల్యూనికూడా సవరించినట్లు సమాచారం. పర్స్ వాల్యూని 90 నుంచి 95 కోట్లకు పెంచింది. 18న జరిగే వార్షిక సమావేశంలో అధికారికంగా ప్రకటిస్తారు. వచ్చే ఐపిఎల్‌సీజన్‌ను హోం అండ్ అవే పద్ధతిలో ఇంటా బయటా నిర్వహిస్తామని బిసిసిఐ చీఫ్ సౌరవ్‌గంగూలీ స్వయంగాప్రకటించాడు. అయితే ఇపుడుగంగూలీ దిగిపోతుండటంతో మ్యాచ్‌లు ఎప్పుడు ఎక్కడ ఎలా నిర్వహిస్తారన్నది మళ్లీ తేలాల్సి ఉంది. సిఎస్కేనుంచి రవీంద్రజడేజా, గుజరాత్‌నుంచి వుభ్‌మన్‌గిల్ బయటకు వస్తారన్న ప్రచారంజోరుగా ఉంది. అలాగే వచ్చే ఏడాది ఐపిఎల్‌కు పలువురు కొత్త విదేశీ స్టార్లుకూడా వస్తారని అంచనా. మినీ వేలం టి20 ప్రపంచకప్‌లోప్రదర్శన ఆధారంగా జరుగుతుందని ఫాన్స్ అంచనాలుజోరందుకున్నాయి.

# తరిగిపోతున్న గోధుమ నిల్వలు


**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** దేశంలో వరి తర్వాత గోధుమ ప్రధాన పంటగా ఉంది. అయితే దేశంలోని అనేక రాష్ట్రాల్లో కురిసిన అకాల వర్షాలు రైతులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇదే సమయంలో గోధుమ, బియ్యం నిల్వలు క్రమంగా తరిగిపోతున్నాయి.



ఈ పరిస్థితి ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం సంస్థల వద్ద నిల్వలు అడుగంటి 5 యేళ్ల కనిష్టానికి పడిపోయాయి. గోధుమల స్టాక్ బఫర్ స్టాక్ కనీస స్థాయి కంటే కొంచెం అధికంగా ఉంది. ఇది పరోక్షంగా ధరల పెరుగుదలకు, రిటైల్ ద్రవ్యోల్బణం పెరగటానికి కారణంగా నిలుస్తోంది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం, ప్రభుత్వ ఏజెన్సీల వద్ద గోధుమలు, బియ్యం నిల్వలువేగంగా తగ్గుతున్నాయి. అక్టోబర్ 1న ప్రభుత్వ ఆధీనంలోని గోడౌన్లలో గోధుమలు, బియ్యం నిల్వలు 511.36 లక్షల టన్నులుగా ఉన్నాయి. యేడాది క్రితం వీటి నిల్వలు 816 లక్షల టన్నులుగా ఉండేది. గత యేడాది గోధుమ నిల్వలు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయాయి. గత యేడాది 468.52 లక్షలు టన్నులుగా ఉన్న గోధుమల నిల్వలు ప్రస్తుతం 227.46 లక్షల టన్నులకు పడిపోయింది. ఇవి మరింతగా క్షీణిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో కురిసిన అకాల వర్షాల వద్ద వరి సాగు చాలా దెబ్బతింది. అక్టోబరు 1న ప్రభుత్వ ఏజెన్సీల వద్ద 283.9 లక్షల టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయి. తృణధాన్యాల అత్యధిక ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో ఆహారధాన్యాల అత్యధిక ద్రవ్యోల్బణం 11.53 శాతం పెరిగింది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. దేశీయ మార్కెట్లో పెరుగుతున్న ఈ వస్తువుల ధరలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈ యేడాది అనేక ఆహారధాన్యాల ఎగుమతిపై నిషేధం విధించింది. మే నెలలో గోధుమల ఎగుమతిని నిషేధించింది. గత మూడు నెలల్లో బియ్యం ధరలు కేజీకి రూ.5 నుంచి రూ.15 వరకు పెరిగాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా గోధుమలకు డిమాండ్ ఏర్పడింది. దీంతో భారత గోధుమలకు డిమాండ్ పెరిగింది. ఇదే క్రమంలో బంగ్లాదేశ్ నుంచి బియ్యానికి డిమాండ్ పెరిగింది. పైగా కేంద్ర ప్రభుత్వం 25 కేజీల ప్యాకింగ్‌పై జిఎస్‌టి వసూలు చేయడంతో వీటి ధరలకు కొంత రెక్కలొచ్చాయి. గోధుమల నుంచి మైదా, సేమ్యా, గోధుమ పిండి ఉత్పత్తి చేస్తుంటారు. మైదా పిండిని బేకరీలు, బిస్కెట్ తయారీ, హోటల్ రంగంలో ఎక్కువగా వినియోగిస్తారు. పంట ప్రభావితం కావడం వల్ల ధరలు పెరుగుతాయి. అయితే దేశీయ మార్కెట్‌లో పెరుగుతున్న ఈ వస్తువుల ధరలకు చెక్ పెట్టేందుకు ఎగుమతులపై కేంద్రం నిషేధం విధిస్తోంది.

## రికార్డుస్థాయిలో మొబైల్ ఫోన్ల ఎగుమతి


**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** గత నెలలో భారత్ నెలవారీ మొబైల్‌ఫోన్‌ల ఎగుమతులు తొలిసారిగా ఒక బిలియన్ డాలర్ల మార్కును దాటాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం మద్దతుతో భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు ఊపందుకున్నాయి. పిఎల్ఐ పథకం ద్వారా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత తయారీ మెరుగుపరిచేందుకు ఆపిల్, శాంసంగ్ వంటి ప్రధాన సంస్థలకు ప్రోత్సాహం లభించిందని ఆ నివేదిక తెలిపింది. తాజా గణాంకాల ప్రకారం, ఏప్రిల్-సెప్టెంబరు మధ్య మొబైల్ ఫోన్ షిప్‌మెంట్‌లు రెండింతలు పెరిగి 34.57 వేల కోట్ల రూపాయలకు పెరిగాయి. గతేడాది ఇదే కాలంలో ఇది 14వేల కోట్ల రూపాయలుగా నమోదైంది. సెప్టెంబర్ కంటే ముందు 2021, డిసెంబర్‌లో అత్యధికంగా 6,340 కోట్ల రూపాయలు విలువైన స్మార్ట్‌ఫోన్‌ల ఎగుమతులు జరిగాయి. గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్య కాలంలో మొబైల్‌ఫోన్ ఎగుమతులు 200 శాతం కంటే ఎక్కువగా పెరిగాయని ఇండియా సెల్యూలార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) ఛైర్మన్ అన్నారు. 2016-17లో మొత్తం మొబైల్ ఫోన్‌ల ఉత్పత్తిలో కేవలం ఒకశాతం మాత్రమే ఎగుమతి చేయబడింది. 2021-22లో ఇది దాదాపు 16 శాతానికి పెరిగింది. ఐసిఇఎ అంచనాల ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 22 శాతం దాటుతుందని వెల్లడించింది.



# వాణిజ్యం


## మ్యూచువల్ ఫండ్స్ ఎంచుకున్న స్టాక్స్ ఇవే !

**ముంబై, అక్టోబరు 16:** మ్యూచువల్ ఫండ్స్ అంటే పెట్టుబడిదారుల వద్ద డబ్బును తీసుకుని ఫండ్ మేనేజర్లు పలు స్టాకుల్లో పెట్టుబడి పెడతారు. అయితే ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోని దాదాపు 35శాతం డబ్బును 10 స్టాకుల్లో పెట్టుబడి పెట్టారు. రూ.4.75 లక్షల కోట్లను ఈ స్టాకుల్లో ఇన్వెస్ట్ చేశారు. అత్యధికంగా ఐసిఐసిఐ బ్యాంకులో పెట్టుబడి పెట్టారు. ఇందులో 6.7 శాతం అంటే దాదాపు రూ.1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టారు. ఐసిఐసిఐ తర్వాత మరో ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో పెట్టుబడి పెట్టారు. ఈ స్టాక్‌లో 2.64 శాతం అంటే రూ.1.16 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. ఇన్ఫోసిస్‌లో 90,577 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. అయితే 10 షేర్లలో ఐటి స్టాక్ ఇన్ఫోసిస్ ఒక్కటే. వీటి తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, ఐటిసి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాయి. ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్, ఆర్ఐఎల్, భారతీ ఎయిర్ టెల్ గత 27 నెలల్లో నిలకడగా టాప్ 10 హోల్డింగ్స్‌లో ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ ఎక్కువగా ప్రైవేట్ బ్యాంకులకు వేయిటేజ్ ఇచ్చాయి. సెప్టెంబర్‌లో ప్రైవేట్ బ్యాంకులకు 18.2 శాతం అలోకేషన్ ఇచ్చాయి. వీటి తర్వాత టెక్నాలజీ 9.8శాతం, ఆటో 7.8శాతం, ఎన్‌బిఎఫ్‌సి 7.7శాతం, కన్స్యూమర్ 7.1శాతంగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ పోర్ట్‌ఫోలియోల్లో హెల్త్‌కేర్ స్టాక్‌ల అలోకేషన్ పెరిగాయి. వీటిలో పెట్టుబడి 6.6శాతానికి చేరింది. మ్యూచువల్ ఫండ్స్ చమురు, గ్యాస్ స్టాక్‌లపై బేరిష్‌గా ఉన్నాయి.




## ఎవరెస్ట్ ఇండస్ట్రీస్‌లో అమెరికన్ సంస్థ పెట్టుబడులు

**ముంబై, అక్టోబరు 16:** బిల్డింగ్ సొల్యూషన్స్ కంపెనీ అయిన ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ స్మాల్‌క్యాప్ కంపెనీ ప్రస్తుతం ఈ స్టాక్ ఇన్వెస్టర్లకు మంచి రాబడులను అందిస్తోంది. అయితే ప్రస్తుతం ఈ స్టాక్ మరెసారి వార్తల్లో నిలవటానికి చాలా పెద్ద కారణమే ఉంది. అమెరికాకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఇందులో పెట్టుబడులను పెట్టింది. కేంబ్రిడ్జ్‌కు చెందిన మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 23 జూన్ 2022 నుంచి 11 అక్టోబరు 2022 మధ్య కాలంలో అదనపు షేర్లను కొనుగోలు చేసింది. జూన్ 2022తో ముగిసిన త్రైమాసికంలో ఎవరెస్ట్ ఇండస్ట్రీస్‌లో ఇప్పటికే 5.04 శాతం వాటాను కలిగి ఉంది. బిఎస్ఇ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఎఐటి ఎక్ఛేంజ్ కమ్యూనికేషన్ ప్రకారం, మల్టీబ్యాగర్ స్టాక్లఓ మరో 2.32 శాతం వాటాను కొనుగోలు జరిగినట్లు వెల్లడైంది. ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో ఈ డీల్ ద్వారా ఎంఐటి 3,63,978 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసింది. గడచిన యేడాది కాలంలో షేరు ఏకంగా 90శాతం పెరిగింది. కరోనా తర్వాత దాదాపు రెండేళ్ల కాలంలో షేర్ 550 శాతం పెరిగింది. కంపెనీ షేరు యేడాది గరిష్ట ధర రూ.903.80గా ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.365.50గా ఉంది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 91 |
| డ్రెస్సడ్ | (Dressed) | 113 |
| విత్ స్కిన్ | (with skin) | 164 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 186 |

## ఫ్రెషర్స్‌ను నియమించుకుంటున్న క్యాప్‌జెమిని

**ముంబై, అక్టోబరు 16:** భారత దేశంలో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి దిగ్గజం క్యాప్‌జెమిని వివిధ విభాగాల్లో కొత్త ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తోంది. కేవలం ఐటి రంగంలో మాత్రమే కాకుండా, ఫైనాన్షియల్ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్, స్ట్రాటజీ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ ఇంజినీరింగ్, కన్స్యూమర్ గూడ్స్, రిటైల్ వంటి అనేక రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి కంపెనీ రిక్రూట్‌మెంట్ ప్రారంభించింది. ఇందులో టెలికం రంగానికి చెందిన ఉద్యోగాలు కూడా ఉన్నాయి. కంపెనీ హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, పుణె, నోయిడా, ముంబై, కోల్‌కతాలోని క్యాప్‌జెమినీ కార్యాలయాల్లో ఉద్యోగులను నియమించుకుంటున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం వివిధ అర్హతలను కలిగి ఉండాలని వెల్లడించింది. పైగా ఇవి శాశ్వత ఉద్యోగాలు కావడం విశేషం. ఇందుకోసం కంపెనీ యేడాది నుంచి 15 సంవత్సరాలు అనుభవం ఉన్న అభ్యర్థులను నియమించుకుంటోంది. దీనికి తోడు ఫ్రెషర్లను కూడా రిక్రూట్ చేసుకుంటోంది. కంపెనీ నియామకాల గురించి పూర్తి వివరాలను తెలుసుకోవటానికి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ క్యాప్‌జెమిని డాట్‌కాం లో సందర్శించవచ్చు. లేదా కంపెనీకి చెందిన లింక్డ్‌ఇన్ పేజీని తనిఖీ చేయవచ్చు. వెబ్‌సైట్‌లో వివిధ ఉద్యోగ అవకాశాలు, అందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాల ఆధారంగా వారికి ఉద్యోగం అవసరమైన నగరం లేదా ప్రాంతాన్ని ఎంచుకుని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీ 3.4 లక్షల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. క్యాప్‌జెమినీ ప్రపంచవ్యాప్తంగా 50 కంటే ఎక్కువ దేశాల్లో తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. ఫోర్బ్స్ గ్లోబల్ రెండువేల జాబితాలోని 200 అతిపెద్ద పబ్లిక్ కంపెనీల్లో 85శాతం కంపెనీలు తనకు క్లయింట్స్‌గా ఉన్నట్లు క్యాప్‌జెమిని వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.